Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 79 Issue No :79 | శుక్రవారం Friday | నవంబర్ 28, 2025 28 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## తిరుమల నెయ్యి వ్యవహారంలో లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధం




### టీటీడీ నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఆశించలేదు

- టీటీడీ బోర్డు ఛైర్మన్ పదవిని దేవుడికి సేవ చేసే అవకాశంగా భావించా
- రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీ ప్రతిష్టను దిగజారుస్తున్నారు
- ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని మీడియా ముందుకొచ్చా
- మేం కేజీ నెయ్యి రూ.326కు కొనడం తప్పయితే..
- టీడీపీ హయాంలో అదే కేజీ నెయ్యి రూ.276కే కొన్నారు
- మరి అప్పుడు నెయ్యి కల్తీ జరిగినట్లు కాదా?
- 2024 జూన్- జూలైలో వెనక్కి పంపిన ట్యాంకర్లను ఆగస్టులో ఎలా వాడారు?
- టీడీపీ హయంలో ఎస్ బ్యాంక్ లో అక్రమ డిపాజిట్లు
- శ్రీనివాస సేతు నిర్మాణం టెండర్లో అవకతవకలు
- వాటన్నింటిపై విచారణకు సిద్ధమా?
- టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

న్యూఢిల్లీ : తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంలో లై డిటెక్టర్ టెస్టుకైనా తాను సిద్ధమని వైయస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు, టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రకటించారు. బోర్డు ఛైర్మన్ పదవిని దేవుడికి సేవ చేసే అవకాశంగానే భావించాను తప్ప, ఎక్కడా టీటీడీ నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఆశించలేదని, తన కుటుంబ సభ్యులు సైతం బోర్డు వ్యవహారాల్లో కలగజేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.

నిజాయితీగా దేవుడికి సేవ చేశాను కాబట్టే, చంద్రబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ సీబీఐ విచారణ కోరుతూ ముందుగా సుప్రీంకోర్టులో తానే పిటిషన్ వేశానని ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన వైవీ సుబ్బారెడ్డి గుర్తు చేశారు. ఒకపైపు సిట్ విచారణ జరుగుతుండగానే కొన్ని తెలుగు మీడియా సంస్థలు పని గట్టుకుని తనపై దుష్ప్రచారం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లుతున్నాయని, వాటన్నింటినీ ఖండిస్తూ, వాస్తవాలు తేటతెల్లం చేయడానికే ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

2 మిగతా..




## దేవతల రాజధాని అమరావతే



### నాకు పునః జన్మనిచ్చింది ఆ స్వామే

- మంచి మనసుతో చేసే పనికి దేవుని ఆశీస్సులు
- తిరుమల తరహాలో అమరావతి వేంకటేశ్వరుని ఆలయం అభివృద్ధి
- 2 దశల్లో రూ.260 కోట్లతో విస్తరణ పనులు..రెండున్నరేళ్లలో పూర్తి
- గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి అడ్డంకులు
- రాజధానికి భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ శంకుస్థాపన
- పాల్గొన్న టీటీడీ ఛైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, రైతులు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

నేను వేంకటేశ్వర స్వామి భక్తుడిని. మా ఇంటి దైవం ఆ స్వామియే. మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నతనం నుంచి స్వామి ఆలయం చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ట కలిగించే ఏ పనీ చేయను... ఎవరినీ చేయనివ్వను. తప్పులు చేస్తే వేంకటేశ్వర స్వామి చూస్తూ ఊరుకోడు. ఈ జన్మలోనే శిక్షిస్తాడు. స్వామి వారు తన పవిత్రను తానే కాపాడుకుంటున్నారు. ముఖ్యమంత్రిని అనే హెూదాతో కాకుండా నేను తిరుమలకు కేవలం భక్తి భావంతోనే వెళ్తాను. సామాన్య భక్తుడిగా క్యూలైన్లో వెళ్లి స్వామి దర్శనం చేసుకుంటాను.

2 మిగతా..

తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే నేను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించాను. నాడు వేంకటేశ్వరుని సేవలో పాల్గొనేందుకు వెళ్తుంటే 23 క్లైమోర్ మైన్స్‌ను నక్సలైట్లు పేల్చారు. స్వామి వారే నాకు ప్రాణభిక్ష పెట్టారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట



- డిఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేసిన హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు లొంగిపోవాల్సిన అవసరం లేదని వెల్లడి
- నిందితులను కస్టడీలో ఉంచి ఏం సాధిస్తారని ప్రశ్నించిన ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసులు

2 పేజీలో..

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న కె ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. వారికి ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డిఫాల్ట్ బెయిల్‌ను ఏపీ హైకోర్టు రద్దు చేస్తూ, ఈ నెల 26లోపు లొంగిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు నిందితులు లొంగిపోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విచారణ వేగవంతం అవుతుందని తెలిపారు.



## మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

» మంత్రి నారా లోకేశ్

వివరాలు లోపల పేజీలో



3 అవినీతి కేసుల్లో షేక్ హసీనాకు

## 21 ఏళ్ల జైలు శిక్ష

ఢాకా : 3 అవినీతి కేసుల్లో బంగ్లాదేశ్ బహిష్కృత ప్రధాని షేక్ హసీనాకు ఢాకా కోర్టు గురువారం 21ఏళ్ల జైలుశిక్ష విధించింది.

2 పేజీలో..

## రాపిడోతో ఏపీ పర్యాటక శాఖ జోడి..

- దేశంలోనే తొలిసారిగా 'డ్రైవర్-కం-గైడ్' సేవలు
- త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో సేవల ప్రారంభానికి సన్నాహాలు

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ అందాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాపిడో సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా 'డ్రైవర్-కం-గైడ్' విధానాన్ని ఏపీ పర్యాటక శాఖ ఆవిష్కరించింది.




సీఎం చంద్రబాబునాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి మరియు రాపిడో సహ-వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి సమక్షంలో ఏపీ ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఇటీవల విశాఖలో జరిగిన సిఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు

2 లో

ఏపీలో కొత్తగా ఆరు

## విమానాశ్రయాలు

### ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్

ప్రజా భూమి ప్రతినిధి, నంద్యాల : భోగాపురం ఎయిర్‌పోర్టు గడువు కంటే ముందే పూర్తి చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల పరిస్థితి దారుణంగా మారడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు.

- మిగతా 2లో..



- మహిళా సంక్షేమశాఖ మంత్రి పీఏ మహిళా ఉద్యోగిపై వేధింపులా?
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- న్యాయం చేయాలని మంత్రిని ఆశ్రయిస్తే బదిలీ బహుమానం
- మంత్రి సంధ్యారాణి తన పీఏను సమర్థించడం సిగ్గుచేటు
- ఉద్యోగం కోసం పెద్ద ఎత్తున డబ్బులు దండుకున్న మంత్రి పీఏ
- ఇది సిగ్గుమాలిన ప్రభుత్వం 8 మహిళలను వేధిస్తే అదే ఆఖరి రోజు కావాలన్న సీఎం చంద్రబాబు
- మీ కేబినెట్ మంత్రి పీఏ పై చర్యలేవీ?
- ఆడపిల్లలను వేధిస్తే తాటతీస్తామన్నారుగా
- పవన్ కళ్యాణ్ గారూ మీ సహచర మంత్రి తాట ఎప్పుడు తీస్తారు?
- ఆమె పీఏ తాట ఎప్పుడు తీస్తారు?
- వేధింపులకు పాల్పడ్డ మంత్రి పీఏను అరెస్టు చేయాలి
- మంత్రి సంధ్యారాణిని కేబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలి : వరుదు కళ్యాణి



## డబ్బులడిగితే టీడీపీ నేతల పక్కలోకి రావాలంటూ వేధింపులా..?

- మిగతా 2 లో

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తూ అధికార పార్టీ నేతలపై మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం పార్టీగా మారిందని ఆమె మండిపడ్డారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మహిళా సంక్షేమశాఖ మంత్రి పీఏ ఏకంగా ప్రభుత్వ మహిళా ఉద్యోగిని వేధిస్తే.. పోలీసులుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు సరికదా... న్యాయం చేయాలని మంత్రిని ఆశ్రయిస్తే బదిలీ బహుమానంగా ఇవ్వడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉద్యోగం కోసం పెద్ద ఎత్తున డబ్బులు దండుకున్న మంత్రి పీఏ.. డబ్బులు అడిగితే టీడీపీ నేతల పక్కలోకి రావాలని వేధించం దారుణమన్నారు.

# సంపాదకీయం

## హానికరం



అయోధ్య రామమందిరం ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొనడం మరోసారి మన దేశ సెక్యులర్ వ్యవస్థపై చర్చకు దారి తీసింది. రామమందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట, ఇప్పుడు ధ్వజారోహణం ఈ మూడు ఘట్టాల్లోనూ ప్రధాని అత్యంత కీలక పాత్ర పోషించడం ద్వారా ఒక నిర్దిష్ట మతాన్ని ప్రోత్సహించి కీలక సంకేతం ఇచ్చారు. ఇది రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రమాణాలను తుంగలో తొక్కడమే! కేంద్ర ప్రభుత్వమే నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దివాస్ పేరుతో అట్టహాసంగా నిర్వహిసున్న నేపధ్యంలో దానికి సరిగ్గా ఒక్కరోజు ముందు ఈ కార్యక్రమం జరగడం యాధృచ్ఛికం కాదు. ధ్వజారోహణ కార్యక్రమంలో దేశ ప్రజలను నిట్టనిలువునా చీల్చే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని తన గొంతుతో వినిపించిన నరేంద్రమోడీ, ఆ తరువాత 24 గంటలు గడవక ముందే రాజ్యాంగ ఘనతను కీర్తించడానికి సిద్ధపడిపోవడం విడ్డూరం! 'శతాబ్దాల గాయాలు .. నొప్పులు ఇప్పుడే మానుతున్నాయి.' అంటూ ధ్వజారోహణ కార్యక్రమంలో మంగళవారం నాడు విద్వేష ప్రసంగం చేసిన ఆయనే, తనలాంటి వాడు ప్రధాని కావడానికి భారత రాజ్యాంగమే కారణమని బుధవారం ప్రకటించారు. అయితే, తన ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ఆ రాజ్యాంగ విలువల విధ్వంసంపై మాత్రం ప్రధాని పెదవి విప్పలేదు. ధ్వజారోహణ కార్యక్రమం అన్నది ఒక మతానికి చెందిన ఆధ్యాత్మిక, సంప్రదాయ కార్యక్రమం అన్నది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అటువంటి కార్యక్రమంలో దేశ ప్రధాన కార్యనిర్వాహకుడు భాగం కావడం, వేదికపై ప్రధానకర్తగా నిలవడం రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలను ఉల్లంఘించడమే! ఇది రాజ్యాంగబద్ధమైన ప్రధాని పదవి వ్యక్తిగత విశ్వాసాలకు, నమ్మకాలకు, ఆచారాలకు అతీతమన్న భావనను తుంగలో తొక్కడమే!

ఈ కార్యక్రమం నిర్వహించిన తీరు, ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరించిన తీరును చూస్తే ఇది అధికారిక కార్యక్రమమేనన్న భావన కలుగుతుంది. కేంద్ర మంత్రిత్వ శాఖలు సోషల్ మీడియా ద్వారా కార్యక్రమాన్ని ప్రచారం చేశాయి. ప్రభుత్వ ప్రసార సంస్థలతో పాటు బిజెపి కన్నుసన్నలలో నడిచే మీడియా ధ్వజారోహణను గంటల తరబడి ప్రత్యక్ష ప్రసారం చేసింది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఇదే విధంగా స్పందించాయి. ఈ తతంగమంతా చూస్తే అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమాలను దేశవ్యాప్త సాంస్కృతిక చిహ్నాలుగా మలచాలనే ప్రయత్నం ఒక పథకం ప్రకారం జరుగుతోందని స్పష్టమౌతోంది. నిజానికి బాబ్రీ మసీదు విధ్వంసాన్ని చట్ట వ్యతిరేక చర్యగా 1992లో అత్యున్నత న్యాయస్థానం సైతం పేర్కొని ఉండటం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. చారిత్రకంగా, రాజకీయంగా, సామాజికంగా అత్యంత వివాదాస్పదమైన ప్రాంతంలో జరుగుతున్న ఒక మత సంబంధిత కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, ఆర్ఎస్ఎస్ నిత్యమూ జపించే మెజారిటేరియన్ రాజకీయాలు, హిందూ రాష్ట్ర నినాదాలకు అధికార ముద్ర వేయడమే! మన దేశంలో ఇప్పటికే స్థిరపడిన మత సమానత్వ విశ్వాసాన్ని ఈ చర్యలు తీవ్రంగా గండికొడుతున్నాయి. మైనార్టీల భద్రతపైనా, మనుగడ పైనా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. రాజ్యాంగంలోని 14, 15, 25, 28 అధికరణాలు రాజ్యం అన్ని మతాల పట్ల సమాన దూరంలో ఉండాలని, ప్రభుత్వ పదవిని మతపరమైన కార్యక్రమాల ప్రచారం కోసం వినియోగించుకోకూడదని స్పష్టం చేస్తున్నాయి. అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమాలు ఈ భావనను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న 'సెక్యులర్' అన్న పదాన్ని తొలగించాలని ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు ఒకవైపు డిమాండ్ చేస్తుండగా, ప్రధాని దానిని మరింత బలహీనపరిచే చర్యలను స్వయంగా చేపట్టడం దేశ ఐక్యతకు భంగకరం. ఈ తరహా చర్యలు ప్రజలను చీల్చి, ప్రజాస్వామ్యాన్ని మరింతగా బలహీనపరుస్తాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుంటే అయోధ్యలో జరిగిన ధ్వజారోహణ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం కాదని, ఒక పథకం ప్రకారం రాజ్యాంగబద్ధమైన దేశ లౌకిక, ప్రజాతంత్ర విలువలపై జరిగిన దాడి అని అర్థమవుతోంది. కాబట్టి రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కృషి చేయడమే నిజమైన దేశ భక్తుల ప్రస్తుత కర్తవ్యం!

# దేవతల రాజధాని అమరావతే

రాజధాని అమరావతిలో రూ.260 కోట్లతో చేపట్టిన వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని టీటీడీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. తిరుమల తరహాలోనే ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రాజధానిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ పనులు రెండు దశల్లో పూర్తి కానున్నాయి. మొదటి దశలో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, రూ.48 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. రూ.120 కోట్లతో రెండోదశలో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు-సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తారు.

**వేంకటేశ్వరుని కృపతోనే రాజధానికి అమరావతి నామకరణం** 'దేవతల రాజధాని అమరావతే.. మనకూ రాజధానిగా ఉంటుంది. కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతో 2019లో అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కృష్ణానది ఒడ్డున ఆలయం నిర్మించేందుకు 25 ఎకరాలను కేటాయించాం. రాజధానికి అమరావతి అనే నామకరణం కూడా ఆ స్వామి కృపతోనే చేశాం. ఒక పవిత్ర కార్యం సంకల్పిస్తే దానికి ఇక్కడి ప్రజలు సహకరించారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారు. రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం విధ్వంసం తప్పా ఒక్కమంచి పనీ చేయలేదు. రైతులు మంచి సంకల్పంతో భూమి ఇస్తే ఐదేళ్లు వారికి నరకం చూపించారు. కలియుగ దైవాన్నే నమ్ముకున్న రైతులు న్యాయస్థానం టూ దేవస్థానం పేరుతో మహా పాదయాత్ర చేశారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

శ్రీవారి సేవకులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తే నేడు స్వచ్ఛందంగా వేలమంది తిరుమలకు వచ్చి సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఆలయాల నిర్మాణాన్ని చేపడుతున్నాం. అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి దేవాలయాలను నిర్మిస్తాం. ఆలయ నిర్మాణాలకు భక్తులు కూడా ముందుకొచ్చి సహకరించాలి. ముంబయిలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తోంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ఆ స్వామి ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు, పాల్గొన్నారు.

## రాపిడోతో ఏపీ పర్యాటక శాఖ జోడి..

ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఏపీ పర్యాటక శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎంఓయూ ద్వారా రాపిడోలో మంచి రేటింగ్ ఉన్న డ్రైవర్లను ఎంపిక చేసి, వారికి రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆతిథ్యం, భద్రతపై వచ్చే నెల నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ఈ సేవలు ప్రారంభించనుంది. రాపిడో యాప్‌లోనే టూరిస్ట్ ఆటోలు/క్యాబ్‌లు, పర్యాటక సర్క్యూట్ల వివరాలు అందుబాటులో ఉంటాయి. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక కో-బ్రాండెడ్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి పర్యాటక సేవలను సులభతరం చేయనుంది. దీనివల్ల క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఆదాయం కూడా పెరుగుతుంది. టెక్నాలజీ సాయంతో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్, పర్యాటక రవాణాలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటి కార్యక్రమం కాగా, ప్రపంచవ్యాప్తంగా అరుదైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

ఈ కేసులో 400 మంది సాక్షులు ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ప్రాసిక్యూషన్ ఎంతమంది సాక్షులను చూపినా, విచారణ క్రమంలో ఆ జాబితా సగానికి తగ్గిపోవచ్చని అభిప్రాయపడ్డారు. "వారిని కస్టడీలో ఉంచడం ద్వారా ఏ ప్రయోజనం సాధిస్తారు? నిందితుల్లో ఒకరు సీనియర్ ఆఫీసర్. ఒకవేళ వాళ్లు సాక్షులను ప్రభావితం చేస్తారని భావిస్తే, మేము కొన్ని షరతులు విధిస్తాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ఈ పిటిషన్లపై పది రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోగా పిటిషనర్లకు లొంగుబాటు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే, ట్రయల్ కోర్టు విధించిన షరతులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును తాము తప్పుపట్టడం లేదని, కేవలం మధ్యంతర రక్షణ మాత్రమే కల్పిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

# డబ్బులడిగితే టీడీపీ నేతల పక్కలోకి రావాలంటూ వేధింపులా..?


మొదటి పేజీ తరువాయి


మహిళలను వేధిస్తే అదే ఆఖరి రోజు కావాలన్న సీఎం చంద్రబాబు మహిళా ఉద్యోగిని వేధిస్తున్న తన కేబినెట్ మంత్రి పీఏను తక్షణమే అరెస్టు చేయడంతో పాటు మంత్రి సంధ్యారాణిని కేబినెట్ నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. " సాక్షాత్తూ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీఏ మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులకు దిగడం అత్యంత దుర్మార్గం.. అధికార తెలుగుదేశం పార్టీ దండుపాళ్యం బ్యాచ్ గా మారిందనడానికి ఇదే నిదర్శనం. రాష్ట్రంలో ఉన్న దుర్మార్గమైన పరిస్థితులుకు ఇదే నిదర్శనం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేదు సరికదా... ఆ రక్షణ లేకుండా చేస్తున్నది, వేధిస్తున్నది కూడా అధికార పార్టీ నేతలే అన్నదానికి మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ ఉదంతమే నిదర్శనం.తనకు జరుగుతున్న అన్యాయంపై సాక్షాత్తూ మంత్రికే ఫిర్యాదు చేస్తే... బాధితురాలికి అండగా నిలబడాల్సింది పోయి తన పీఏకే వత్తాసు పలుకుతూ సభ్యసమాజం సిగ్గుపడేలా వ్యవహరించారు. ఒక మహిళగా, స్త్రీశిశు సంక్షేమశాఖా మంత్రిగా సాటి మహిళలకు అండగా నిలబడాల్సింది పోయి తన పీఏను వెనకేసుకుని రావడం సిగ్గుచేటు. మంత్రి సంధ్యారాణి స్త్రీ శిశు సంక్షేమశాఖా మంత్రా? లేక స్త్రీల వేధింపుల శాఖ మంత్రా? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ పూర్తిగా దిగజారిపోయాయి.

మంత్రి సంధ్యారాణి పీఏ... బాధిత మహిళ దగ్గర డబ్బులు తీసుకోవడంతో పాటు, ఆమెను పక్కలోకి రావాలని వేధింపులకు గురిచేయడంతో పాటు మరింత బరితెగించి ఏకంగా తెలుగుదేశం పార్టీ నాయకుల పక్కలోకి కూడా రావాలని ఒత్తిడి చేయడం అత్యంత అమానుషం. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు. మంత్రి గారి పీఏ కు మంత్రి అండ ఉంది కాబట్టి వారు పట్టించుకోలేదు. గత్యంతరం లేక నేరుగా మంత్రికే బాధితురాలు ఫిర్యాదు చేస్తే.. ఆమెకు అండగా నిలవాల్సిన మంత్రి బాధిత మహిళపై కక్ష సాధింపు ధోరణిలో రూరల్ ప్రాంతానికి బదిలీ చేశారు. ఇది మంత్రి సిగ్గుపడాల్సిన విషయం. ఇదేమి సంస్కారం మంత్రిగారూ? మీ పీఏ వేధింపులకు తలొగ్గకపోతే సాలూరు నుంచి ఏకంగా గుమ్మలక్ష్మీపురం బదిలీ చేస్తారా? మీ వేధింపులపై సాక్ష్యాలతో సహా బాధితురాలు చెబుతుంటే ఆమెకు కనీస రక్షణ కల్పించలేని అసమర్ధ ప్రభుత్వమిది. పోలీసులు, మంత్రి సంధ్యారాణి పట్టించుకోకపోవడంతో మంత్రి లోకేష్ కు ఫిర్యాదు చేసినా కూడా నిందితుడు సతీష్ మీద ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. పైగా బాధిత మహిళలనే తిరిగి వేధిస్తున్న దుస్థితి.కూటమి ప్రభుత్వంలో మహిళల మాన, ప్రాణాలు గాల్లో దీపాల్లా తయారయ్యాయి. అయినా మహిళల రక్షణ విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం నిలువెత్తు నిర్లక్ష్యంతో ఉంది. మహిళలను ఎవరైనా వేధిస్తే... వారికి అదే చివరి రోజు అని చెప్పే సీఎం చంద్రబాబు.. తన కేబినెట్ లో మహిళా మంత్రి పీఏ వేధింపులకు గురైన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తున్నా మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఆ పీఏను తక్షణమే అరెస్టు చేయాల్సిన బాధ్యత మీ ప్రభుత్వానికి లేదా చంద్రబాబుగారూ? పీఏ వేధింపులకు కొమ్ముకాస్తూ.. బాధితురాలు ఆవేదనను పట్టించుకోని మీ మహిళా మంత్రిని కేబినెట్ నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలి. మహిళలను వేధిస్తే.. తాటతీస్తానంటూ ఆవేశంగా డైలాగులు చెప్పే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్... మీ సహచర మంత్రి మహిళలను వేధిస్తుంటే మీరు ఎవరు తాట తీశారు? మీ సహచర మంత్రి తాట ఎప్పుడు తీస్తారు? ఆమె పీఏ తాట ఎప్పుడు తీస్తారు? మహిళల గౌరవం గురించి గొప్పగా ట్వీట్లు చేసే మంత్రి లోకేష్ గారు.. .బాధిత మహిళ తన రక్షణ కోసం మిమ్మల్ని కూడా ఆశ్రయించింది. అయినా మీరు ఏం చర్యలు తీసుకున్నారు? మీరు మాటలకు మాత్రమే పరిమితం అవుతారా? మహిళల రక్షణ మీకు పట్టదా? ప్రభుత్వ మహిళా ఉద్యోగి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తే.. హోంమంత్రి ఎందుకు కనీస చర్యలు తీసులేదు? మీరు మాటలు తప్ప.. మహిళల రక్షణ ఎప్పుడో గాలికొదిలేశారని మరోసారి నిరూపితమైంది. మీకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మంత్రి సంధ్యారాణి పీఏను అరెస్టు చేయాలి. మరోవైపు బాధిత మహిళ ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసుల మీద కూడా చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళలకు రక్షణ కల్పించాలని "వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

# మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు: మంత్రి నారా లోకేశ్

- మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

సూర్య ప్రతినిధి, అమరావతి : మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు.తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రజలు నా పనిని గుర్తించినప్పుడే నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటూ, కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా ఆరు విమానాశ్రయాలు


మొదటి పేజీ తరువాయి


గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రోడ్ల మరమ్మతులకు ప్రస్తుత ప్రభుత్వంపై అదనంగా రూ.20,000 కోట్ల భారం పడింది. మొత్తం 15,000 కిలో మీటర్ల మేర రహదారులు పూర్తిగా పనికిరానంతగా దెబ్బతిన్నాయి. మొత్తం 30,000 కిలో మీటర్లు రోడ్లు సరైన సంరక్షణ లేక పాడైపోయాయి. అయితే, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ఇప్పటివరకు రూ.3,000 కోట్ల నిధులు వెచ్చించినట్టు ఆయన పేర్కొన్నారు. 22,000 కిలో మీటర్ల గుంతల రోడ్లను రూ.1,061 కోట్ల వ్యయంతో పునరుద్ధరించారు. పీపీపీ మోడల్‌లో 175 రహదారులను 5,130 కిలో మీటర్ల పొడవు వరకు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. జగన్ పాలనలో ఆగిపోయిన పలు ప్రాజెక్టులను తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే, అమరావతి రింగ్ రోడ్, ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ఇక, మొంథా తుఫాన్ ప్రభావంతో 4,794 కిలో మీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. రూ.2,774 కోట్ల నష్టం సంభవించింది. రహదారుల నిర్మాణ నాణ్యత కోసం డ్యానిష్ ఫైబర్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ.15,000 కోట్ల వ్యయంతో మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టుల నిర్మాణం జరుగుతోంది. వీటిని వచ్చే ఏడాదికి పూర్తిచేస్తాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం గడువు ముందుగానే పూర్తి చేస్తామని.. రాష్ట్రంలో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధిలో ఇది భారీ మలుపు అని బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.

## 3 అవినీతి కేసుల్లో షేక్ హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష

రాజధాని ప్రక్కనే ఉన్న పుర్బాబల్‌లోని ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టు కింద ప్లాట్ల కేటాయింపుల్లో అక్రమాలపై కేసుల్లో ఢాకా కోర్టు -5 ప్రత్యేక జడ్జి ఈ ఉత్తర్వులను జారీచేశారు. ఎటువంటి దరఖాస్తు లేకుండా మరియు చట్టబద్ధమైన అధికార పరిధిని మించి షేకహసీనాకు ప్లాట్‌ను కేటాయించారని జడ్జి మొహమ్మద్ అబ్దుల్లా అల్ మామున్ తీర్పు వెల్లడిస్తూ పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలపై మూడు కేసుల్లో మాజీ ప్రధాని హసీనాకు 21 సంవత్సరాల జైలుశిక్ష, ఆమె కుమారుడు సాజిబ్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్‌లకు ఐదేళ్ల చొప్పున శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు.

# తిరుమల నెయ్యి వ్యవహారంలో లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధం


మొదటి పేజీ తరువాయి


ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ" టీడీపీతో పాటు, చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని తెలుగు మీడియా సంస్థలు తిరుమల ప్రతిష్టను ఫణంగా పెడుతున్నాయి. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కేజీ నెయ్యి రూ.326కే కొంటే కల్తీ జరిగినట్లయితే..

మరి అంతకు ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో అదే కేజీ నెయ్యి రూ.276కే కొన్నప్పుడు కల్తీ జరిగినట్లు కాదా? అందుకే అన్నీ నిగ్గు తేల్చడం కోసం, సిట్ దర్యాప్తును కూడా 2019%-%24 మధ్య వైయస్సార్సీపీ హయాంకే పరిమితం చేయకుండా, అంతకు ముందు ప్రభుత్వ హయాం నాటి నెయ్యిపైనా విచారణ చేయాలని కోరాను.నేను టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఒక డెయిరీ నెయ్యి కల్తీ గురించి ఫిర్యాదు అందితే, అన్ని డెయిరీ ట్యాంకర్లను పరిశీలించమని విచారణకు ఆదేశించాను. కానీ టీటీడీ అధికారులు శాంపిల్ రిపోర్టులు బోర్డు ముందుంచలేదు. అదలా ఉంటే, టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక, 2024 జూన్%-% జూలైలో వెనక్కి పంపిన ట్యాంకర్ల నెయ్యిని ఆగస్టులో ఎలా వాడారు?. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే సిట్ విచారణకు ధైర్యంగా వెళ్తున్నాను. పరకామణి చోరీ కేసుకు సంబంధించిన విచారణకు శుక్రవారం హాజరవుతున్నాను. ప్రపంచంలోని కోట్లాది హిందువులకు పుణ్య క్షేత్రం, కలియుగ వైకుంఠం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వేదికగా ఇటీవల జరుగుతున్న రాజకీయాలు అత్యంత బాధాకరం. బాధ్యత గల స్థానాల్లో ఉన్న వారు తమ స్వార్థ రాజకీయాల కోసం ఆలయాన్ని వేదికగా చేసుకోవడం అత్యంత విచారకరం. లడ్డూ ప్రసాదంపై గత కొన్ని నెలలుగా దారుణంగా విషప్రచారం చేస్తున్నారు.

లడ్డూ ప్రసాదంలో కల్తీ నేయి కలిసిందనే ఆరోపణలపై ఓవైపు సిట్ దర్యాప్తు జరుగుతుండగానే, లీక్‌ల పేరిట మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తూ, ఆలయ ప్రతిష్టను దారుణంగా దెబ్బ తీస్తున్నారు. నేను గతంలో లోక్‌సభ సభ్యుడిగా పని చేశాను. తర్వాత రెండు పర్యాయాలు టీటీడీ ఛైర్మన్‌గా పని చేశాను. ఆలయ ప్రతిష్టను పెంచేలా ప్రయత్నించాను తప్ప.. ఏ రోజు కూడా దేవుడి విషయంలో ఒక్క తప్పూ చేయలేదు. అసలు అలాంటి ఆలోచనా నా మనసులో ఎప్పుడూ లేదు.

నేను దాదాపు 30 సార్లు అయ్యప్ప మాల వేసుకుని దీక్ష చేశాను. నిరంతరం దేవుడి సేవలు, సాధువుల సేవలోనే నా కుటుంబం నిమగ్నమై ఉంటుంది. అయినా నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిందలు వేస్తున్నారు. అందుకే ప్రజలకు వాస్తవాలు చెప్పడం కోసమే ఈరోజు ఇక్కడ మీడియా ముందుకొచ్చాను. తిరుమల లడ్డూ వ్యవహారాన్ని ఒక రాజకీయ అంశంగా మార్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న నన్ను లక్ష్యంగా చేసుకుని, ఎంతమేర వీలైతే అంతమేర రాజకీయ లబ్ధి పొందడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఆయన చేస్తున్న దుష్ప్రచారం వల్ల ప్రజల్లో సందేహాలు, అనుమానాలు నెలకొంటే, వాటిని నివృతి చేయడం కోసమే ఈ ప్రెస్‌మీట్. ఇక్కడ దురదృష్టం ఏమిటంటే.. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబునాయుడు ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఆరోపణలు చేసిన నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్టను, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని నేను స్వయంగా సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఫైల్ చేశారు. నా తర్వాత మరో ముగ్గురు హిందూ సంస్థల తరఫున పిటిషన్లు వేశారు. అలాంటి నాపైనే తప్పుడు ఆరోపణలు, విష ప్రచారం చేస్తున్నారు. ఒకవేళ నేను తప్పు చేసిన వ్యక్తినైతే నేనెందుకు స్వయంగా సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాను?. లడ్డూ ప్రసాదంలో వెజిటబుల్ ఫ్యాట్ కలిసిందని మొదట ఈవో అన్నారు. కాదు, జంతువుల కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు లడ్డూ ప్రసాదంలో కలిసింది వెజిటబుల్ ఫ్యాటా? లేక జంతువుల కొవ్వా అన్నది ఇప్పటివరకూ క్లారిటీ లేదు. కల్తీ జరిగిందని ఆరోపణలున్న ఆ రెండు నెయ్యి ట్యాంకర్లు అసలు లడ్డూ ప్రసాదం తయారీలోకి వెళ్లాయా లేదా అన్నదానిపైన కూడా ఇప్పటి వరకు క్లారిటీ లేదు. మరి కీలకమైన ఈరెండు ప్రశ్నలకు సమాధానం లేకుండా ఏరకంగా విష ప్రచారాలు చేస్తారు?. ఏ నెయ్యి ట్యాంకరైనా లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రానికి వెళ్లాలంటే.. కచ్చితంగా ఆ నెయ్యిని టీటీడీ ల్యాబ్ పరీక్షించాల్సిందే. నాణ్యతా ప్రమాణాలు సరిగ్గా లేకపోతే వాటిని వెంటనే వెనక్కి తిప్పి పంపుతారు. 2014%-%19 మధ్య చంద్రబాబు హయాంలో కూడా అలా ట్యాంకర్లు తిప్పి పంపారు. మా ప్రభుత్వ హయాంలో కూడా అలా 14 సార్లు ట్యాంకర్లను తిప్పి పంపడం జరిగింది. ఆ స్థాయిలో వ్యవస్థ పని చేస్తుండగా, కల్తీ నెయ్యి ఏరకంగా ప్రసాదం తయారీలోకి వెళ్తుంది?.

పైగా కల్తీ నెయ్యి ఆరోపణలున్న ట్యాంకర్లు 2024 జూన్, జూలైలో వచ్చాయి. ఆ నెయ్యి లడ్డూ ప్రసాదంలో కలిసిందని టీడీపీ ఆరోపణలు చేస్తోంది. వారి ఆరోపణల ప్రకారం చూస్తే, అప్పుడు చంద్రబాబుగారే అధికారంలో ఉన్నారు. మరి ఎవరి మీద బురద జల్లుతారు?.ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తొలుత దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ ప్రకారం చూస్తే జూన్, జూలైలో తిప్పి పంపిన ఈ నాలుగు ట్యాంకర్ల నెయ్యి తిరిగి 2024 ఆగస్టులో వేర్వేరు సరఫరాదారు ద్వారా సరఫరా చేయబడి లడ్డూ తయారీలో ఉపయోగించారని ఉంది. అలా చూసినా, అప్పుడున్నది చంద్రబాబు ప్రభుత్వమేగా? మరి ఈ ఆరోపణలు నిజమైతే ఈ తప్పుకు ఎవరిది బాధ్యత? చంద్రబాబు ప్రభుత్వనిదా? ఆయన టీటీడీలో పెట్టిన వారిదా?.

అప్పుడు చంద్రబాబు హయాంలో ఉన్నదీ, తర్వాత జగన్‌గారి హయాంలో ఉన్నదీ ఒకటే ల్యాబ్. పైగా మా హయాంలో ఆ ల్యాబ్ బలోపేతం అయ్యింది. అందుకోసం జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ)తో ఒప్పందం చేసుకుని, ల్యాబ్‌లో మరిన్ని పరికరాలు ఏర్పాటు చేశాం. దాదాపు రూ.80 లక్షల విలువైన అధునాతన పరికరాలు విరాళంగా అందించేలా వారిని ఒప్పించాము. తప్పు చేసే ఆలోచన ఉన్న వారు ఇవన్నీ చేస్తారా?. ఎన్నో రకాలుగా తిరుమల తిరుపతి దేవస్థానంలో గొప్ప మార్పులు తేవడం జరిగింది.

కానీ, ఈ ప్రభుత్వం వచ్చాక, వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ విషయంలో సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించారని, ఫలితంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారని" వైవీ సుబ్బారెడ్డి గుర్తు చేశారు.


# భవానీ దీక్షా విరమణలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..



**భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.. భక్తులు సంతృప్తి చెందేలా అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు.. 3 వేల మంది పోలీసులతో పూర్తి బందోబస్తు ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, సీపీ ఎసివీ రాజశేఖరబాబు..**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: దసరా విజయవంత స్ఫూర్తితో భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అధికారులకు సూచించారు.డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించన్ను భవానీ దీక్షల విరమణ కార్యక్రమం సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, మున్సిపల్ కమిషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర, ఆలయ ఈవో వి.కె. శ్రీనానాయక్లు సమన్వయ శాఖల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో భక్తులకు అవసర మైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది ఆరు లక్షల మందికి పైగా భవానీ భక్తులు తరలివస్తారని అంచనా వేయడం జరిగిందన్నారు. అయిదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి రోజు దాదాపు లక్ష వరకు భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. చివరి రెండు రోజుల్లో దాదాపు లక్షా 50 వేల మంది భవానీ భక్తులు రానున్న దృష్టి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ విదాదీ దసరా ఉత్సవాలలో అంచనాలకు మించి భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన్నప్పటికీ అధికారులు సమన్వయంతో చేసిన ఏర్పాట్లు కారణంగా ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించామ న్నారు. ఇదే స్ఫూర్తితో టీమ్ ఎన్టీఆర్ జిల్లా భవానీ దీక్షల విరమణను విజయవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దర్శనాకి తరలివచ్చే భక్తుల ఎటువంటి అసౌకర్యం జరగకుండా 36 సెక్టార్లను ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్కు ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ భాధ్యతను అప్పగించడం జరిగిందన్నారు. పర్యవేక్షణ అధికారులు వారికి కేటాయించిన సెక్టార్ లో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా భక్తుల హెూల్డింగ్ పాయింట్లు కేశఖండన ప్రదేశాలు, స్నాన ఘట్టాలు, గిరిప్రదర్శన, క్యూ లైన్లు, ఇరుముడుల సమర్పణ, హోమ గుండం, లడ్డు విక్రయ కేంద్రాలకు సంబంధించిన సెక్టార్ అధికారులు అత్యంత అప్రమత్తంతో పనులు పూర్తి చేసేలా పర్యవేక్షించాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భవానీ భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించలా సమాచార కేంద్రాలు నిరంతరం అనౌన్స్మెంట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని లడ్డు విక్రయ కేంద్రాలు, ఉ చిత భోజన సౌకర్య కేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. ఈ ఏడాది 10 వేల నుండికి పైగా భక్తులు కలశ జ్యోతులను సమర్పిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్యాయిర్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని మ్యాట్లను మూడో రోజు మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అవసర మైన తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, హెూల్డింగ్ పాయింట్ల వద్ద మరుగుదొడ్ల సంఖ్య పెంచాలని టోల్ గేట్ నుండి ఓం టర్నింగ్ మధ్యలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవానీ భక్తుల దీక్షా వస్త్రాలను స్నాన ఘట్టాల వద్ద వదిలివేస్తారని ఆయా ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వస్త్రాలను స్వీకరించేలా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సెక్టార్ అధికారులను సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. భవానీ దీక్షల విరమణ కార్యక్రమానికి మూడు వేల మంది పోలీసులకు విధులు కేటాయించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసిన్నట్లు తెలిపారు. నగరంలో 300లకు పైగా సీసీటీవీల ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమైన ప్రాం తాల్లో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేలా చర్యలుతీసుకుంటామన్నారు. అలయ అధికా రులు గురుభవానీలతో మాట్లాడి ఈ ఏడాది ఎ ఏ ప్రాంతాల నుండి ఎంత మంది భవానీ భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చేది ముందుగానే అంచనా వేసి తగిన విధంగా దర్శన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాడం జరిగిందన్నారు. ముఖ్యంగా లడ్డు విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక యాప్ ద్వారా ముందుగానే లడ్డులను విక్రయించి టోకెన్లు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సివ్ రాజశేఖర్ బాబు తెలిపారు.ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల తరహాలోనే భవానీ దీక్షా విరమణలను విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భవానీ భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు మూడు ప్రదేశాలలో హోమ గుండాల ఏర్పాటు చేస్తున్నామని కలశ జ్యోతులను సమర్పించే భక్తులు, భవానీ భక్తులకు చిన్న లడ్డు, పులిహోర ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ సహకారంతో గిరి ప్రదర్శన, అమ్మవారి ఊరేగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం సామాన్లు క్లోక్ రూమ్లు సంఖ్య పెంచడం జరిగిందని. 14 కౌంటర్ల ద్వారా లడ్డుల విక్రయానికి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 850 మంది నాయి బ్రాహ్మణులతో 24 గంటలు కేశఖండన కేంద్రం నిర్వహించడం తో పాటు భవానీ భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది 20 లక్షల లడ్డులు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో దీక్షా విరమణలు జరిగేలా వివిధ శాఖల అధికారుల సమన్వ యంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఈవో శీనా నాయక్ తెలిపారు.

## కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వై.వి.సుబ్బారావు



గుంటూరు, ప్రజాభూమి ప్రతినిధి
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా గ్రామ స్థాయి కార్యకర్తగా ప్రారంభించిన నా రాజకీయ ప్రయాణంలో, నన్ను ఈరోజు రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా నియమించిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్య క్షులు చిగురుపాటి కుమారస్వామి గారికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. నాకు అప్పగిం చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నిబద్ధతతో, నిజాయితీతో, రైతుల సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో నిర్వర్తిస్తానని వై.వి. సుబ్బారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి, బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ గారికి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మట్టా ప్రసాద్ గారికి, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు గారికి, అలాగే నా రాజకీయ ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన పెద్దలందరికీ, సహచర కార్యకర్తలందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు. రైతుల అభివృద్ధి, సంక్షేమం, మరియు రాష్ట్రంలో బిజెపి కిసాన్ మోర్చాను బలపరిచే దిశలో ప్రతి అడుగు ముందుకు వేస్తానని, ఈ సందర్భంగా నేను హామీ ఇస్తున్నానని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. వి.సుబ్బారావు తెలియజేశారు.

## వినియోగదారులకు సమృద్ధిగా ఇసుక :జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జిల్లాలో ఇసుక కొరత రాకుండా వినియోగదారులకు సమృ ద్ధిగా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం తో పాటు రానున్న కాలంలో జిల్లాలో నిర్మాణ అవసరాలకు ఇసుక కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందు కు అన్ని ఇసుక స్టాక్ యార్డులలో సమృద్ధిగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడానికి తగిన చర్య లు తీసుకోవాలని సూచించారు.అనుమతుల మేరకు జిల్లాలో సెమీ మెకనైజ్డ్ విధానంలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టాలని సూచిస్తూ, కృష్ణా నదికి వరదలు తగ్గిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్నవాటికి అదనంగా మరో నాలుగు ఇసుక రీచ్ లను గుర్తించి టెండర్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికా రులకు చెప్పారు.ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఇసుక నిల్వ లపై కలెక్టర్ ఆరా తీయగా, ఉన్న ఇసుక రీచ్ లలో దాదాపు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక వినియోగదారులకు అందుబాటులో ఉందని గనుల శాఖ అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, బందరు ఆర్డీవో కే స్వాతి, గనుల శాఖ ఏడి శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియాలజిస్ట్ కొండారెడ్డి, ఇరిగేషన్ శాఖ కేసి డివిజన్ ఈఈ రవి కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత ఆర్ఆర్ పేటలో బబుల్స్ ద్వారా తాగునీరు పంపిణీ చేయండి



- ప్రతిరోజూ కచ్చితంగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
విజయవాడ అర్బన్ పాత రాజరాజేశ్వరి పేటలో బబుల్స్ ద్వారా శుద్ధమైన తాగునీరు పంపిణీ చేయాలని.. ప్రతిరోజూ కచ్చితంగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. గురువారం సాయంత్రం పాత రాజరాజేశ్వరిపేటలో పర్యటించి క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరా నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. అక్కడ సరఫరా అవుతున్న తాగునీరు ఎలా ఉందనే దాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి తాగునీటి సరఫరా ఎలా ఉంది, రంగు మారిన నీరు ఏమైనా వస్తుందా? అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా అయ్యే పైపులైన్లను మార్చి, కొత్త పైపులైన్లు వేసే పనులను పరిశీలించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారికి పైపులైన్ల ద్వారా తాగునీటి సరఫరా వెంటనే ఆపమని, బుబుల్స్ ద్వారా శుద్ధమైన తాగునీటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. పాత రాజరాజేశ్వరిపేటలో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి, ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా వెంటనే నివేదిక ఇవ్వాలని, అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా ప్రథమ చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని.. నిర్లక్ష్యం అనేది ఎక్కడా కనిపించకూడదని హెచ్చరించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి..

### పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ యువతకు పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు కృష్ణాజిల్లా అనువైన ప్రాంతమని పేర్కొంటూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో తక్షణ అనుమతులు మంజూరు చేస్తామన్నారు. పరిశ్రమలు పెట్టిన వారికి వివిధ ప్రభుత్వ రాయితీలు కల్పిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పిఎంఈజీపి) పథకాల దరఖాస్తులను తక్షణం పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని చెబుతూ, అదేవిధంగా యూనిట్లు కూడా గ్రౌండ్ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పిఎంఈజీపి పథకం కింద వచ్చిన 120 దరఖాస్తులకు గానూ కేవలం 30 మంది లబ్ధిదా రులకు మాత్రమే రుణాలు మంజూరు చేశారని, వచ్చే సమావేశం నాటికి అవి పెండింగ్లో ఉండకూడ దని బ్యాంక్ అధికారులకు చెప్పారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచిస్తూ, ప్రస్తుతం లీగల్ మెట్రాలజీ 18 దరఖాస్తులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 14, ఏపీఐఐసీ 13, గ్రౌండ్ వాటర్ 3 దరఖాస్తులు అత్యధికంగా పెండింగ్లో ఉన్నాయని, ఆయా దరఖాస్తులను నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి 26 యూనిట్లకు దాదాపు రూ.4.30 కోట్లు రాయితీలు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, మార్కెటింగ్ శాఖ ఏడి ఎల్ నిత్యానంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా పంచాయతీ, డి ఆర్ డి ఏ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అరటి రైతులపై జగన్ ది కపట ప్రేమ,మొసలి కన్నీరు

### పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల ఎమ్మెల్యే జగన్ అరటి రైతుల కష్టాలపై చూపుతున్న ప్రేమ అంతా కపట ప్రేమ అని, మొసలి కన్నీరు మాత్రమేనని ఆయన అధి కారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా ఈ ప్రాంత రైతులను పట్టించుకోలేదని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, సింహాద్రి పురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి లు మండిపడ్డారు.గురువారం పులివెందుల నియోజక వర్గ పరిధిలోని పలు అరటి తోటలను వారు పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల రైతులే చెబుతున్నారు జగన్ మాటల న్నీ అబద్ధాలే' అని వారన్నారు.పులివెందుల ప్రాంతంలో వేలాది మంది రైతులు అరటి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు అన్నారు. గత ఐదేళ్లుగా వారు ధరలు లేక, పంట నష్టపోయి కుమిలిపోతు న్నా, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలే దు అన్నారు. ఇవాళ అధికారం కోల్పోయిన తర్వా త, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవ డానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఆయన అరటి రైతుల వద్దకు వెళ్లడం జరిగిందన్నారు. ఆయన చెబుతున్న అరటి ధరలు, హామీలన్నీ నిస్సందేహంగా అబద్ధాలే అని ఈ పులివెందుల ప్రాంత రైతులే ముక్తకంఠంతో అంటున్నారని వారు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులను ఇంత దారుణంగా మోసం చేసిన నాయకుడు చరిత్రలో లేరన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ రైతుల పట్ల ప్రేమ చూపించని జగన్ ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు అని వారు అన్నారు. ఆయనకు రైతుల కష్టం కంటే, తన రాజకీయ లబ్ధి మాత్రమే ముఖ్యం. అందుకోసమే ఈ ప్రాంత రైతులను కేవలం రాజకీయ పావుగా వాడుకుంటు న్నారు వారు తెలిపారు.అరటి తోటల ను పరిశీలించినప్పుడు రైతులు పడ్డ కష్టాన్ని, నష్టాన్ని చూసి మా మనసు కలచివేసింది అని అన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి అరటి కొనుగోలుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఆయన నిర్లక్ష్యానికి, కపట ప్రేమకు నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు అరటి ధరలు, కొనుగోలుపై ఆయన చెప్పిన అన్నీ అబద్ధాలేనని నేడు స్పష్టమైంది వారుఅన్నారు. రైతులను ఇకనై నా తప్పుదోవ పట్టించడం జగన్ మానుకోవాలని వారు హితవు పలికారు.ఈ ప్రాంత రైతులు జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయారని, ఆయన ప్రకటనలు ఇకపై నమ్మే స్థితిలో లేరని వారు స్పష్టం చేశారు.

## ఘనంగా ఆవుల మారెమ్మ గోవర్ధనగిరి గుడి భూమిపూజ



### ఒంటిమిట్ట రామాలయానికి దీటుగా అభివృద్ధి శ్రీశ్రీ గోవింద రామాచార్యులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:
మండలం పరిధిలోని కొండమాచపల్లె గ్రామ సమీపంలో వెలసిన ఆవుల మారెమ్మ గోవర్ధనగిరి దేవాలయానికి గురు వారం శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. వెంకటే శ్వర స్వామి గుడి పీఠాధిపతి శ్రీశ్రీ గోవింద రామాచార్యులు, ఒంటిమిట్ట కోదండరామాలయం అర్చకులు వీణ రాఘ వాచారి, మనోజ్ కుమార్ వేద మంత్రాల మధ్య పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ గోవింద రామా చా ర్యులు మాట్లాడుతూ..“ఒంటిమిట్ట రామాలయానికి సమా నంగా ఆవుల మారెమ్మ గోవర్ధనగిరి అభివృద్ధి చెందుతుంది. హిందువులందరూ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి మహిమను విస్తరించాలి” అని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో పెన్సిల్ లక్ష్మీనరసింహ గోశాల ట్రస్ట్ చైర్మన్ రేవూరి వెంకట నరసింహ, ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ దుంపల రమణారెడ్డి, అశోక్ శ్రీనివాస్ రెడ్డి, సింగర్ భగీరథ, ఆలూరి కిషోర్, మాజీ సర్పంచ్ శ్రీహరి, తెలుగు యువత అధ్యక్షులు వెంకటరమణ, పాటూరు గంగిరెడ్డి, డాక్టర్ శివకుమార్, టిడిపి నాయకులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమ గోదావరి 4
శుక్రవారం 28, నవంబర్ 2025

## దేశవ్యాప్తంగా 2 కోట్లకు పైగా ఆధార్ కార్డుల రద్దు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

మరణించిన వారి ఆధార్ నంబర్లను రద్దు చేస్తున్నట్లు యూఐడీఏఐ తెలిపింది.ఆధార్ వివరాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు యుఐడిఎఐ ప్రకటించింది. మరణ ధ్రువీకరణపత్రంతో ఆధార్ రద్దుకు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చన్న యూఐడీఏఐ తెలిపింది.దేశవ్యాప్తంగా మరణించిన వ్యక్తులకు సంబంధించిన 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను రద్దు (డీయాక్టివేట్) చేసినట్లు భారతీయ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) తాజాగా వెల్లడించింది. ఆధార్ డేటాను ప్రక్షాళన చేయడంతో పాటు, వివరాల దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా, మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా వారి ఆధార్ నంబర్‌ను రద్దు చేయడానికి అవకాశం కల్పించినట్లు యూఐడీఏఐ సూచించింది. చనిపోయిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రాన్ని 'మై ఆధార్' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి, ఆధార్ రద్దు కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## రైతన్న సేవలో...మన మంచి ప్రభుత్వం....



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ఏలూరు అర్బన్ మండలం, పొణంగి గ్రామాల్లో పర్యటించిన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ,అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి పంపించిన అభినందన లేఖలను స్థానిక కూటమి నాయకులతో కలిసి స్వయంగా రైతుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో లాగా రైతులను దళారీల అక్రమాలు, దగా చేయడాలు వంటివి లేకుండా పారదర్శకంగా సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ఒకవైపు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ వంటి పథకాలను సమర్థవంత అమలు చేయడంతో పాటు మరోవైపు ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత రైతులు తమ డబ్బుల కోసం ఏ నాయకుడు, దళారీల గుమ్మం తొక్కే అవసరం లేకుండా గంటల వ్యవధిలోనే రైతుల ఎకౌంట్లో నేరుగా ధాన్యం సొమ్మును జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డివిజన్ కార్పొరేటర్ దారపు అనూష తేజ , డివిజన్ ఇంచార్జ్ గొంగాడి సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పొణంగి రామకృష్ణ, గొంగాడి బోస్,నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజ, మాజీ ఎంపీటీసీ దావూద్ మరియు వివిధ హోదాలల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఏలూరు అభివృద్ధి

### -ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో జరుగుతున్న గంగానమ్మ జాతర ఉత్సవాల్లో గురు వారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారికి ముడుపులు కట్టే కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ ఏలూరు ప్రజలను చల్లగా చూడాలని, సమృద్ధిగా పంటలు పండి రైతులు, విద్యా, ఉద్యోగ, వ్యాపారాలతో అన్ని వర్గాల ప్రజలూ సుఖ సంతోషాలతో జీవించేట్లు ఆశీర్వదించాల్సిందిగా అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఏలూరు ప్రజలు ఏడేళ్లకోసారి భక్తితో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకునే ఈ గంగానమ్మ జాతరలో ఈసారి తాను కూడా పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గంగానమ్మ ఆమ్మవారి ఆశీస్సులతో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈ వేడుకలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య కూడా పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు సెల్‌షాక్... బాలల సురక్షిత జీవనానికి మన బాధ్యత

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ప్రస్తుత డిజిటల్ యుగంలో, స్మార్ట్‌ఫోన్ అనేది కేవలం ఒక పరికరం కాదు, అది పిల్లల చేతుల్లో ఒక శక్తివంతమైన సాధనం. అయితే, అపరిమిత సెల్ ఫోన్ వినియోగం కారణంగా పిల్లలు తమ వయసుకు మించిన చెడు పనుల పట్ల ఆకర్షితులు కావడం పెరుగుతున్న నేపథ్యంలో, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం ఒక్కటై తమ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేయడానికి క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.పిల్లల సెల్ ఫోన్ వినియోగాన్ని నియంత్రించడంలో తొలి బాధ్యత తల్లిదండ్రులదే. కేవలం సమయాన్ని తగ్గించడమే కాకుండా, వారు చూసే కంటెంట్‌పై నిఘా ఉంచడం అత్యంత కీలకం ,రోజుకు 30 నుండి 60 నిమిషాలు మాత్రమే సెల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయాలి. భోజన సమయాల్లో, పడుకునే ముందు గంట పాటు పరికరాలను దూరంగా ఉంచాలి. అవాంఛనీయ కంటెంట్‌పై అడ్డుకట్ట వేస్తూ పిల్లలు ఇంటర్నెట్‌లో సులభంగా అందుబాటులో ఉండే వయసుకు మించిన, హింసాత్మక లేదా అనైతిక కంటెంట్‌ను చూసి ప్రభావితం కాకుండా తల్లిదండ్రులు కఠినమైన ఫిల్టర్‌లను, పేరెంటల్ కంట్రోల్ చేసే ప్రక్రియలను ఉపయోగించాలి. వారు చూసే వీడియోలు మరియు ఆడే ఆటలపై ఎప్పటికప్పుడు సమీక్షించడం ముఖ్యం. పిల్లలు రోడ్డుపై నడుస్తున్నప్పుడు లేదా దాటుతున్నప్పుడు ఫోన్ వాడటం ఎంత ప్రమాదకరమో వారికి విడమరిచి చెప్పాలి. శ్రద్ధను పూర్తిగా రోడ్డుపైనే ఉంచాలని కచ్చితమైన నియమాలు పెట్టాలి.విద్యా విధానాలు, పాఠశాలలు మరియు ఉపాధ్యాయులు కేవలం విద్యను అందించడమే కాకుండా, మంచి చెడు కాపీవగాహన కల్పించాలి. ఉపాధ్యాయులు అయితే విద్యా అవసరాలకు మాత్రమే సెల్ వాడకం పరిమితం చేయాలి. ఈ నియమాలు కఠినంగా అమలు చేయాలి.ఇంటర్నెట్‌లో పంచుకునే సమాచారం యొక్క పరిణామాలు, సైబర్ బెదిరింపుల గురించి తరగతుల్లో బోధించాలి. తద్వారా పిల్లలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉంటారు.దృష్టి మరల్చే డిజిటల్ పరికరాలకు బదులుగా, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలు వంటి నిజ జీవిత నైపుణ్యాలను ప్రోత్సహించాలి.పిల్లలు సురక్షితంగా ఎదగడానికి కుటుంబాలు, పాఠశాలలు మరియు సమాజంలోని ప్రతి వ్యక్తి సహకారం అవసరం.పబ్లిక్ ప్లేస్‌లలో పార్కులు, బస్ స్టాప్‌లు, రోడ్డు పక్కన వంటి బహిరంగ ప్రదేశాలలో పిల్లలు ఫోన్లలో లీనమై ప్రమాదాలకు గురికాకుండా పెద్దలు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి.పిల్లలకు ఆరోగ్యకరమైన అలవాట్లు మరియు సెల్ ఫోన్ వ్యసనం యొక్క దుష్ప్రభావాలపై వర్క్‌షాప్‌లు, సమావేశాలు నిర్వహించాలి.పిల్లల స్వేచ్ఛను అణిచివేయకుండా, వారికి మార్గదర్శకత్వం ఇస్తూ, వారు తమంతట తామే మంచి చెడులను తెలుసుకునేలా ప్రోత్సహించడం సమాజం యొక్క కర్తవ్యం.సెల్ ఫోన్ యుగంలో పిల్లలను సురక్షితంగా ఉంచడం అనేది ఒక నిరంతర ప్రక్రియ. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు సమాజం ఒక్కటై, వారికి సమతుల్య జీవితాన్ని, నైతికతను నేర్పడం ద్వారా, వారు వయసుకు మించిన చెడు పనుల నుండి దూరంగా ఉండి, భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన, సృజనాత్మక పౌరులుగా ఎదగడానికి పునాది వేయగలం.

### భీమడోలు పంచాయతీలో

## సర్పంచ్, సెక్రటరీలపై వచ్చిన అసత్య ఆరోపణలపై వివరణ

### భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు





గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా ఖర్చులు, వగైరా సహజంగా ఉంటాయి.వీటి విషయమై ఒకరంటే ఒకరికి గిట్టక మరియు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేసి నిజా నిజాలు తెలియకుండా వార్తలు వ్రాయటం ఎంతవరకు సమంజసం అని ఇలాంటి ఆరోపణల చేయడంపై సదరు వ్యక్తులు ఏదైనా ఆఘాయిత్యం చేసుకుంటే. దీనికి ఎవరు బాధ్యులని మీడియా ముందు భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ అన్నారు.ఈమధ్య సోషల్ మీడియా గ్రూపులు నియంత్రణ లేకుండా ఉండటం.భీమడోలులో ఇటీవల రెండు నెలలు జాతర జరిగింది. మూడు లక్షల మంది భక్తులు వచ్చారని దీనికి ఖర్చు ఎవరు చేశారు. పంచాయతీ మోటర్ రిపేరు ఎవరు చేశారు.పైప్ లైన్ రిపేర్ పనులు ఎవరు చేయించారు జెసిబి తో కచ్చా డ్రెయిన్ త్రవ్వించడం తుఫాన్ వచ్చినప్పుడు ఖర్చు ఎవరు చేశారు.కరెంటు పోయినప్పుడు ఇన్వర్టర్లు గాని జెనరేటర్లు గాని ఎవరు ఏర్పాటు చేశారు.గ్రామం అంతా డెంగ్యు గాని మలేరియా లాంటి విష జ్వరాలు సంవత్సర కాలం నుండి లేవు.అంటే గ్రామం అంతా పరిశుభ్రంగా ఉన్నటా లేనట్టా.డ్రింకింగ్ వాటర్ గ్రామం నుండే కాకుండా ఇతర చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా తీసుకెళ్తూ ఉంటారు. అంటే ట్యాంకులను శుభ్రం చేస్తున్నట్టా లేనట్టా. ముగ్గు బ్లీచింగ్, వీధిలైట్లు అన్ని వెలుగుతూ ఉంటాయి.వీటి మెయింటెనెన్స్ ఎవరు చేశారని ప్రశ్నించారు. కొత్తపల్లి చంద్రమౌళి అనే వ్యక్తి తప్ప, గ్రామంలో ఏ ఒక్కరు కూడా తనపై గాని సర్పంచ్ పై గానీ ఎటువంటి ఫిర్యాదులు చేయలేదని,గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు కలిసిమెలిసి గ్రామాభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిధులను సర్పంచ్,సెక్రటరీ వారు తిన్నారని అంటున్నారని ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని లేనిపోని ఫిర్యాదులు అక్రమ వినతులు ఎన్నో రోజులు సాగవని తెలిపారు.ఈ విషయంపై అధికారులు నిష్పక్షపాతంగా నివేదిక ఉన్నతాధికారులకు ఇవ్వాల్సి ఉందని కోరారు.జనసేన నాయకులు సత్య కృష్ణ మాట్లాడుతూ :భీమడోలు సెక్రెటరీ తనుజా వచ్చిన సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తర్వాత గ్రామంలో 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరలో ఎటువంటి అసౌకర్యం లేకుండా గ్రామంలో రోడ్లు,వారపు సంత మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారని తెలిపారు. గ్రామంలోని ఒక వ్యక్తి సర్పంచ్, సెక్రటరీలపై కోటి రూపాయలు తినేసారని ఆరోపణలు చేశారని అవి నిజం కాదని తెలిపారు

## స్వచ్ఛ దెందులూరు లక్ష్యంగా గ్రామాల్లో ఎమ్మెల్యే చింతమనేని నిత్య కృషి



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం స్పూర్తితో స్వచ్ఛ దెందులూరు కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేపట్టారు. నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామాల్లో అవలంబించాల్సిన శుభ్రత - పచ్చదనంపై ప్రతిరోజూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. స్థానిక దుకాణదారులకు గ్రామస్తులకు బహిరంగ చెత్తను తొలగించాలని, అదేవిధంగా ట్రీ కటింగ్, డ్రైనేజ్ మేనేజ్మెంట్ను సక్రమంగా అమలు చేయాలని స్థానిక సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలుచోట్ల అస్తవ్యస్తంగా పెరిగి ఉన్న మొక్కలను సైతం ఎమ్మెల్యే స్వయంగా కటింగ్ చేశారు. అత్యంత ప్రమాదకారి అయిన ప్లాస్టిక్ను గ్రామాల్లో తగలబెట్టడం గానీ బహిరంగంగా చెత్త వేయడం గాని చేయకుండా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు సహకరించాలని, తద్వారా గ్రామ ప్రజలంతా కూడా అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యం వంతంగా ఉండేందుకు దోహదపడుతుందని కోరారు..

ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, స్థానిక పంచాయతీ సచివాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో జరుగుతున్న సంఘటన దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లాలో ఇటీవల జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో, జిల్లా ప్రజల భద్రతను పటిష్టం చేయడానికి జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఆదేశాలు పై ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ పబ్లిక్ సేఫ్టీ (మెజర్స్) ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 2013 నిబంధనల ప్రకారం, జిల్లాలోని వ్యాపార సంస్థలు మరియు ఉపాధి కల్పించే ఇతర సంస్థలు కింది అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ అన్నారు.పబ్లిక్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ యాక్ట్ ఈ ద్వారా ప్రజలకు, చిన్న మధ్య తరగతి వ్యాపార సంస్థలకు, సినిమా హాల్‌లు, హోటల్‌లు, గృహ యజమానులు భవన నిర్మాణ పనులు చేసేవారికి, మాల్స్ యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్న మధ్య తరగతి వ్యాపార సంస్థలకు, సినిమా హాల్ లు, హోటల్ లు ప్రాంతాలలో సిసి కెమెరా లను ఏర్పాటు చేసుకోవాలి అని, ఒక్ సిసి కెమెరా 10 మంది పోలీస్ వారికి సమానం అని, సీసీ కెమెరా, వలన ఎన్నో ఉపాయగాలు ఉంటాయి ఈ సందర్భంగా తెలియజేశారు.వ్యాపార సంస్థలలో ఉద్యోగులను నియమించుకునే ముందు, సదరు ఉద్యోగస్తులకు సంబంధించిన పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్లను గాని ప్రైవేట్ సంస్థల ద్వారా తనిఖీ లు తప్పనిసరిగా పోలీసుల వద్ద నుండి పొందాలి సూచించారు. ఈ వెరిఫికేషన్ ద్వారా ఉద్యోగార్థులు గతంలో ఏదైనా నేరాలలో పాల్గొన్నారా లేదా అనే విషయం స్పష్టమవుతుంది. ఇది సంస్థ యొక్క భద్రతతో పాటు, ప్రజల భద్రతకు కూడా చాలా ముఖ్యమని తెలిపారు.పోలీస్ వెరిఫికేషన్ లేకుండా ఎవరైనా ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లయితే, ఆ ఉద్యోగి ఏదైనా నేరాల లో ఉన్నా లేదా పాల్గొన్న ఎడల, ఆయా సంస్థల యజమానులపై లేదా బాధ్యులపై పోలీసులు పబ్లిక్ సేఫ్టీ ( మెజర్స్) ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 2013 ను అనుసరించి తగు చట్టప రమైన చర్యలు తీసుకుంటారని డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ఈ నిబంధనను తప్పక పాటించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేసినారు.

## ఏలూరులో బహుజన సేన ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

- కుల మతాలకు అతీతంగా బహుజన సేన ఏర్పడినది: అధ్యక్షులు మత్తే బాబి
- బహుజనహితయా బహుజన సుఖయా బహుజన సేన లక్ష్యం కావాలి - డా మెండెం సంతోష్ కుమార్
- భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి - రెడ్డి అప్పలనాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ రోజున కుల మతాలకు అతీతంగా ఏర్పడి,పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న బహుజన సేన ద్వితీయ వార్షికోత్సవం సంఘ సభ్యులు,మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య ప్రపంచ మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి,ప్రపంచ శాంతి కోసం బాటలు వేసిన గౌతమబుద్ధునిస్ఫూర్తితో వేడుకలు ప్రారంభించడం జరిగింది ఈ వేడుకకు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా మెండెం సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు, బహుజన సేన ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా గౌతమబుద్ధుడు చెప్పిన విధంగా బహుజన హితాయా బహుజన సుఖయా నేటి సమాజంలో అత్యధిక జనాభా కలిగిన వాళ్ళకి కావాల్సిన సంక్షేమం గానీ అభివృద్ధి కానీ ఈ దేశంలో రాజ్యాంగం బద్దంగా వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి, అది రాజ్యాంగం కల్పించిన హక్కు, ఆ హక్కును కాల రాయకుండా కాపాడుకోవాల్సిన భాద్యత నేడు ఎంతైనా ఉంది,భారత రాజ్యాంగం ప్రతి ఇంట్లో ఉండాలి,ప్రతి మతానికి స్వేచ్ఛ కల్పించిందే భారత రాజ్యాంగం,మరి భారత రాజ్యాంగం స్ఫూర్తితో నిజంగా ఇక్కడ వచ్చాక అర్థం అయ్యింది బహుజనులు అంటే అందరూ ఉండాలని, దాని పాటిస్తూ అందరిని ఒక తాటిపై నడిపిస్తూ తీసుకువెళుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబి తమ్ముడుకు అభినందనలు మరి ఆ విధంగా అందరూ కూడా కలిసిమెలిసి ముందుకువెళితే సమసమాజ నిర్మాణానికి అవకాశం ఉంటుంది,కులాలు సృష్టించుకుంది మనమే,మతాలు సృష్టించుకుంది మనమే వాటిని నిర్మూలించుకునే బాధ్యత కూడా మనదే మరి భారత రాజ్యాంగం చెబుతుంది స్వేచ్ఛ,సమానవత్వం సౌభ్రాతత్త్వం, న్యాయం,అవి పాటిస్తూ మనమందరం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, పరిరక్షిస్తూ,బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన దిక్సూచితో ఆయన ఆలోచనలతో ముందుకు వెళ్లాలని బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞానీ,అన్ని దేశాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు కొనియాడుతున్నాయి, అమెరికా లండన్ వంటి దేశాలు నేడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనల మీద రీసెర్చ్ చేస్తున్నారు ఈ బహుజన సేన సంఘాన్ని సంఘ సభ్యులు ఇంకా బలోపేతం చేసి సమాజానికి సేవ చేయాలన్నారు. ఎపిఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,జన సేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ మానవ తత్వమైన మానవత్వాన్ని మరచిన మానవ జాతిలో.. మానవత్వాన్ని జాగృతం చేయాలనే ధ్యేయంతో.. ఏర్పడిన బహుజన సేనకు అధ్యక్షులు మత్తే బాబికు వారి సభ్యులకు ద్వితీయ వార్షికోత్సవ తన శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో సంఘం మరింత బలపడాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మావూరి పరమేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా బహుజన సేన ఎన్నో సమస్యలపై పోరాటం చేసిందని అన్నారు, కోశాధికారి మత్తే కుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఏర్పడిన బహుజన సేనకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేయడం తమ లక్ష్యం అన్నారు, ఉంగుటూరు మండల అధ్యక్షులు మర్లపూడి గాబ్రియల్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎన్నో వ్యయ ప్రయాసలతో బహుజన సేన సంఘాన్ని ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు,అనంతరం నూతన సంఘ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జా రవికుమార్,ముప్పన రాజులు,సలహాదారులు పల్లా ఏసోబు, రాష్ట్ర మీడియా కన్వీనర్ తుమాటి విక్రమ్, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి అబ్బులు,కార్యదర్శి జనపరెడ్డి తేజ ప్రవీణ్, పోలవరం నియోజకవర్గ అధ్యక్షులు ఎన్ వరప్రసాద్, చింతలపూడి నియోజకవర్గ ఉపాధ్యక్షులు జివి సత్యనారాయణ,మదర్ తెరిసా చిల్డ్రన్స్ హోమ్ డైరెక్టర్ పల్లా దినేష్ సూర్య,పొలిమేర కిరణ్,మల్లిపూడి చక్రి, లవ్ అండ్ హోప్ స్కూల్ డైరెక్టర్ రాజు రాపాక,దళిత ప్రజాసమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్,మాల సేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎరికిపాటి విజయ్ కుమార్,కాపు నాడు సేవా సమితి నగర అధ్యక్షులు పసుపు లేటి శేషు, మాల సేన జిల్లా అధ్యక్షులు పల్లి విజయ్, నాయకులు దయకర్,ఎస్సీ నాయకు లు మెండ రవికుమార్,ఇస్లాం యూత్ హాజీ హరీఫ్, తెనాలి సురేష్,ఓలిపల్లి సాయి కుమార్, గుంటూరు ప్రకాష్, డోల శాంతి,మత్తే మల్లిబా బు, మత్తే ప్రకాష్,సాక ప్రసాద్,బొంతు సుధీర్, దాసరి శేఖర్,కోలేటి తంబీ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా... మేమున్నాం

- తాడిపర్రులో "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో, భవిష్యత్ లో ఏం చేయబోతుందో చెబుతూ సీఎం రాసిన లేఖను కరపత్రాల రూపంలో పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- రూ. 15 లక్షల గోదావరి పుష్కరాల నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ



ప్రజాభూమి ప్రతినిధి-నిడదవోలు

అన్నదాతల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నవంబర్ 24 నుండి డిసెంబర్ 2 వరకు ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ శనివారం నిడదవోలు నియోజకవర్గంలోని తాడిపర్రు గ్రామానికి వెళ్లి అన్నదాతలను స్వయంగా కలిశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుకున్నారు. అన్నదాతలకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు, పాడి రైతులకు అండ, ప్రకృతి సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పటిష్టమైన పంచ సూత్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ క్రింద అందిస్తున్న ఆర్థిక సాయం, ధాన్యం సేకరించిన 4 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదల, ప్రకృతి విపత్తులకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం తదితర కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మేలును వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం ఇప్పటివరకు ఏం చేసింది, భవిష్యత్ లో చేయనుందో తెలిపేలా సీఎం రాసిన లేఖను కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులున్నా రైతు సంక్షేమం అందిస్తామని తెలిపారు.రైతుకు భరోసా ఇచ్చే శాశ్వత పరిష్కారం కోసం సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తాడిపర్రులో శివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదొక శుభ సందర్భంగా అభివర్ణించారు. గ్రామస్థులంతా కలిసి ప్రధాన శివాలయంతో పాటు మొత్తం 9 ఉపాలయాల్లో 7 ఉపాలయాలు నిర్మించడం, నేడు గ్రామస్థులతో కలిసి ఆలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అధ్యాత్మిక కార్యక్రమాల వల్ల ఐకమత్యం, భక్తి భావం పెరుగుతుందన్నారు. అంతేగాక మనస్సులు పునీతమవుతాయన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి ఒకే మాట మీద ఉంటూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తద్వారా మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల వినతి మేరకు రూ.15 లక్షల గోదావరి పుష్కర నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే సత్యప్రభకు శబరిమల, తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందచేసిన అడపా జగదీష్




ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షుడు అడపా జగదీష్ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.అడపా జగదీష్ ఇటీవల అయ్యప్ప స్వామి మాలధారణ వేసి 41 రోజుల దీక్ష ముగించుకుని శబరిమల తీర్ధయాత్రకు వెళ్లారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి ప్రసాదాన్ని,తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సత్యప్రభకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షుడు అడపా జగదీష్ అందజేశారు.ఈ సందర్భంగా అడపా జగదీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని అయ్యప్ప స్వామివారిని,తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దీవించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్యను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు

-కోటనందూరు మండల బూత్ కమిటీల పరిశీలకులుగా కొత్తకొండ బాబు

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామానికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు ను తుని నియోజకవర్గంలోని కోటనందూరు మండలం బూత్ కమిటీల అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం బాధ్యతలు అప్పగించింది. అందులో భాగంగా గురువారం తేటగుంటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్యను మర్యాదపూర్వక కలిసి కోటనందూరు బూత్ కమిటీల పై చర్చించుకున్నారు. అనంతరం కోటనందూరు మండలం వెళ్లి అక్కడ మండల నాయకులు అందర్నీ కలిసి బూత్ కమిటీలు బలోపేతానికి బూత్ వ్యవస్థ పటిష్టతకు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల తో కార్యాచరణ రూపొందించామని ఈ మండలం నుంచి ప్రజల మద్దతు కేవలం ఎన్నికలకే కాకుండా శాశ్వతమైన క్షేత్ర స్థాయి శక్తిగా బూత్ వ్యవస్థను పటిష్టంగా నిర్మించడం ద్వారా బూత్ కమిటీలు బోలోపేతమైన ప్రచారాన్ని అందిస్తాయని ప్రతి కార్యకర్తను నాయకుడిని ఇందులో భాగస్వామ్యం చేయాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి వెలగా వెంకటకృష్ణారావు, కోటనందూరు మండల టిడిపి అధ్యక్షులు పోతల సూరిబాబు, కోటనందూరు మాజీ ఎంపీపీ, తలుపులమ్మ తల్లి దేవస్థానం, కోటనందూరు క్లస్టర్ ఇంచార్జి గాడి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి సామీడి కృష్ణార్జున రావు, మాజీ చైర్మన్ అల్లిపూడి కి చెందిన బుల్లిబాబు, మాజీ ఎంపీటీసీ శ్రీను, చిరంజీవి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా నాగిరెడ్డి సతీష్ రావు.

-పలువురు అభినందనలు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా హాసన్ బాధ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు నియమితులయ్యారు.ఈమేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర వ్యాప్తంగా కిసాన్ మోర్చకు చెందిన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు ఈ కార్యవర్గంలో రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావుకు రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా అవకాశం దక్కింది.ఈవిష యాన్ని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు నుండి అందినట్లు సర్పంచ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈసందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ బిజెపిలో చేరినప్పటి నుండి పార్టీ నిర్ణయించిన కార్యకలాపాలకు తాను విధిగా చేయడంతో ఆసేవలను అధిష్టానం గుర్తించి తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఇకపై పార్టీ పరంగా మరింత బాధ్యతగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి,అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా నిర్మించిన కిసాన్ మోర్చ కార్యదర్శి సతీష్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు,జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్,రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, మండల బిజెపి నాయకులు తదితరులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే నూతనంగా నియమితులైన నాగిరెడ్డి సతీష్ రావు ని హాసన్ బాధ గ్రామప్రజలు, బిజెపి శ్రేణులు ఈసందర్భంగా అభినందించారు.

## అమరావతి పాఠశాల శాసనసభలో పాల్గొన్న సహర్షకు సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాఠశాల శాసనసభ లో రామచంద్రపురం నియోజకవర్గం నుండి కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ళ సహర్ష పాల్గొని పాఠశాల గౌరవాన్ని ఇనుమడింపజేసినదని ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు భారత దేశ రాజ్యాంగ గొప్పదనం తెలియజేయడం కోసం ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక స్టూడెంట్ ను వారి సహపాఠ్య కార్యక్రమాలలో ప్రతిభ మరియు విద్యా ప్రగతి ఆధారంగా ఎంపిక చేయడం జరిగినదని వారందరితో నవంబర్ 26 న అమరావతిలో పాఠశాల అసెంబ్లీ ఏర్పాటు చేశారని అందులో మా పాఠశాల విద్యార్థిని సహర్ష మన నియోజకవర్గ ఎమ్. ఎల్. ఏ పాత్ర పోషించడం పాఠశాలకు గ్రామానికి గర్వకారణమని తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతిలో జరిగిన పాఠశాల అసెంబ్లీ లో పాల్గొన్న సహర్షను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు ఎస్. డేవిడ్ మరియు పి.జాన్ లు, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీ రామ చంద్ర మూర్తి, గైడ్ టీచర్ గుత్తుల విజయ లక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ కె.హరనాథ్, టీచర్స్ బాషా, కె.సత్య ప్రసాద్, లక్ష్మీ కామేశ్వరీ, బుజ్జి బాబు, సుబ్రహ్మణ్యం తదితరులు జ్ఞాపికతో సత్కరించి అభినందించారు.

## యనమదలలో జిల్లా మలేరియా అధికారి పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం మండల పరిధిలో గల యనమదల గ్రామంతోపాటు కందులపాలెం శివారు ప్రాంతములలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈప్రాంతాలలో అనుమానిత డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆయన ప్రాంతములను పరిశీలించారు. ఇక్కడ ప్రజలు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఇంటి పరిసర ప్రాంతాలలో దోమల అభివృద్ధికి దారితీసే నీటి నిల్వలను పరిశీలించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ప్రజలు ఫ్రైడే డ్రై డే ఖచ్చితముగా పాటించాలని తద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చునని ఆయన పేర్కొన్నారు.దోమ కాటుతో వచ్చే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వ్యాధి, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు నివారించవచ్చునని తెలిపారు. అవుట్డోర్ ,ఇండోర్ స్ప్రేయింగ్ లను పరిశీలించారు. తదుపరి తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్ల ను సందర్శించి ల్యాబ్ నందు రక్త పరీక్ష వివరాలు పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి. స్వాతి భవాని , వి లక్ష్మీ ప్రసన్న సబ్ యూనిట్ ఆఫీసర్ బిషప్ , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, డి వైకుంఠరావు ఎంపీహెఈఓ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామం దేవస్థానంలో గల హుండీలను గురువారం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 15-10-2025 నుంచి 27-11-2025 వరకు అనగా 43 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ.43,95,359/-రూపాయలు అన్నదానం హుండీ ద్వారా 52,682/-రూపాయిలు వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఒక ప్రకటనలో తెలియజేసారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించగా ఓదురు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి విత్తనాల శ్రీనివాస్ , గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి.బాలకృష్ణ , అర్చకులు, ద్రాక్షారామం పోలీసులు, సేవా సిబ్బంది, భక్తులు, ముప్పనపల్లి గణేష్ ,పెంకే సాంబశివ ,ఆళ్ల బుజ్జి , దవులూరి రామకృష్ణ ,అల్లం రామకృష్ణ , నవీన్ ,గ్రామ ప్రజలు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన రైతుల పనిముట్లుపై కర్కసత్వం తగదు

-భూపోరాట కమిటీ



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

గత కొంతకాలంగా శ్రీరామగిరిలో జరుగుతున్న భూ పోరాటాన్ని సహించలేని కొంతమంది గిరిజనేతరులు శ్రీరామగిరి ఆదివాసి రైతు అయినా ఆత్మకూరు కాంతారావు వ్యవసాయ ఇంజన్ గొట్టాలను ఉద్దేశపూర్వకంగానే గుణపంతో పొడిచి పగలగొట్టారు, గిరిజన రైతుల పనిముట్లు పై కర్కసత్వం తగదనీ, భూ పోరాట కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా భూ పోరాట కమిటీ అధ్యక్షులు తోడం రాజు మాట్లాడుతూ స్థానిక ఆదివాసులుగా ప్రభుత్వ భూమి పైన హక్కు మాకు ఉంటుంది, మేము పోరాటం చేసేది స్థానికేతర గిరిజనేతరుల పైన స్థానిక గిరిజనేతరుల పైన కాదు, స్థానిక గిరిజనేతరులు వారికి ఏమైనా కోపం ఉంటే చట్ట ప్రకారం చూసుకోవాలి తప్ప ఇలా ఎవరూ లేనప్పుడు వ్యవసాయ పనిముట్లపై మీ ప్రతాపం చూపించడం సరైన పద్ధతి కాదని, ఇలానే కొనసాగితే ఆదివాసీ సమాజం, భూ పోరాట కమిటీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి భూ పోరాట కమిటీ సభ్యులు మడివి సత్యనారాయణ, కారం రాము, ఎడ్ల సతీష్, చొక్కానపల్లి భూ పోరాట కమిటీ సభ్యులు మరియు మొద్దుల గూడెం ఉపరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీ స్పీకర్గా అభినయం చేసిన నెల్లిపూడి గ్రామానికి చెందిన సైపరెడ్డి స్వాతిని అభినందించిన ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు




రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో శాసన సభ స్పీకర్గా అభినయం చేసిన సైపరెడ్డి స్వాతిని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అభినందించారు. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన స్వాతి శంఖవరం మోడల్ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. రాష్ట్రం లోని దాదాపు 175 నియోజకవర్గాల స్థాయిలో వివిధ దశల్లో నిర్వహించిన పోటీల్లో వరుసగా విజయం సాధించిన ఆమె మాక్ అసెంబ్లీలో అసెంబ్లీ స్పీకర్గా పాత్ర పోషించేందుకు ఎంపికైంది.మాక్ అసెంబ్లీ లో రాష్ట్రంలో ఇదే విధంగా ఎంపికైన ఇతర విద్యార్థులతో కలిసి స్వాతి శాసన స్పీకర్ గా అద్భుతంగా అభినయం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి సైతం అభినందనలు పొందింది. స్వాతి ప్రతిభను కొనియాడిన ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సంచలనం అయిన రాష్ట్ర విద్యార్థుల మాక్ అసెంబ్లీలో శాసన సభ స్పీకర్గా మా నియోజక వర్గానికి చెందిన అమ్మాయి అభినయం చేయడం సంతోషంగా ఉంది.ఇలాంటి ప్రతిభావంతులైన యువత రాజకీయాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం సమాజానికి ఎంతో అవసరం. స్వాతికి భవిష్యత్తులో మరింత ఎదగాలి అని ఆశీర్వదించారు.స్వాతికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందం కూడా ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

## యాదవోలు గ్రామం వద్ద పునరావాసం మాకొద్దు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

పోలవరం నిర్వాసిత ప్రజలకు పునరావాసం చూపించటానికి యాదవోలు గ్రామానికి విఆర్ పురం, బీసీ కాలనీ గ్రామస్తులను గురువారం అధికారులు ఆర్టీసీ బస్సుతో అక్కడకు తీసుకొని వెళ్లారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో 230 ఎకరాల భూములను అధికారులు చూపించారు, ఆ భూములను చూసిన నిర్వాసితులు ఈ యాదవోలు గ్రామం వద్ద మాకు పునరావాసం వద్దని నివాసయోగ్యముగా లేవని నిర్వాసిత ప్రజలు కరాకండిగా తెలిపారు. యాదవలు గ్రామంలో పునరావాసం పథకంలో నివాసం కోసం వెళ్లిన వి.ఆర్. పురం మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ పునరావాసం అంటే స్థానిక పరిస్థితులు జీవించాడానికి అనుకూలంగా లేవని, త్రాగునీటికీ చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి కనబడుతుందనీ, స్తానిక వ్యవసాయ భూములలో పొలాలకు పెట్టే నీటి బోరుల వద్ద నుంచి నీళ్లను సేకరించిన మాకు 6 వందల అడుగుల లోతు నుంచి తీసిన బోరు నీరు పసుపు పచ్చగా, సిలుం వాసన వస్తుందని, 150 అడుగుల లోతు నుంచి వస్తున్న నీరు బురదనీరు వస్తుందని తెలిపారు. ఇక్కడ ఎకరం పొలం కౌలుకు తీసుకోవాలంటే 60వేల నుంచి 80వేల వరకు ఉందని ఇక్కడే వ్యవసాయం చేస్తున్నా రైతులతో ఇక్కడ పరిస్థితి గురించి ముచ్చటలో నాతో పాటు వచ్చిన మా గ్రామ సోదరులకు తెలిసిందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడి స్థల పరిశీలనకు వచ్చిన ఏ ఒక్కరికి కూడ స్థానిక పరిస్థితులు నచ్చలేదు, ఏ చోటకు వెళ్లిన



కొందరి నచ్చి ఇంకొందరికి నచ్చదు, కానీ ఇక్కడ ఎవరికీ నచ్చలేదు, అక్కడి ఆర్. డి. ఓ. రాణి సుస్మిత నిర్వాసితులకు ఎందుకు నచ్చలేదు మీకు ఇక్కడ ఏ ఇబ్బందులు కనిపిస్తున్నాయి అని ప్రశ్నించగా, ఇక్కడ బ్రతుకడానికి జీవనధారం లేదని నీరు తాగడానికి కాదు చూడ్డానికి కూడా బాగాలేదని, ఇక్కడ భూములు కౌవులకు దొరికే పరిస్థితిలో లేవని, పోలవరం ప్రాజెక్టు గురించి త్యాగాలు చేస్తున్నా మా కుటుంబాలకు ఇలాంటి చోట నివాసం ఇస్తే మా పిల్లలకు అన్యాయం చేసిన వారావుతామని మాకు ఇక్కడ పునరావాసం వద్దని నిర్వశితులందరు ముక్త కంఠం తో అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి తహసిల్దార్ శ్రీనివాస్. విఆర్ పురం తహసిల్దార్ వై సరస్వతి, యాదవోలు వి. ఆర్. ఓ. శేషు, వడ్డీ గూడెం వి. ఆర్. ఓ. గంగాభవాని, స్థానిక నాయకులు గూటలా శ్రీనివాస్. కడుపు వెంకటరమణ. సర్పరాజ్, కడుపు రమేష్, ముత్యాల జాలకృష్ణ, అల్లాడి అచ్చిరాజు, ముత్యాల శంకర్రావు, స్థానిక పాత్రికేయులు ముత్యాలరావు (ఆంధ్రజ్యోతి) ఎం సత్తిబాబు (ప్రజాభూమి), డి రామారావు ( ఆంధ్ర పత్రిక), యడ్ల విజయరాజు ( ప్రజాపవర్ ) తదితరులు పాల్గొన్నారు.

## యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గురువారం యువర్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువర ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర మాట్లాడుతూ.. పట్టణంలోని గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రి నందు కొన్ని సంవత్సరాలుగా ప్రతి గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు దాతలు కీర్తిశేషులు ఎంవి రమణప్ప (రిటైర్డ్ ఏపీ ఎమ్ ఓ) భార్య వై.ఆరోగ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 280 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అన్నదానానికి మించిన దానం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ సభ్యులు వై కే శ్రీనివాసులు, కెతా లోకేష్, గర్రె రమేష్, దాతలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా సర్వే




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ - 1 ఆధ్వర్యంలో మండలంలోని సుబ్బిరెడ్డిపల్లిలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం సూపర్ సిక్స్ పథకాలపై వాలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మంజునాథ్, కళాశాలల ఏవో బి.గంగిరెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లు గ్రామంలోని ఇంటికి వెళ్లి అర్హులకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అర్హత ఉండి కూడా పథకాలు అందని వారి వివరాలను కూడా నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, ఏఏ పథకాలకు ఆన్ లైన్ విధానంలో ఎలా దరఖాస్తు చేసుకోవాలి అంశాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు టి. నాగేంద్ర, జి. ప్రకాష్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అచలేశ్వర గోపుర కలశ స్థాపన, కుంభాభిషేకం -దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని టీచర్స్ కాలనీలో వెలసిన అచలేశ్వర దేవాలయంలో గురువారం కలశ స్థాపన, మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున గణపతి పూజ, శ్రీ అచలేశ్వర



స్వామి కలశములకు మహా రుద్రాభిషేకం, గణపతి హోమం, నవగ్రహ హోమం, శ్రీ మృత్యుంజయ, నక్షత్ర ఆయుష్య హోమం, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతిలను వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. అనంతరం దేవాలయంలో మూలవిరాట్ ను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అలంకరణ సేవ నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులందరికీ తీర్థ, ప్రసాద వినియోగం చేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ, శ్రీ అచలేశ్వరస్వామి కరుణా, కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని, ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కర్ (బాచి), శ్రీ అచలేశ్వర ఆలయం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సహజ విపత్తులపై విద్యార్థులకు అవగాహన



ప్రజా భూమి, లేపాక్షి

స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఇన్స్పెక్టర్ శాంతిల్డ్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్ళు పాటిల్, రామకృష్ణలు విపత్తుల సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మానవ నిర్మిత విపత్తులు, సహజ విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలను ప్రయోగాత్మకంగా వివరించారు. వయోజనులకు గుండెపోటు సంభవించినప్పుడు సిపిఆర్ ద్వారా ఏ విధంగా మనిషిని రక్షించవచ్చునో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుందరరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చందన, కార్యాలయ నిర్వహకులు ముస్తఫా, ఉపాధ్యాయులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఆర్డీవో ఉక్కుపాదం



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం డివిజన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ అధికారులు విస్తృత స్థాయి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొడవంవడ్లపల్లి లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లు, 2 టిప్పర్లను అదుపులోకి తీసుకొని పోలీసు శాఖకు అప్పగించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమ ఇసుక రవాణా చేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామని తెలియజేశారు.

# రైతుల ఆదాయం పెంచడమే ధ్యేయం

- వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను గుర్తించాలి.. రైతు ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన ప్రణాళిక తయారు చేయాలి
- భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ





ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ధ్యేయమని, భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలతో కలిసి పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ మాట్లాడుతూ వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను, లోటుపాట్లను గుర్తించాలని, రైతుల ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన తగిన ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పరిధిలో 11 శాఖలకు సంబంధించి 36 పథకాలు అమలు అవుతుండగా, వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పథకాల అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్.పి.ఓలు (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, వారితో నిత్యం సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం శిక్షణలు కూడా నిర్వహించాలన్నారు. ఉద్యాన శాఖ పరిధిలో మామిడి, అరటి, తదితర పంటలకు సంబంధించి 30 శాతం స్థానికంగా అమ్మకాలు, 70 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుండగా, ఉద్యాన పంటల్లో నూతన రకాలను పరిచయం చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగుపై, ఉత్పత్తి పెంచడంపై రైతులకు శిక్షణలు ఇవ్వాలన్నారు. నిదానంగా రైతులు ప్రకృతి వ్యవసాయం సాగువైపు దృష్టి సారించేలా చూడాలన్నారు. పట్టు పరిశ్రమ, పశువర్ధక శాఖ, మత్స్య శాఖ పరిధిలో కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలును చేసేందుకోసం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు సంబంధించి వ్యవసాయ, అనుబంధ శాఖలపై వివరాలను సమగ్రంగా తెలియజేశారు. జిల్లాస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రైమరీ సెక్టార్ శాఖలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడం జరుగుతోందన్నారు. పీఎం కిసాన్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, నేషనల్ మిషన్ నేచురల్ ఫామింగ్, పీఎంకృషి వికాస్ యోజన, తదితర పథకాల గురించి, జిల్లా ప్రొఫైల్ గురించి సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎంఐపిపిడి రఘునాథరెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, సిరికల్చర్ డిడి విజయ్ కుమార్, ఫిషరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త మల్లేశ్వరి, డ్వామా పిడి సలీమ్ భాష, డిసిఓ అరుణకుమారి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డీఆర్డీఏ పీడి శైలజ, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తాం..!

### - జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త తెర్నేకల్ వెంకప్ప



ప్రజాభూమి ప్రతినిధి (ఆలూరు):

ఆలూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తామని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త తెర్నేకల్ వెంకప్ప స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండూ దేశ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాయని ఆయన చెప్పారు. అలాగే ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో దూర దృష్టితో ముందుకు సాగుతున్నాయన్నారు. అదే స్ఫూర్తితో ఆలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల సమన్వయంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటామన్నారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న తాగునీరు వంటి తదితర మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో వైసిపి పార్టీ నేతలు కేవలం ప్రచార ఆర్భాటానికే పరిమితమవుతూ, కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ చవక బారు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కూడా జనసైనికులు అందర్నీ ఐక్యం చేసి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

- కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలిసి కాలినడకన గిరి ప్రదక్షణ
- ఆలయంలో స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న సునీత, శ్రీరామ్
- అరుణాచలేశ్వరుని ఆశీస్సులు మన రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష







ప్రజాభూమి, ధర్మవరం

తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరుణాచలం క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున అరుణాచలం చేరుకున్న సునీత, శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గిరి ప్రదక్షణ చేశారు. కాలినడకన గిరి ప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో అరుణా చలేశ్వరున్ని, పార్వతీదేవి (అపీత కుచాంబిక) అమ్మవారిని దర్శించుకున్నారు. అరుణాచలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం మొత్తాన్ని సందర్శించారు. అక్కడి ప్రాముఖ్యతను అర్చకులు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేయా లని చాలా రోజుల నుంచి అనుకుంటున్నామని.. ఇన్ని రోజులకు అరుణచలేశ్వరుడు ఆ అవకాశాన్ని కల్పించారన్నారు. గిరి ప్రదక్షణ చేసిన తర్వాత మనసు ఎంతో ప్రశాంతంగా ఉం దన్నారు. ఆ స్వామి వారు, అమ్మవారి ఆశీస్సులు మన రాష్ట్రంపై ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు...

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ సంచాలకులు పద్మజ, ఏవో కాత్యాయని



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు మరియు గిడ్డంగులపై గురువారం సహాయ వ్యవసాయ సంచాలకులు - రాయదుర్గం శ్రీమతి పద్మజా మరియు వ్యవసాయ అధికారి కాత్యాయని గారి నేతృత్వంలో అకస్మాత్తు తనిఖీలు నిర్వహించబడ్డాయి. తనిఖీలలో భాగంగా మన



గ్రోమోరు , లక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరియు భవాని ఫర్టిలైజర్స్, ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు-అమ్మకాల వివరాలు, గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలు పరిశీలించబడ్డాయి. తనిఖీలలో దుకాణాల్లో లేబులింగ్ లోపాలు, అనుమతి లేకుండా స్టాక్ , ధరలో వ్యత్యాసాలు,గడువు ముగిసిన ఎరువుల నిల్వ తేడాలు ఉంటే సంబంధిత వారికి తగిన చర్యలు తీసుకొనబడును అని చెప్పడం జరిగినది . రైతులకు నాణ్యమైన మరియు ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు అందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నియమితంగా కొనసాగుతాయనీ, రైతులు నాసిరకం అనుమానాస్పద ఎరువుల విక్రయం గమనించినట్లయితే వెంటనే పుట్లూరు మండల వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .

## వైకాపా అధినేతను కలసిన నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్



ప్రజాభూమి,లేపాక్షి:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం ప్రసాద్ రెడ్డి బెంగళూరులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను వైయస్ జగన్ ఆయనతో చర్చించారు. హిందూపురం నియోజకవర్గం లో పార్టీ కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగించాలని శ్యాం ప్రసాద్ రెడ్డికి వైయస్ జగన్ సూచించినట్లు తెలిపారు. వైకాపా నాయకులు ఐకమత్యంగా కలసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## విపత్తుల పై ఎన్డిఆర్ఎఫ్ బృందం విద్యార్థులకు అవగాహన




ప్రజా భూమి, లేపాక్షి :

విపత్తులు సంభవించినప్పుడు సురక్షితంగా బయట పడేందుకు అప్పటికప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం నాయన పల్లి సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ శాంతిల్డ్, హెడ్ కానిస్టేబుల్ పాటిల్, రామకృష్ణలు విపత్తుల నుండి బయటపడేందుకు అవసరమైన చర్యలను ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రధానంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో సురక్షితంగా ఏ విధంగా బయటపడాలో వివరించారు. వయోజనులకు గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్, ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట అభివృద్ధి పథంలో టిడిపి సంకల్పబద్ధంగా పయనం

## -రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్ట మండల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తుందని రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్‌ఛార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు స్పష్టం చేశారు. గురువారం ఒంటిమిట్ట మండల కేంద్రంలో నూతన తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని స్థానిక బస్టాండ్లో ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, ప్రముఖ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. కొత్త కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మండలమంతా వేడుకల హర్షాతిరేకంతో మెరవడాన్ని సందర్శకులు ఆస్వాదించారు.చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ"తెలుగుదేశం పార్టీని 1983లో స్థాపించినప్పుడు మహానుభావుడు కీర్తిశేషులు ఎన్టీ రామారావు 'సమాజమే దేవాలయం- కార్యకర్తలే






బలం' అనే మహోన్నత భావంతో పార్టీ నిర్మాణానికి పునాది వేశారు. నేడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తలే పార్టీ వెన్నెముక, ప్రజలే పార్టీ శక్తి" అని గుర్తు చేశారు. అలాగే, ఇటీవల జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు చూపిన అభిమానం, టిడిపి పట్ల ఉన్న నమ్మకం రాబోయే ఎన్నికల్లో కూడా కొనసాగుతుందని, దానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కష్టపడి పనిచేస్తోందని వివరించారు.రాజంపేట నియోజకవర్గంలోని 6 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయబడుతున్న టిడిపి కార్యాలయాలు ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందించేందుకు అద్భుత వేదికలుగా నిలుస్తాయని, నాయకులు ఎల్లప్పుడూ ప్రజల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికై పనిచేయాలని చమర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహా రెడ్డి, జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కరెంట్ రమణ, బొబ్బిలి రాయుడు, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటసుబ్బయ్య, కే సుబ్బరాయుడు, సాలాబాద్ బుజ్జి, రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ నాయకుడు ఎం.వి. రమణ, టీ. ఈశ్వరయ్య, జి. శ్రీనివాస రెడ్డి, మౌలాలి, నరసింహులు, సురేష్ రాజు, రాజశేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితర ప్రముఖ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఒంటిమిట్ట అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే తమ లక్ష్యం అని చెబుతూ టిడిపి నాయకత్వం మండల ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఆంధ్రప్రదేశ్ ఆర్థిక దిశ -సవాళ్ల మధ్య వెలుగుతున్న అవకాశాలు

ప్రజా భూమి తొండూరు:
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ నేడు ఒక సూక్ష్మ స్థితిలో నిలిచింది. రాష్ట్ర ఆదాయం, పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణ, వ్యవసాయ పురోగతి,ఇవన్నీ సమయంతో పోటీ పడుతున్న అంశాలు. ఒక వైపు సంక్షేమ పథకాలకు భారీ ఖర్చులు, మరో వైపు ఆదాయ వనరుల పరిమితితో రాష్ట్ర బడ్జెట్‌కు ఒత్తిడి పెరుగుతుంది. అయినా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్న సంకల్పం ప్రభుత్వంలోనూ, ప్రజల్లోనూ స్పష్టంగానే కనిపిస్తోంది.గత కొన్నేళ్లలో పరిశ్రమల విస్తరణ ఆశించిన స్థాయిలో జరగకపోయినా, రాష్ట్రానికి తీరప్రాంతం రూపంలో ఉన్న భౌగోళిక బలం ఒక పెద్ద ఆర్థిక వేదికగా మారే అవకాశముంది. విశాఖపట్నం, కృష్ణపట్నం, గంగవరం వంటి ప్రధాన పోర్టులు కేవలం నౌకాశ్రయాలు మాత్రమే కాదు, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రవేశ ద్వారాలు కూడా. వాటి ఆధారంగా లాజిస్టిక్స్, తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తే ఉపాధి అవకాశాలు విస్తారంగా పెరిగే అవకాశం ఉంది. వ్యవసాయం రాష్ట్ర హృదయం. అయితే పంటల ధరల్లో అనిశ్చితి రైతుని ఆర్థికంగా బలహీనపరుస్తోంది. దీనికి ప్రత్యామ్నాయం ఫుడ్-ప్రాసెసింగ్





పరిశ్రమల అభివృద్ధి. పంటకు విలువ జోడిస్తే రైతు ఆదాయం పెరుగుతుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వస్తుంది. తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తి, శాస్త్రీయ సాగు, మార్కెట్ లింకేజ్లు అందితే వ్యవసాయం మరింత లాభదాయక రంగంగా నిలవగలదు.ఇక కొత్త ప్రపంచం టెక్నాలజీది. విశాఖ, తిరుపతి, అనంతపురం వంటి నగరాల్లో ఐటి,ఎఐ, మెడికల్ టెక్, డేటా ప్రాసెసింగ్ రంగాల అభివృద్ధి యువతకు వేలాది ఉద్యోగాలు సృష్టించగలదు. యూనివర్సిటీలతో పరిశ్రమల అనుసం ధానం పెరిగితే ఆవిష్కరణలకు మరింత స్థలం లభిస్తుంది.సవాళ్లు ఉన్నాయనేది నిజం. కానీ అంతే స్పష్టంగా కనిపిస్తున్నాయి అవకాశాలు కూడా. ఆదాయ వనరుల విస్తరణ, పన్ను ఆకర్షణ, పరిశ్రమలకు నమ్మకం, రైతుకు భద్రత ఇవన్నీ సమాంతరంగా అమలు కావాలి. అభివృద్ధి పటంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ బలంగా నిలవడానికి ఇది కీలకమైన సమయం. నిర్ణయాలు ధైర్యంగా, దిశ స్థిరంగా ఉంటే – సవాళ్లను అవకాశాలుగా మార్చే శక్తి ఈ నేలకుంది.

# పదవ తరగతి విద్యార్థుల ఎస్ ఎస్ సి పరీక్షా ఫీజులన్నీ స్వయంగా భరిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

- ధర్మవరం విద్యార్థులకు సత్య కుమార్ యాదవ్ 'వేతన సేవ'.
- ప్రభుత్వ పాఠశాలలో 1800 మంది విద్యార్థులకు రూ. 2.34 లక్షల పరీక్షా ఫీజులు -మంత్రి వ్యక్తిగత వేతనంతో చెల్లింపు...

ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 1800 మంది 10వ తరగతి విద్యార్థుల ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షా ఫీజును పూర్తిగా తన వ్యక్తిగత నెలజీతం నుంచే భరించనున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. మొత్తం రూ. 2,34,000ను విద్యార్థుల పరీక్షా ఫీజుల కోసం సమర్పిస్తూ, విద్యా ప్రోత్సాహానికి ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారో మరోసారి ప్రజలకు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఐ.ఏ.ఎస్. కి అధికారిక లేఖను పంపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల వివరాలు,



పరీక్షా ఫీజులను జమ చేయాల్సిన ప్రభుత్వ బ్యాంకు ఖాతా సమాచారం, అలాగే తుది ధృవీకరించిన పరీక్షా ఫీజు మొత్తాన్ని వెంటనే అందించాలని లేఖలో కోరుతూ, ఎలాంటి ఆలస్యం లేకుండా విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేరేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. మంత్రి ఈ నిర్ణయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఉపశమనం కలిగించనుంది. చదువులో ఉన్నత లక్ష్యాలు సాధించాలనే విద్యార్థుల ఆశయాలకు ఇది మరింత బలాన్నిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణానికి అండగా నిలబడాలనే తపనతో సత్య కుమార్ యాదవ్ తీసుకున్న ఈ చర్య, ధర్మవరం నియోజకవర్గంలోని విద్యాభివృద్ధి, సామాజిక సేవ మరియు ప్రజాసంక్షేమ లక్ష్యాలకు మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది.

## రామాపురం మండలంలో బూత్ యూనిట్ అబ్జర్వర్‌గా మీనిగ వెంకటరమణ నియామకం

ప్రజా భూమి ఒంటిమిట్ట:
అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రామాపురం మండల పరిధిలో బూత్ యూనిట్ అబ్జర్వర్‌గా రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు, ఒంటిమిట్ట మండలం రాచకుడుపల్లి గ్రామానికి చెందిన మీనిగ వెంకటరమణను నియమిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హైకమాండ్ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నియామకాన్ని రాష్ట్ర ఐటీ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి మార్గదర్శకత్వంలో అమలు చేసినట్లు పార్టీ వర్గాలు



తెలిపాయి రామాపురం మండలంలోని కొన్ని ముఖ్యమైన బూత్‌లలో పార్టీ బలోపేతం, ఓటర్లకు అవగాహన పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరణ, అలాగే ప్రతి బూత్ వద్ద టిడిపి కార్యకర్తల శక్తిని మరింత దృఢంగా తయారు చేయడం వంటి బాధ్యతలను అబ్జర్వర్‌గా వెంకటరమణ నిర్వహించాల్సి ఉంటుందని రాష్ట్ర నాయకత్వం స్పష్టం చేసింది ఈ సందర్భంగా మీనిగా వెంకటరమణ మాట్లాడుతూ"పార్టీ హైకమాండ్ నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు. బూత్ అబ్జర్వర్‌గా రాష్ట్ర పార్టీ ఇచ్చిన అన్ని ఆదేశాలు, నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, రామాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ శక్తిని మరింత పెంచడానికి కృషి చేస్తాను. ప్రతి బూత్‌ను విజయం దిశగా నడిపించే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను" అని అన్నారు.ఈ నియామకంతో రామాపురం మండలంలో టిడిపి కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు తగిన విధంగా సమన్వయం చేసుకుని ప్రజలకు మరింత చేరువ కావడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

## మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుధం.ఎంపీపీ చల్లా గంగా దేవి -జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి

ప్రజాభూమి,వేముల మండలం ను ప్రతి ఒక్కరూ ఆదర్శ మండలం గా తీర్చి దిద్దటనికి సహకరించాలని ,ప్రజల ఆశయాల కు అనుగుణంగా పని చేద్దాం అని , మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి పేర్కొన్నారు.




గురువారం ఉదయం, మండలంలోని స్థానిక , ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగా దేవి అధ్యక్షతన,మండల సర్వసభ్య సమావేశం ను ఇంచార్జి ఎంపిడిఓ రంగయ్య అధ్వర్యంలో నిర్వహించారు, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ,మండల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతూ, మండలంలో అన్నీ పంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలని అలాగే , అదికారులు తప్పకుండా సమయ పాలన పాటించాలని తెలిపారు.ఎంపీపీ జడ్పీటీసీ నిధుల ద్వారా బోరుబావులు ద్వారా మంచి నీరు అందిస్తున్నామని, పలు గ్రామాలలో అండర్ డ్రైనేజీ పనులను ఎంపీ నిధులు జడ్పీటీసీ నిధులతో చేపట్టామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో విద్యుద్దీపాలు పై, పారిశుధ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు, అంతేకాకుండా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలన్నారు,గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని వైద్యాధికారులు తెలిపారు.మండలం లో ఏదైనా చిన్న చిన్న పెండింగ్ పనులు ఉంటే సర్పంచ్ నిధులు నుంచి పూర్తి చేయాలని లింక్ రోడ్లకు ఇరువైపుల కంపచెట్లను తొలగించాలని తెలిపారు,అలాగే మండలం లో ఎంపీపీ నిధుల ద్వారా విది దీపాలు మంజూరు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కోఆప్షన్ మెంబర్స్ అదికారులు ఉన్నారు.

## అట్లూరు మండలంలో ఫైలేరియా నిర్మూలన చర్యలు వేగవంతం - రాత్రివేళ రక్త నమూనాల సేకరణ

ప్రజాభూమి ఒంటిమిట్ట:
అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కె.హామీద్ బేగం మేడం ఆధ్వర్యంలో, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ.సుబ్బారాయుడు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి.మురళీకృష్ణ పర్యవేక్షణలో గురువారం రాత్రి ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కార్యకమాన్ని మండలంలో విస్తృతంగా నిర్వహించారు మండలంలోని ఫైలేరియా కేసులు




నమోదైన ఎస్.వెంకటపురం, కొండూరు ఎస్‌టి కాలనీ గ్రామాల్లో రాత్రి 7గంటల నుంచి నైట్ బ్లడ్ స్మియర్ కార్యక్రమం చేపట్టి మొత్తం 600 రక్త పూత నమూనాలను (ప్రతి గ్రామంలో 300 చొప్పున) సేకరించారు. ఈ రక్త నమూనాల ఆధారంగా గ్రామాల్లో ఫైలేరియా వ్యాప్తి స్థాయి, పాత కేసుల పురోగతి, కొత్త కేసుల గుర్తింపుపై తదుపరి చర్యలు చేపడతామని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.ఇందులో భాగంగా, గ్రామాల్లో ఉన్న పాత ఫైలేరియా బాధితులను సందర్శించి వారి ఆరోగ్య స్థితిని సమీక్షించడం జరిగింది.వారికి అవసరమైన సూచనలు, ఔషధాల వినియోగంపై వివరణ ఇవ్వడంతో పాటు, ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందం ప్రత్యేక శ్రద్ధ చూపింది.అదేవిధంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఫైలేరియా, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధుల లక్షణాలు, జాగ్రత్తలు, నివారణ చర్యలు గురించి ప్రజలకు సవివరంగా తెలియజేశారు. దోమల ఉత్పత్తిని తగ్గించే పద్ధతులు,శుభ్రత చర్యలు, రక్షణ మార్గాలు గురించి ప్రాక్టికల్ అవగాహన కల్పించారు కార్యక్రమంలో పాల్గొన్న వారు: మురళీకృష్ణ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్),ఇండ్ల సుబ్బారాయుడు (మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్),బి. సుబ్రహ్మణ్యం (సూపర్వైజర్),ఎస్‌కే. రజియా సుల్తానా (సూపర్వైజర్), పి. నాగేశ్వరరావు (హెల్త్ అసిస్టెంట్),సి. హెచ్.ఓ. డి. ప్రియాంక,ఆరోగ్య కార్యకర్తలు–ఎస్. వెంకటలక్ష్మమ్మ, కె. అరుణ, పి. విజయమ్మ, ఉ. శ్యామలాదేవి, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వ్యాధి నియంత్రణపై సరైన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు వంటి అంశాలు విజయవంతంగా సాగినట్లు ఆరోగ్య విభాగం పేర్కొంది.

## వైయస్ జగన్ మూడు రోజుల పర్యటన సూపర్ సక్సెస్

**జగన్ కు సెండాఫ్ పలికిన వైకాపా నాయకులు**
**గురువారం బెంగళూరుకు వెళ్లిన వైయస్ జగన్**

ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటన సూపర్ సక్సెస్ అయింద ని, మూడు రోజులపాటు జగన్ ప్రజలతో మమేక మై బిజీబిజీగా గడిపారు. జిల్లాల నుండి పలు నాయకులు ఆయనను కలసి వారి సమస్యలను ఆయనకు తెలియజేశారు. మొదటి రోజు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలను ఆయన



దృష్టికి ప్రజలు తీసుకువెళ్లారు. రెండవ రోజు బుధ వారం పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొని బిజెపిగా ప్రజలతో గడిపారు. మూడోరోజు గురువా రం ఆయన తిరుగు ప్రయాణంలో నాయకులు ప్రజలు ఆయనను కలిసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వారందరితో ఆయన మమేకమై వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతమైన నివాసము నుండి హెలిపాడ్ వరకు చేరుకొని నాయకులతో అక్కడ ఫోటోలు దిగారు. జగన్ హెలి ప్యాడ్ వద్దకు చేరుకున్న సమయంలో సాంకేతిక లోపంతో గంటన్నర పాటు లేటుగా వెళ్లాల్సిన పరిస్థితి ఆయనకు నెలకొంది. జగన్ అంటేనే జనం జగన్ వస్తేనే జనం ఈ మూడు రోజులు పాటు పులివెందులలో జగన్ బిజీ బిజీగా గడిపారు. మళ్లీ వచ్చేనెల 24వ తేదీ జగన్ పులివెందులకువచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి.

## రిషి విద్యాలయ పాఠశాలలో ఎంఐ చాంప్స్ ప్రతిభా పోటీ పరీక్ష

ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో ఎంఐ చాంప్స్ ప్రతిభా పోటీ పరీక్షలను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొనే వివిధ పోటీ పరీక్షలకు పునాది వేయడానికి ఈ



పరీక్షలు ఉపయోగపడేలా అధ్యాపకులు ముందస్తు శిక్షణ, ప్రాక్టీస్ సెషన్లు, ప్రశ్నాపత్రాల నమూనాలు అందించారు. డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పరీక్షలు విద్యార్థుల్లో పోటీ భావన, స్పష్టమైన ఆలోచన, సమయ నిర్వహణ వంటి కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయని తెలిపారు. పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరుణ్ స్వరూప విద్యార్థులు. ప్రశాంతంగా, నైపుణ్యంతో పరీక్ష రాయడానికి అవసరమైన వాతావరణాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి , సీఎిఓ రవీంద్ర, ఏఓ రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి తమ పూర్తి సహకారం అందించారు. కార్యక్రమం సజావుగా కొనసాగేలా ఏర్పాట్లు, సమన్వయం, పర్యవేక్షణ వంటి అన్ని బాధ్యతలను వారు పూర్ణ నిబద్ధతతో నిర్వహించారు. ఈ ప్రయత్నం ద్వారా విద్యార్థుల ప్రతిభ మరింత వెలుగు చూసేలా చేసినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది అందరికీ రిషి విద్యాలయ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించు కోవాలి

**- కరస్పాండెంట్ బిఎస్.రమణా రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె
విద్యార్థులు సేవా భావాన్ని పెంపోదించు కోవాలని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి అన్నారు. గురువారం బిఎస్ రమణా రెడ్డి జన్మదినం సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణానికి రూ. 25 వేలు నగదు విరాళం అందజే శారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త సేకరణ, పేద విద్యార్థులకు ఏపిఆర్జేసి పాలిసెట్ పరిక్షలకు ఉచిత శిక్షణ, కోవిడ్ వంటి విపత్తుల పరిస్థితుల్లో స్నేహిత అమృత హస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రాజు, తన టీం సభ్యులు విశేష సేవలు అందించేందుకు కృషి చేశారన్నారు. రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని ఉద్భోవించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి సతీమణి విజయ లక్ష్మి, మిత్రుడు గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
స్థానిక వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 7 వ తరగతి నుండి 10 తరగతి వరకు చదువుతున్న 300 మంది బాలికలకు మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ చిత్తా ప్రజ్వలా రెడ్డి, కశం







లక్ష్మి హెల్త్ ఎడ్యుకేషనల్ అవగాహన సదస్సు ఏర్పాటుచేసి బాలికలకు ఉచితంగా మెంస్ట్రుపీడియా కామిక్స్ బుక్స్ ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాలికల నెలసరి అన్నది ఒక బాలిక నుండి యువతిగా మారే దశలో ఏర్పాటు శారీరకమైన మార్పులని వీటి గురించి ఎవరు భయపడాల్సిన పనిలేదని అయితే శారీరిక పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాండురంగారెడ్డి, ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. మురళి, నవీన్, సాగర్ పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన

**ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ - చీఫ్ గంగన్న. సెక్రెటరీ పణీరావు**

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావుని మర్యాద పూర్వకంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రెటరీ ఫణి రావు, ఆర్గనైజర్ సెక్రెటరీ రాజు, ఆఫీస్ సెక్రటరీ జి శ్రీనివాసులు కలవడం జరిగినది పోరుమామిళ్లలో ట్రాఫిక్



సమస్యలు అసాంఘిక కార్యక్రమాలు సీఐ తో చర్చించడం జరిగినది. రోడ్డు ఇన్ కంప్లీట్ వల్ల ట్రాఫిక్ సమస్య పోరుమామిళ్లలో చాలా ఇబ్బందికరంగా ఉంటున్నది సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా షాప్ యజమానులతో తోపుడుబండ్ల వాళ్లతో స్కూల్ బస్సు యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా అందరూ సహకరించాలని సమస్యలను తలెత్తకుండా చూడాలని అందరికీ చెప్పి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. కాంట్రాక్ట్ వాళ్లను కూడా పిలిచి త్వరగా కంప్లీట్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు తల ఎత్తకుండా త్వరగా కంప్లీట్ చేయమని చెప్తానని ఆయన చెప్పడం జరిగినది.

## నేడు న్యాక్ లో జాబ్ మేళా

ప్రజాభూమి,పులివెందుల
నేడు న్యాక్ బిల్డింగ్ లో యువతీ,యువకులకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి విజయ్ వినీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్



ఆధ్వర్యంలో 18 సం. నుండి 40 సం నిరుద్యోగ యువతీ, యువ కులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాకు 10 కంపెనీల ప్రతినిధులు వస్తున్నా రని, కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్ దివాకర్ 9640015507 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ గురుమూర్తి





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల.గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం.28 వద్ద అండర్‌పాస్ మూసి వేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతుల పై ఎంపీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తాగు నీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు – తిరుపతి ప్యాసింజర్, గూడూరు – తిరుపతి ప్యాసింజర్, చెన్నై – రేణిగుంట – నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట – గూడూరు, గూడూరు – రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# కుశాల్ జువెలరీస్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిధిగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల.గురవయ్య**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో గొప్ప కుశాల్ జువెలరీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో కుషాల్ జువెలరీ వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న తరుణంలో మిత్రుడు జ్ఞానాంబ మధు రెడ్డి, వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ప్రజలకు నాణ్యమైన ఆభరణాలు, వస్తువులు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. వీరి వ్యాపార అభివృద్ధికి పట్టణ ప్రజల తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పానగల్.మురళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, సహాయ కార్యదర్శి ముని చందు, తదితరులు పాల్గొన్నారు...

# చక్రధారి అపార్ట్మెంట్ భూమి పూజ

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి రూరల్



తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట విద్యానగర్ లో తిరుపతి కూటమి ప్రభుత్వ కార్పొరేటర్ నరసింహాచారిచే నూతనంగా నిర్మించబడుతున్న చక్రధారి అపార్ట్మెంట్ భూమి పూజ కార్యక్రమంలో



తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి కార్పొరేటర్ నరసింహాచారి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నిర్వాహకుడు నరసింహాచారి నూతన వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకర్షించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు...

# శ్రీసౌమ్యనాధ ప్రీమియం బైక్ కేర్ ప్రారంభోత్సవం

## -తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్



తిరుపతి, తిరుమల బైపాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసౌమ్యనాధ ప్రీమియం బైక్ కేర్ కేంద్రాన్ని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ఘనంగా ప్రారంభించారు. ఆధునిక సదుపాయాలతో ప్రీమియం క్వాలిటీ అల్ట్రా వన్ ప్లస్ ల్యూబ్రికెంట్స్ అందించే ఈ బైక్ కేర్ సర్వీస్ సెంటర్ ద్వారా నగర యువతకు మెరుగైన సేవలు అందుతాయని తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి అభినందించారు. స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ..ఇలాంటి నూతన సర్వీస్ యూనిట్లు తిరుపతి నగర అభివృద్ధికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైక్ కేర్ నిర్వహకులు, స్థానికులు పాల్గొన్నారు...

# కొంగారెడ్డి పల్లిలో రోడ్డు విస్తరణ

ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు రూరల్



చిత్తూరు జిల్లా చిత్తూరు రూరల్ పరిధిలోని కొంగారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగం గా డీసీసీబీ బ్యాంకు నూతన ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, డీసీసీబీ చైర్మన్ అమాస.రాజశేఖరరెడ్డి భూమి పూజ చేశారు. రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల కోసం ప్రస్తుతం ఉన్న కాంపౌండ్ వాల్ ను తొలగించి లోపల వైపుగా లో నూతన కాంపౌండ్ వాల్ నిర్మించనున్నారు. రహదారి విస్తరణ పనులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన డీసీసీబీ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి.హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా పరిశీలకులు సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు

**మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ - ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్



మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల.ప్రవీణ్ లు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు...

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ కి పూర్తి మద్దతు ఇస్తున్నాం

## -శ్రీకాళహస్తి కమిషనర్ భవాని ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మరియు ప్రగతి సంస్థ కలిసి బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కె.వి.బి.పురం మండలాల్లో 50 గ్రామాలలో గ్రామస్థులు, కుల పెద్దలు, మత పెద్దలు, ప్రభుత్వ అధికారులు, టీచర్లు, పిల్లలు మొదలగున వారు సుమారు 5,000 మంది చేతులు జోడించి తిరుపతి జిల్లా బాల్ వివాహ్ ముక్త్ భారత్‌కు స్వాగతం పలికేందుకు ర్యాలీలు మరియు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ..ఈ 100 రోజుల కార్యాచరణ దేశ భవిష్యత్తును మార్చే శక్తి కలిగి ఉంది. ప్రభుత్వం, చట్ట అమలు సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సమాజం ఒక శక్తివంతమైన కూటమిలా పని చేస్తున్నారు. ఈ సమిష్టి సంకల్పంతో తిరుపతి జిల్లా ఒక సంవత్సరంలోనే బాల్య వివాహ రహిత జిల్లాగా మారుతుందని మాకు పూర్తి నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు ఉద్దేశించి ముఖ్య అధితిగా విచ్చేసిన శ్రీకాళహస్తి పట్టణ కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ.. చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా చైల్డ్ వంద రోజుల క్యాంపైని ఉద్దేశించి బాల్య వివాహాల వలన ఆడ పిల్లలకు జరిగేటువంటి నష్టాలను గురించి వివరిస్తూ..రాజా రామ్మోహన్ రాయ్ మరియు కందుకూరి వీరేశలింగం మొదలైన సంఘసంస్కర్తలు బాల్య వివాహాల గురించి చేసిన పోరాటాలను గుర్తు చేశారు. బాల్య వివాహాలను నివారించడానికి కృషి చేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు, బాల్య వివాహాలను ఆ










పడానికి కావలసినటువంటి ఎటువంటి సహకారమైనా వారు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రగతి సంస్థ జిల్లా సమన్వయకర్త ఎం.రాజా రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బాల్య వివాహ నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 100 రోజుల ధృడ కార్యాచరణ ప్రణాళికకు తోడుగా, ప్రగతి సంస్థ బాల్య వివాహ నివారించడానికి పని చేస్తుంది అని అన్నారు. బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం అమలు ప్రారంభమై ఏడాది పూర్తి అయిన సందర్భంలో ప్రగతి సంస్థ జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలు, గ్రామాలు మరియు కమ్యూనిటీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. బాల్య వివాహ నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ..బాల్య వివాహంలో పాలుపంచుకునే కేటరర్లు, టెంట్ హౌసులు, ధర్మ గురువులు వంటి వారందరికీ శిక్షలు ఉండనున్నాయని వివరించారు. బాల్య వివాహాలకు సంబంధించి పోస్టర్ని ఆవిష్కరించి, కొవ్వొత్తులతో ప్రదర్శనతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలయ్య, భారతి, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, చందమామల కోటయ్య, ఐసిడిఎస్ సూపెర్వైసోర్స్, సూపర్ డిడి మొదలగున వారు బాల్య వివాహాల గురించి వివరిస్తూ వారి యొక్క అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఐసిడిఎస్ శాంతి దుర్గ, ప్రగతి తిరుపతి జిల్లా కో – ఆర్డినేటర్ రాజా రెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మోహన్ బాబు, లత, అంగన్వాడి సూపర్వైజర్స్, అంగన్వాడి వర్కర్స్, మహిళా పోలీసులు, సెక్రటరీలు మరియు తదితరులు పాల్గొన్నసారు...

# మామండూరు పరిధిలో 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం- ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు-అర్ఎస్ఏఎస్టీఎఫ్

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట




తిరుపతి జిల్లా మామండూరు పరిధిలో 20 ఎర్రచం దనం దుంగలను స్వాధీనం చేసుకుని ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె.అల్లీ భాషా టీమ్ స్థానిక ఎఫ్బీఓ జాన్ శామ్యూల్ తో కలసి బుధవారం రేణిగుంట మండలం మామండూరు నుంచి కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారు జామున కాకిరేవుల పెంట వద్ద ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వారు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు. వారిని మామండూరు స్థానికులుగా గుర్తించారు. వారిని విచారించి పరిసరాల్లో పరిశీలించగా ఆ ప్రాంతంలో దాచి ఉన్న 20 ఎర్రచందనం దుంగలు కనుగొన్నారు. అరెస్టయిన వారితో పాటు ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ వీరిని విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు...

# శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**శెట్టిపల్లి లే అవుట్ లబ్ధిదారులకు ప్లాట్ల కేటాయింపు, పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్




తిరుపతి జిల్లా తిరుపతి కలెక్టరేట్ లోని గురువారం మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనుల పై జిల్లా కలెక్టర్, ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య,




తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబందిత అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్.డి.ఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, తుడా ఇ.రవీంద్రనాథ్, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు...

# వైసీపీ మండల అధ్యక్షుడి తల్లిదండ్రులపై దుండగులు దాడి

**దాడిలో మృతి చెందిన తల్లి జయమ్మ**

**తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరిన తండ్రి మహదేవరెడ్డి**

**చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డినీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో దారుణం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి తల్లిదండ్రుల పై గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వారి తల్లి జయమ్మ మృతి చెందగా, తం



డ్రి మహాదేవ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మహాదేవ రెడ్డి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హుటా హుటిన గ్రామానికి చేరుకున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం, ఆయన తన సోదరుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ దారుణమైన హత్యకు కారకులైన వారిని పోలీసులు వెంటనే గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు బ్రి.సుదర్శన్ రెడ్డి, గంగిరెడ్డి, రవీంద్రారెడ్డి, సురేష్, శేఖర్ రెడ్డి, నాధముని, శివ రెడ్డి, ముద్ధమూడి.రవి, ఆర్కాడు ముత్తు, సుమన్, దిలీప్, మున్నా రాయల్, బుల్లెట్ జై శ్యామ్ తదితరులు పాల్గొన్నారు...

# డ్రగ్స్ వాడకం – దుష్ప్రబావంపై విద్యుర్థులకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నశ ముక్త్ భారత్ అభియాన్ నగరి డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఆర్డీఓ అనుపమ, డిఎస్పి మహ్మద్ అజిజ్ లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రబావంపై విద్యుర్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే ఇతరులకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలన్నారు.డ్రగ్స్ కు అలవాటుపడితే జీవితం నాశనం అవుతుందని, విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుందని, ఉపాధి అవకాశం కోల్పోతారని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు కళాశాలలో ఈగల్ క్లబ్ ఏర్పాటుచేసి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రబాలు గురించి అవగాహన కల్పిస్తూ వున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి. రామాంజులు, ఈగల్ క్లబ్, అకాడమీక్ కో ఆర్డినేటర్ స్వాతి తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# పచ్చి రొట్టె పంటలతో భూసారాన్ని పెంచుకోండి

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని అంజి మేడు, పాత వీరాపురం మరియు ఇసుక తాగేలి, గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని జిల్లా ఏరువాక కేంద్రం, చిత్తూరు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు కో – ఆర్డినేటర్ డా.ఎ. రామకృష్ణా రావు, మండల వ్యవసాయ అధికారి, ఏర్పేడు, బి.సాగరిక, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు, ఏర్పేడు, కె.మహేష్ రెడ్డి మరియు రైతు సేవా కేంద్రం వి.ఎ.ఎ.మహేష్ సంయుక్తంగా కలిసి నిర్వహించడం జరిగినది. ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.రామకృష్ణా రావు మాట్లాడుతూ..రైతులు ఏర్పేడు మండలంలో



వరి ప్రధాన పంటగా సాగు చేస్తున్నారని వరి పంటకు యూరియాను ఎకరాకు 300 కేజీలు వేస్తున్నారని దీని వల్ల పురుగులు మరియు తెగుళ్ళు ఎక్కువగా ఆశించే నష్టం కలిగజేస్తుందని రైతులకు తెలియజేశారు. వరి పంటకు యూరియాను 100 కేజీలు మూడు దఫాలుగా వేసుకోవాలని రైతులకు సూచించారు. పచ్చి రొట్టె పంటలు జనుము, జీలుగ, పిల్లి పెసర, అలసంద, వంటి పంటలను పంటల సాగుకు ముందు వేసుకొని 30 రోజులు తర్వాత భూమిలో కలియ దున్ని కొని పంటలను సాగు చేసుకున్నట్లయితే భూములు అన్ని కూడా సారవంతంగా అవడమే కాకుండా దిగుబడులను పెంచుకోవచ్చని రైతులకు తెలియజేశారు. వరి పొలాలలో పచ్చిరొట్టి పంట జీలుగ వేసుకొని 30 రోజుల తర్వాత రోటవేటర్ తో దున్నుకునట్లయితే చౌడును బాగా తగ్గిస్తుందని రైతులకు తెలియజేశారు. యూరియా వాడకం తగ్గించుకుని ప్రత్యామ్నాయంగా నానో యూరియా మరియు నానో డి.ఏ.పి వరి పంటలో వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. రైతులు రసాయనకు ఎరువులు విచక్షణ రహితంగా పంటలకు వేయడం వల్ల సారవంతంగా ఉన్న భూములు అన్ని కూడా నిసారమైపోతున్నాయని రైతులకు తెలియజేశారు. కావున రైతులు రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు అజో స్పైరిలం అజటో బాక్టర్, రైజోబియం, పి.ఎస్.బి, కె.ఎస్.బి పొలాలలో వేసుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి బి.సాగరిక మాట్లాడుతూ..వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్నటువంటి పథకాల గురించి రైతులకు వివరించడం జరిగినది. రైతన్న మీ కోసం కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రైతులను కోరారు. అన్నదాత సుఖీభవ డబ్బులు జమ కాని వారు మరల తమ పేర్లను నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల వ్యవసాయ అధికారి బి.సాగరిక, చిత్తూరు జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు కో – ఆర్డినేటర్ డా.ఏ.రామకృష్ణా రావు రైతులు పాల్గొన్నారు...

# జండర్ ప్రచారంతో లింగ వివక్షత రూపు మాపాలి



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో జరిగిన ప్రతి మహిళా చైతన్యం మార్పు కోసం ముందడుగుతో మహిళా ఉద్యమంగా లింగ వివక్షతను రూపుమాపాలని ఏ.పి.ఎమ్ ఎస్.ఆది నారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎన్.ఆర్.ఎల్.ఎం.నయీ చేతన 4.ఓ జండర్ అదారిత వివక్షతకు వ్యతిరేకంగా నవంబర్ 25వ తేది నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు జండర్ జాతీయ ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం థీమ్ వారీగా మొదటి వారం రోజులు ఆమె పని చేయడం ద్వారా భారత దేశం అభివృద్ధి చెందుతుంది. రెండవ వారం అవకాశాలు సమానత్వానికి మార్గాలు సృష్టిస్తాయి. స్త్రీలకు స్వేచ్ఛ లభిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది. మూడవ వారం భద్రమైన మార్గాలు అభివృద్ధికి శోపానాలు. నాలుగో వారం ఇంటి పని అందరి పని మరియు పని పెంచుకుందాం అభివృద్ధి సాధిద్దాం అనే అంశాల పై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జండర్ అసమానతలు, సమస్యలు ఎదుర్కొనే విదంగా మహిళలను చైతన్య పరిచేందుకు నిర్మాణాత్మక వ్యూహాలను సంఘం, గ్రామ సంఘం, మండల మహిళా సమాఖ్యలలో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. బాల్య వివాహాలు నిర్మూ లన, పౌష్టిక ఆహారం ఆవశ్యకత తెలియజేసారు. ఎం.ఎస్ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం, సి.సి అన్ని గ్రామ సంఘల అధ్యక్షులు పాల్గొన్నారు...

# రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తోడుంటుంది

## రైతు బలపడితేనే దేశం బలపడుతుంది -పి.ఏ.సి.ఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్

## రైతులతో మాట్లాడి యూరియా పంపిణీని పరిశీలించిన డీవీఎంసీ మెంబెర్ గుత్తి.త్యాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం రైతు భరోసా కేంద్రంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ మాట్లాడుతూ.. రైతు ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఎరువులు, ముఖ్యంగా యూరియా, పంటల పెరుగుదలకు కీలక పాత్ర పోషిస్తాయి. రైతులు అవసరమైన సమయానికి యూరియా అందుకోవడం అంటే పంటల అభివృద్ధికి ఉత్పత్తి పెరుగుదలకు ఒక పెద్ద అడుగు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున యూరియా పంపిణీ జరగడం రైతులలో ఆనందాన్ని కలిగించింది. యూరియా అందుకున్న రైతులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, రైతులకు సమయానుకూల సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్న ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా మరొకసారి రైతుల పక్షాన నిలిచింది. రైతుల అవసరాలు, సమస్యలను తెలుసుకుని పారదర్శకంగా యూరియా పంపిణీ జరిగేలా కడూరు పి.ఏ.సి.ఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. రైతు సమస్యలను దగ్గరగా గమనించి వాటి పరిష్కారం పై దృష్టి సారించడం ఆయన సేవా భావాన్ని ప్రతిబింబిస్తోంది. డీవీఎంసీ మెంబెర్ గుత్తి.త్యాగరాజు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతు ధైర్యంగా నిలబడితేనే గ్రామం ఎదుగుతుందని వ్యవసాయం బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా వ్యవసాయ వృద్ధికి బాటలు వేస్తుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతుల చేతికి శక్తినిస్తాయి, పంటలకు ఊపునిస్తాయి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయి. భవిష్యత్తులో కూడా ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి తొడ్పడాలని రైతులు ఆకాంక్షించారు...

## ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలను ఇవ్వాలి

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



ప్రతి వ్యక్తికి సమాన ఉపాధి మార్గాలను కల్పించాలని ఏపి ఎమ్ టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు.ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం మహిళా శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ సమావేశంలో ఏ పిఎం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేతన 4.ఓ జండర్ అదారిత వివక్షత కు వ్యతిరేకం మూడవ రోజు గ్రామాలలో ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలను ఇచ్చే ఉపాధి మార్గాలు ( స్త్రీలు కూడా సాంకేతిక, వ్యవసాయ, వ్యాపార రంగాల్లో పాల్గొనడం)గుర్తించటం మరియు వారి ఆర్థికబివృద్ధికి ఉన్న అడ్డంకులు వాటిని అధిగమించటంతో పాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు ,బ్యాంకింగ్ సేవలు, మార్కెటింగ్ సౌకర్యాలు గురించి స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించటం జరిగింది. ఎంపిడిఓ కార్యాలయం నుండి సముదాయం బైపాస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టి నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ అరుణ, సి సి నాగేంద్రరావు, అరుణ్ కుమార్, నిమ్మి, రాజేశ్వరి, అకౌంటెంట్ మల్లిక, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, విఓఏ లు, లీడర్లు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి
నారాయణవనం



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని భీముని చెరువు రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకురాలు దివ్య కోరారు. గురువారం సముదాయం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతులతో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన ఐదు విధివిధానాలైనా నీటి భద్రత డిమాండ్, ఆధారిత పంటల సాగు, అగ్రిటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్, తదితర వాటికి సంబంధించి ప్రభుత్వం అందించే పెట్టుబడి సహాయం తదితర అంశాలను వివరించారు. చిరుధాన్యాలు సాగు రైతులు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.బి.కే.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజా మృతికి సంతాపం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం ఎన్.బి.కే.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకులుగా సుదీర్ఘకాలం పని చేసే సూళ్లూరుపేట ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న డాక్టర్ రాజా అకాల మృతికి ఎన్.బి.కె.ఆర్ విద్యా సంస్థల చైర్మన్ కరస్పాండెంట్ నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి అధ్యాపక అధ్యాపకర బృందం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..భౌతిక శాస్త్రంలో సుదీర్ఘకాలం పని చేసిన డాక్టర్.రాజా ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్ కి నాక్ ఏ గ్రేడ్ తీసుకురావడంలో విశేష కృషి చేశారన్నారు. రాజా పర్యవేక్షణలో చాలా మంది అధ్యాపకులు డాక్టర్ రేట్లు అందుకోవడం జరిగింది అన్నారు. ఆయన అకాల మరణం విద్యార్థి లోకానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు...

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ప్రజాదర్బార్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు వాటి పరిష్కారానికై శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేయబడింది. 28-11-2025, ఉదయం 9:30 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయితీ రాజ్ గెస్ట్ హౌస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్న ట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపడం లక్ష్యంగా ఈ దర్బార్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బొజ్జల. వెంకట సుదీర్ రెడ్డి వెల్లడించారు. ప్రజల వద్దకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చేరే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోందని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి బొజ్జల సుధీర్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమం స్థానికంగా ప్రజల దగ్గర నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు...

# గుడ్లూరు నరేంద్ర నాయుడు ఆకస్మిక మృతి

ప్రజాభూమి ప్రతినిధి
– శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరు గ్రామానికి చెందిన గుడ్లూరు.నరేంద్ర నాయుడు ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసిన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు.ఆకర్ష్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేతల తోడుగా ఉంటుందని ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, పుల్లయ్య, ప్రకాష్ చౌదరి, చోడవరం శివ, రామారావు, సుబ్బారావు, రామ్మూర్తి, ముద్దుమూడి.రవి, రాజీవ్ గాంధీ, బాబి, సుధాకర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు...

## రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి – నగరి

నగరి పిసిఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్ పాల్ వెంకటా చలపతి మాట్లాడుతూ విద్యార్థులకు ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉంటే ఎయిడ్స్ నిర్మూలించవచ్చువన్నారు.అలాగే ఈ వ్యాధిపై విద్యార్థులు అవగాహన కలిగిఉంటే సమాజాన్ని ఎయిడ్స్ బారిన పడకుండా కాపాడవకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ హరిబాబు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్టెప్స్ సంస్థ సభ్యులు కలైవాణి, సుమ,ఇందుమతి, గుణసుందరి,తదితరులు పాల్గొన్నారు.

## జామియా మజీద్ ఆర్డర్ తీసుకున్నాం

### -మజీద్

### - కమిటీ సభ్యులు



ప్రజాభూమి – ప్రతినిధి నగరి

ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా జాతీయ మాజిద్ కు కమిటీ ఆర్డర్ తీసుకోవడం జరిగిందని సి. మజీద్, కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ మజీద్ కు కమిటీ లేకుండా చాలా కాలంగా ఉందన్నారు. అయితే తాము పది మంది ఒక కమిటీగా ఏర్పడి జిల్లా కలెక్టర్ ను కలిసి మజీద్ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. దీంతో జూలై 23 వ తేదీ తమకు వక్ఫ్ బోర్డు నుంచి సమాచారం వచ్చిందన్నారు.అయితే కొన్ని అనివార్యకారణాల వల్ల మజీద్ కొత్త కమిటీ బాధ్యతకు తీసుకోలేకపోయామన్నారు. సిఐ అందుబాటులో ఉన్నప్పటికీ ఆర్డిఓ అందుబాటులో లేకపోవడంతో ఈ కార్యక్రమంను వాయిదా వేయడం జరిగిందన్నారు. మాజిద్ కమిటీ ఎప్పుడు బాధ్యతకు తీసుకుంటుందనేది త్వరలో వెల్లడిస్తామన్నారు. ఈ సమావేశంలో మహ్మద్ ఇలియాజ్, కమిటీ సభ్యులు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దళిత ఉద్యమ నేత ఆర్.వి రమణయ్య ప్రధమ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల్లో అంబేద్కర్ సిద్ధాంతాలను అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి దళితల పక్షాన నిలబడి బహుజన నాయకుడు ఆర్.వి రమణయ్య ప్రధమ వర్ధంతిని ఈ నెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆర్.వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్, ఎంబేటీ.వెంకట కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏంబేటి.వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ..ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్యంగా గూడూరు నియోజకవర్గం తీరప్రాంత గ్రామాల్లో తొలిదశ దళిత ఉద్యమానికి తన దేహాన్ని దన్నుగా నిలిపి మట్టి మనుషుల పాలిట నిలువెత్తు ధైర్యం ఆర్.వీ రమణయ్య అని ఆయన బహుజనుల మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆర్.వి దళిత ఉద్యమ శిఖరం అని ఆయన ఉద్యమాలు, పోరాటాలకు ప్రతిరూపం అని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ఏడిపిఎస్, ఏఎస్పీఎస్, బ్రాస్లలో పని చేసి పదవీ విరమణ అనంతరం బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన సమితిని స్థాపించి రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరిస్తూ.. తమిళనాడుకు చెందిన రాజకీయ పార్టీ విముక్తి చిరుతల్ కక్షి వీసీకేలో చేరి గూడూరు నియోజకవర్గం ఇంచార్జిగా పని చేస్తూ అర్ధాంతరంగా దివికేగారని అన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను ఆర్.వి ఆశయాలను సమాజంలో బతికించాలనే ఉద్దేశంతో ఆర్.వి ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఈ నెల 29వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన మొదటి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సహచరులు, అనుచరులు, అభిమానులు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు...

## రైతుల సమక్షంలో ఎమ్మెల్యే రచ్చబండ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం సీతారాం పేట గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు



బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి, ప్రజలు, రైతుల సమక్షంలో రచ్చ బండ నిర్వహించి రైతులకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల. వెంకట సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పేరం.నాగరాజు నాయుడు, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# మెగా పిటిఎం 3.0 ను ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎం 3.0 కార్యక్రమం డిసెంబర్ 5వ తేదీన తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒకేసారి ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన మెగా పిటిఎం 1.0 మరియు 2.0 కార్యక్రమాలు తిరుపతి జిల్లాలో అత్యంత విజయవంతంగా ముగిశాయని తెలిపారు. అదే ఉత్సాహం, బాధ్యతతో రేపు జరిగే మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి అన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ముందుగానే కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా/మండల అధికారులు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ముఖ్యంగా తండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, సమాజ సేవకులు అందరూ విస్తృతంగా హాజరై పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు పై చర్చించాలని



సూచించారు. కార్యక్రమంలోని ముఖ్యాంశాలు తండ్రులకు ప్రత్యేక కార్యక్రమం: తండ్రుల పాల్గొనకను పెంపొందించడానికి ప్రత్యేక ఇంటరాక్టివ్ కార్యక్రమాలు. తల్లులకు రంగోలి పోటీలు: మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సృజనాత్మక పోటీలు. హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల అందజేత: విద్యార్థి యొక్క అకడమిక్ ప్రగతి ప్రవర్తన, హాజరు, నైపుణ్యాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక బాధ్యతా కార్యక్రమాలు వంటి అంశాలన్నింటిని ఆవరించే సమగ్ర ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు అందజేస్తారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి: ఉపాధ్యాయులు ప్రతి తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి, విద్యార్థి ఏ సబ్జెక్ట్‌లో వెనుకబడి ఉన్నాడో వివరించి, తగిన సూచనలు అందిస్తారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల సన్మానం: పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం. సాంస్కృతిక కార్యక్రమాలు: విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించే కళాప్రదర్శనలు. సామూహిక భోజనం: సభ అనంతరం సామూహిక భోజనంతో కార్యక్రమం ముగింపు. తిరుపతి జిల్లా ప్రత్యేక ఏర్పాట్లు ప్రతి పాఠశాలలో హాజరు రిజిస్టర్, సలహా పత్రాలు, ప్రముఖ అతిథుల నమోదు పుస్తకం సిద్ధం. తల్లిదండ్రుల చేరువకై వాట్సాప్ సందేశాలు, పేరెంట్ ఇంటిమేషన్ స్లిప్స్, మైక్ ప్రకటనలు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీటి ఏర్పాట్లు, వేడి నీటి సౌకర్యాలు. ప్రత్యేకంగా విద్యార్థుల ప్రాజెక్టులు, టాలెంట్ ఎగ్జిబిషన్ల ప్రదర్శన.తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి విషయంలో సూచనలు ఇవ్వడానికి ఫీడ్‌బ్యాక్ ఫార్మ్ ఏర్పాటు. మెగా పిటిఎం 3.0 విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రతి ఒక్కరూ మమేకమై ఈ కార్యక్రమాన్ని విశేష విజయవంతం చేయాలి. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయబడతాయని తెలిపారు.

# ఓటర్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

### –జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్: విజయవాడ సచివాలయంలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 కోసం సన్నాహక కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ సమీక్షించగా తిరుపతి జిల్లా






కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా ఎన్ వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ కు వివరిస్తూ జిల్లాలో చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ కు సంబంధించి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓలను నియమించడానికి ప్రతిపాదనలు వెంటనే పంపిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అందరూ బిఎల్ఓలకు ఐడి కార్డు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెండింగ్ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని అన్నారు.

# విజేతలకు బహుమతులు

ప్రజాభూమి ప్రతినిధి - నగరి మున్సిపల్ పరిధి నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఎగ్జిబిట్స్‌లో ఉత్తమమైన వాటికి హెచ్‌జి ఫౌండేషన్ వారు గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు




ఉమా శంకర్ మాట్లాడుతూ పిల్లల్లో ఎంతో మేధోసంపత్తి దాగి ఉందని పిల్లలలోని సృజనాత్మకతను వెలికితీయడమే ఉపాధ్యాయుని బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు పద్మజ, బాబు, అనిత, బాబు, మురళి, ముని కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్షా సమావేశం.

### - ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

ప్రజాభూమి ప్రతినిధి– తిరుపతి కలెక్టరేట్: ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్.టి.జి.ఎస్, స్వామిత్వ, సంక్షేమ శాఖ హాస్టళ్లు రెసిడెన్షియల్ స్కూళ్ల పై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర




ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ రెడ్డి, గురుకుల పాఠశాలల సమన్వయకర్త పద్మజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిమూలం భూమి పూజ

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని ద్వారకా నగర్ వద్ద ఉన్న అరుణానదిపై వంతెన నిర్మాణం చేపట్టుటకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఉదయం భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్ సురేష్ రెడ్డి, కిషోర్ లు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. 8 కోట్లు అంచనా వ్యయం తో ఈ వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే పిచ్చటూరు మండలం లోని పలు గ్రామాల ప్రజలు నాగలాపురం రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఆరని ఆరనియార్ ప్రాజెక్టు నుండి నీటి



ప్రవాహం వచ్చినప్పుడల్లా ద్వారకా నగర్ రోడ్డుకు గండిపడి పిచ్చాటూరు నాగలాపురం మండలాల మధ్య రాకపోకలు ఆగిపోయేవి. దీంతో ప్రజలు, చెరకు రైతులు చాలా ఇబ్బంది పడేవారని ఎమ్మెల్యే తెలిపారు. ద్వారకా నగర్ వద్ద వంతెన నిర్మాణానికి ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయని ఎమ్మెల్యే అన్నారు. డిసెంబర్ నెల మొదటివారంలో కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు మండలాల ప్రజల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి నిధులు మంజూరు చేయించారని ఆయనకు రెండు మండలాల ప్రజలు రుణపడి ఉన్నారని తెలిపారు. ఎదురు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి కి ప్రజల తరఫున తాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సురేష్ రెడ్డి, కిషోర్, ట్రాన్స్కో ఏడి రమేష్ చంద్ర, ఇరిగేషన్ డిఇ, మాజీ ఎంపీపీ మురళి, ఎస్ఎం సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులకు సంబందించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే ప్రారంభం కాని వసతి గృహాల పనులను త్వరితగతిన ప్రారంబించాలని మిగిలిన వసతి గృహాల పనుల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు నిర్దేశించిన గడువులోపు పంపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాల అబివృద్దికి ప్రత్యేక దృష్టి సారించిందని, కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన అన్ని మరమ్మత్తుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు మరమ్మత్తులను గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలనీ శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ( డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, మన జిల్లాలో అన్ని వసతి గృహాల్లోని, అవసరమైన మరమ్మత్తులు మరుగుదొడ్ల రిపేర్లు , అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి మరమ్మత్తులు పనులను నాణ్యతగా ఎలాంటి





లోపాలు లేకుండా పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం మెటీరి యల్ వాడరాదని సంబంధిత అధికారులను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సదరు మరమ్మత్తుల పనులను పురోగతిని, నాణ్యతను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని అన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి సంబందిత బిల్లులను ట్రెజరీలకు సమర్పించాలన్నారు. అలాగే కొన్ని బిల్లులను సి.ఎస్.ఆర్ మరియు డి.ఎం.ఎఫ్ ల ద్వారా మంజూరు చేస్తామన్నారు. అలాగే ఇంకా పనులు ప్రారంభం కానీ వాటికీ త్వరగా టెండర్ల ద్వారా పిలిచి సంబంధిత పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

తిరుపతి జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ.ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ (ఆర్ వై ఎస్ ఎస్,) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ గురువారం తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలం నారవారిపల్లె క్లస్టర్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం" ద్వారా అమలు జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ నమూనా క్షేత్రాలను పరిశీలించారు.నారవారిపల్లె





క్లస్టర్‌లోని పలు గ్రామాల్లో సాగు జరుగుతున్న ఏటీఎం, ఏ-గ్రేడ్, పీఎండీఎస్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ నమూనా పంటలను పరిశీలిస్తూ, రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగుచేస్తున్న పంటల పెట్టుబడి వ్యయం, దిగుబడి, ఆదాయం వివరాలు, అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రతి రైతును భాగస్వామ్యం చేయాలని, ఈ విధానం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొన్నారు.ప్రకృతి వ్యవసాయం వలన వాతావరణ మార్పులకు తట్టుకునే శక్తి పెరగడంతో పాటు, రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా సాగు వ్యయం తగ్గి, ఆదాయం పెరుగుతుందని, నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీపీఎం షణ్ముఖం, అదనపు డీపీఎం ప్రతాప్ రెడ్డి, జిల్లా యాంకర్ రవిచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పల్లి కొండేశ్వరాలయంలో మహాశివరాత్రికి ముహూర్తం ఖరారు

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి లో వెలసిన సుప్రసిద్ధ శ్రీ సర్వమంగళ సమేత స్వామి ఆలయంలో 2026 ఫిబ్రవరి నెలలో మహాశివరాత్రి మహోత్సవాలు జరపడానికి ఆలయ పాలకమండలి ఈరోజు సమావేశంలో తీర్మానించింది. ఈ మేరకు ఆలయంలో ప్రధాన అర్చకులు కార్తికేసన్ మహాశివరాత్రి ముహూర్త పత్రికను రాసి స్వామివారి సన్నిధిలో ఉంచి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి మహోత్స



వాలను గొప్పగా జరపాలని సాధారణ భక్తులకు సైతం భగవంతుని దర్శనం కలిగే విధంగా ఏర్పాటు చేస్తామని ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లతా అన్నారు. మహాశివరాత్రి విజయవంతానికి బోర్డు సభ్యులు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా శివరాత్రి లోపు మాడవీధులు అభివృద్ధి చేసేందుకు వీధులను పరిశీలించారు. వీధుల విస్తరణకు కావలసిన ఏర్పాట్లను త్వరగా చేపట్టాలని బోర్డు సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు శ్రీనివాసులు నాయుడు, నెల్సన్ మండేలా, కృష్ణయ్య యాదవ్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# 15.20 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు మంజూరు

## -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



జిల్లాలో తిరుపతి, గూడూరు డివిజన్ పరిధిలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.15.20 కోట్లతో 39.487 కి.మీ ల రహదారి అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులు, భవనములుశాఖ పరిధిలో జిల్లాలో చేపట్టనున్న రహదారుల పనులను కలెక్టర్ వివరిస్తూ గూడూరు డివిజను పరిధిలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.2 కోట్లతో ఈదులపల్లి - వీరంపల్లి కి.మీ.0/0 నుండి 4/8 వరకు, రూ.30 లక్షలతో గూడూరు -తురిమెల్ల రోడ్డు కి.మీ. 12/960 నుండి 13/447 రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. దీనితో పాటు తిరుపతి డివిజన్ పరిధిలో రూ.11 కోట్ల వ్యయంతో నాగలాపురం - చిన్నపాండూరు రోడ్డు కి.మీ.0/0 నుండి 19/0 వరకు, రూ.75 లక్షలతో సూళ్ళూరుపేట - సంతవేలూరు రోడ్డు కి.మీ.7/8 నుండి 19/6 వరకు, రూ.40 లక్షలతో శ్రీకాళహస్తి - ముసలిపేడు (వయా) వేదం రామాపురం రోడ్డు కి.మీ.0/0 నుండి 8/0 వరకు, రూ.39 లక్షలతో శ్రీకాళహస్తి - కాసారం - గొల్లగుంట రోడ్డు కి.మీ. 1/100 నుండి 1/800 వరకు, రూ.36 లక్షలతో శ్రీకాళహస్తి - కాసారం - గొల్లగుంట రోడ్డు కి.మీ. 1/900 నుండి 2/600 వరకు నూతన సాంకేతికత సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. ఈ పనులకు సంబంధించి టెండరు ప్రక్రియను త్వరలో పూర్తిచేసి పై పేర్కొన్న రహదారుల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ పనులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ ఈ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# నీవెన్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలా పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి సన్నిధి వీధిలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ నందు నారి సంవాద్ ప్రాజెక్టులో భాగంగా నీవెన్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ యొక్క ప్రాంతీయ కేంద్రం తిరుపతి 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలతో సమానంగా దేశ వ్యాప్తంగా నీవెన్‌ప్రదర్శనను ఘనంగాప్రారంభించింది. ప్రదర్శన భారత రాజ్యాంగ రూపకల్పనకు వారి అమూల్యమైన మేధో సహకారాన్ని గౌరవిస్తూ..రాజ్యాంగ సభలోని 15 మంది విశిష్ట మహిళలకు అంకితం చేయబడింది...

# దేశ భవిష్యత్తుకు అవసరమైన యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## డ్రగ్స్ నియంత్రణకు రానున్న కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తాం : ఎస్ పి తుషార్ డూడి

## జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి భారతి

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు :

దేశ భవిష్యత్తుకు అవసరమైన యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లాలోని కలెక్టరేట్ నందు పి జి ఆర్ ఎస్ హాల్ నందు సమగ్ర శిక్ష అభియాన్ పై యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫార్ లాబి ఎన్ ఫోర్సు మెంట్ పై రివ్యూ మీటింగ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లస్టర్ స్థాయిలో ఆర్డీవోలు, డీఎస్పీలు ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ నందు మాదక ద్రవ్య రహితం పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ను డ్రగ్స్ కు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు జూనియర్ కాలేజీలు, కళాశాలలో యువత మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్ట పరమైన అనేక సమస్యల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాల ద్వారా వివరించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణకు పని చేసే స్వచ్ఛంద సంస్థలను కూడా ఇందులో భాగ స్వామ్యం చేయాలని తెలిపారు. మండల స్థాయిలో ఎంఈఓ లు, పోలీస్ శాఖ సమన్వయంతో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని డిఈఓ గారిని ఆదేశించారు.పాఠశాలలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పరచి పిల్లల ప్రవర్తన గురించి కౌన్సిలింగ్ ఇవ్వవలెనని తెలియజేశారు. డ్రగ్స్ గుర్తించి తెలియజేసిన వారికి 25 వేల రూపాయల నగదు బహుమతి ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు దారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. అనంతరం ఎస్ పి మాటాడుతూ మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాలను నివారించడానికి ముందస్తు పర్యవేక్షణ మరియు అవగాహన కార్యక్రమాల అవసరాలను వివరించారు. ముఖ్యంగా పాఠశాలల్లో మరియు హైస్కూల్లో మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందేలా చూసుకోవడానికి, అధిక నిఘా ఉండేలా చూస్తామని తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన ఏవైనా సంఘటనలను ఆలస్యం చేయకుండా తెలుపాలన్నారు. ఇటువంటి విషయాలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయన్నారు. పాఠశాలలో మరియు హై స్కూల్ వద్ద ఉన్నటువంటి షాపుల్లో తనిఖీలు పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని తెలిపారు.బస్టాండు, రైల్వే స్టేషన్, ప్రధాని కూడాలలో, గట్టిగా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. సింగిల్ పేరెంట్ పిల్లలు మరియు పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులలో ఈ జ్వరలవాట్లు ఉన్నట్లు గుర్తించామని వీటిని నిర్మూలించుటకు పాఠశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇప్పించుటలో పోలీసుల పాత్ర ఉంటుందని తెలియజేశారు.డ్రగ్స్ విక్రయాలు జరిపే షాపుల వివరాలు తెలియజేయాలన్నారు. డ్రగ్స్ వినియోగంతో పాటు సెల్ అడిక్షన్ కూడా పిల్లల్లో ఎక్కువ అవుతున్నదని తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పిల్లలకు తక్కువ వయసు ఉండి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండేలా చూడాలని తెలిపారు. మత్తుకు బానిసైన విద్యార్థులను గమనించి వారికి కౌన్సిలింగ్ లను ఇప్పించాలన్నారు. హై స్కూల్ దశనుండే పిల్లలు డ్రగ్స్ ను వాడటం మెంటల్గా ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియని స్థితిలోకి వెళ్ళిపోతున్నారు. పోలీసు మరియు ఎక్సైజ్ శాఖలు కూడా కఠినమైన నిఘా నిర్వహించి, అక్రమ మత్తు పదార్థాలపై



తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా హైస్కూల్ విద్యనభ్యసించి విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన పెంచాలన్నారు.విద్యార్థులు ఇంటిలో కంటే ఎక్కువ సమయం హైస్కూల్స్, జూనియర్ కాలేజీలు కళాశాలలోనే ఉంటారని విద్యార్థుల ప్రవర్తన వారి నడవడిక పై ఎం ఈ ఓ లు ఉపాధ్యాయులు కూడా పరిశీలించాలన్నారు.చిత్తూరు జిల్లాకు సరిహద్దుగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉండడంతో ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ జిల్లాకు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నందున విద్యార్థులను అప్పుడప్పుడు తనిఖీ చేయాలన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా పిల్లలను పర్యవేక్షించి వారు ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారు అనే విషయాలను తెలుసుకోవాలన్నారు.విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మొత్తం 708 ఈగల్ క్లబ్లను పాఠశాలల్లో ప్రారంభించినట్లు తెలియజేశారు ప్రతి 15 రోజులకు ఒకసారి ఈగల్ క్లబ్లు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించేటట్లు చూడాలని తెలియజేశారు. అనంతరం కొంత మంది ఎం ఈ ఓ లు మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ ఎంతో అవసరమని, రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో రాత్రి సమయంలో గట్టి నిఘ ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాకు సరిహద్దుగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉండడంతో ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ జిల్లాకు సరఫరా అయితే వాటిని పర్యవేక్షించి కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఈగల్ ఆంధ్ర ప్రదేశ్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. డ్రగ్స్ నివారణ మరియు సమాచారం కొరకు ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 మరియు 8977781972 కు కాల్ చేసి సమాచారం అందించవచ్చునని సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వివిధ నియోజకవర్గాల నుండి జిల్లా స్థాయి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి బి వరలక్ష్మి,అన్ని మండలాల ఎంఈఓ లు, జిల్లాలోని క్లస్టర్ హెడ్మాస్టర్లకు మండల విద్యాశాఖ అధికారులకు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు కౌలు రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు



వ్యవసాయానికి సంబంధించిన కౌలు రైతులు కు వివిధ రకాల రుణాలను సకాలంలో మంజూరు చేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం హాల్ నందు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశం డిసిసి మరియు డిఎల్ఆర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబంధించి కౌలు రైతులకు వివిధ రకాల రుణాలను సకాలంలో మంజూరు చేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే సంక్షేమ పథకాలకు ఎస్ బి ఐ, సప్తగిరి గ్రామీణ, బ్యాంక్,కెనరా,యూనియన్,ఇండియన్, హెచ్ డి ఎఫ్ సి, ఐసిఐసి, ఇతరత్రా బ్యాంకుల కు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి బ్యాంకుల సహకరించాలని ఈ దిశగా బ్యాంకులుపనిచేయాలన్నారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో రైతులకు పంట పెట్టుబడిగా అవసరమైన పంటలకు రుణాలు,పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ కి షార్ట్ టర్మ్ క్రాప్ ప్రొడక్షన్, వెలుగు/ డిఆర్డిఏ గ్రూప్ సభ్యులకు గ్రూప్ సభ్యులకు సూక్ష్మ రుణాల మరియు వారికి ఎంటర్ ప్రినూర్ డెవలప్మెంట్ లోన్లు మంజూరులో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయటకు బ్యాంకు లు ముందుకు రావాలని, పంటల పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ఆర్థికంగా అభివృద్ధి చెందడం లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలనన్నారు. లోన్ పెండింగ్ అప్లికేషన్లను త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు, వివిధ మున్సిపాలిటీలలో మెప్మా ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధికి బ్యాంకర్ల సహకరించాలని తెలిపారుకేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను విరివిగా చూపించాలన్నారు. అనంతరం ఆర్బిఐ లీడ్ బ్యాంక్ అధికారి రోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ మీ డబ్బు మీ యొక్క కార్యక్రమంలో భాగంగా అన్క్లెమ్ డిపాజిట్లను క్లెయిమ్స్ చేసుకోవాలని దానికి గాను బ్యాంక్ అధికారులు అందరూ ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించవలసిందిగా కోరారు వివిధ బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్లను రూపాయలు 65 కోట్లు అన్క్లెమ్ డిపాజిట్ లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఆర్ బి ఐ. ఏ పి ఆర్ ఓ,రోహిత్ అగర్వాల్, ఎల్ డి ఎం హరీష్, డి సి సి కన్వీనర్ ఇంద్రరా, డి ఆర్ డి ఎ పి డి శ్రీదేవి, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు,వివిధ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్ సుమిత్

ప్రజాభూమి ప్రతినిది,చిత్తూరు:



గ్రామస్థాయిలోపొదుపుమహిళా సంఘాలనుఆర్థికంగా అభివృద్ధి చేయడానికి డిఆర్డిఏ సిబ్బంది, మరియు బ్యాంకు మేనేజర్లు, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని డి ఆర్ డి ఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలోజిల్లాలోని వివిధ బ్యాంకుల సమన్వయంతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై బ్యాంకుల మేనేజర్లతో, మరియు ఏపీఎంలతో ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ పై పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి బి శ్రీదేవి లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్ ఇండియన్ బ్యాంక్, నాబార్డ్ ప్రతినిధి ఇందిరా ,ఎస్బిఐ ఆర్ఎం పరశురామ్ , యు బి ఐ ఆర్ఎం రాకేష్ , కెనరా బ్యాంక్ ఆర్ఎం రామ్మోహన్, బ్యాంకు మేనేజర్లు డిఆర్డిఏ ఏపీఎంల తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 26వ ఇంకా పెండింగ్ లో ఉన్న ఉన్న బ్యాంక్ లింకేజి మరియు ప్రభుత్వము నిర్దేశించినటువంటి లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారుగ్రామాలలోని %హాఎ+% సంఘాలలో ఉన్నటువంటి సమస్యలనుపరిష్కరించాలని ఆదాయఅభివృద్ధికార్యక్రమాలకు నిర్దేశించినటువంటి ప్రణాళికను తయారుచేసి బ్యాంకు నుండి రుణాలు మంజూరు చేయించుటకు కృషి చేయాలని తెలిపారు డి.ఆర్.డి.ఎ ఏపీఎం మరియు బ్యాంక్ మేనేజర్ సమన్వంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు, గ్రామస్థాయిలో ఏపీఎంలు తిరిగి పొదుపు సంఘాలను బలోపితం చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన పొదుపు మహిళలకు రుణం మంజూరు చేయడంలో మీరు ప్రముఖ పాత్ర పోషించాలని ఆదేశించారు. ఏప్రిల్ మాసం నుండి నవంబర్ వరకు ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు, రుణాల కొరకు వివిధ బ్యాంకుల్లో ఎన్ని అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయెా నాకు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. బ్యాంకుల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా, అరత కలిగిన పొదుపు మహిళ ఎంపికలో ఏమన్నా సందేహాలు ఉన్నాయా నాకు నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లు తయారు చేయాలి, రుణాల వరకు బ్యాంకులను సంప్రదించాలని డి ఆర్ డి ఏ సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే వివిధ బ్యాంకులు పొదుపు మహిళలకు రుణాలు ఇవ్వడంలో చాలా వెనకబడి ఉన్నారని జనవరి లోపు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని బ్యాంకు మేనేజర్లను హెచ్చరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళని లక్షాధికారి చేయాలని అనేక సంస్కరణలుచేపడుతున్నాడని వివరించారు. జిల్లాలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో 100 %హాఎ+% గ్రూపులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంక్ మేనేజర్ ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగింది. అందుకు అవసరమైన సహాయ సహకారాలు లబ్ధిదారులు ఎంపిక డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో కార్యక్రమాల్లో చేపట్టాలని పిడి ఆదేశించారు. పెద్దపంజాణి, తవణంపల్లి, గుడిపాల, వి కోట. శాంతిపురం, కార్వేటినగరం, చిత్తూరు, నగరి, రొంపిచర్ల మండలాలకు సంబంధించిన, ఏపీఎంలతో బ్యాంకు లింకేజీ పై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు ఘన సన్మానం





ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

ఇటీవల 2025 జూన్ లో జరిగిన బదిలాలలో పుత్తేరీ పాఠశాల నుండి వేరే పాఠశాలలకు బదిలీ పొందిన రాజ్ కిరణ్, తొట్టంబేడు, గుమ్మడి మురళి, శ్రీకాళహస్తి, ఉపాధ్యాయులకు మునుపటి పాఠశాల పుత్తేరి నందు పని చేస్తున్న ప్రస్తుత ఉపాధ్యాయులు మురుగేసన్, హెచ్ఎం, బాలు, సర్వేశ్వర రావు, ప్రవీణ్, ఎండిఎం భారతి, ఆయా ఉమా మహేశ్వరి, అత్మీయ ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల చేరిక విషయంలో ఎంతో కృషి చేసి పాఠశాలను అధ్భుతంగా తీర్చిదిద్దిన ఇరువురు ఉపాధ్యాయిలును అభినందించడం హర్షణీయం అని తెలిపారు. సన్మాన గ్రహీతలు వారికి అభినందనలు, ధన్యవాదాలు, తెలియజేశారు...

# కసింమెట్టలో శ్రీరాముల ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనం మండలంలోని కసింమిట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరాము లవారి ఆలయం మహా కుంభాభిషేకం పూజలలో గురువారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలుతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం పార్టీ ప్రోగ్రామ్స్ కో - ఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజ ధర్బర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం నాడు ఉదయం 9:00 గంటలకు వరదయ్యపాలెంలో కే.పి.జి కళ్యాణ మండపం నందు ప్రజాధర్బార్ కార్యక్రమం జరుగును. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాలు మేరకు సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలంలోని కే.పి.జి కళ్యాణ మండపంలో ప్రజాధర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. కావున మండలంలోని ప్రజలు పై కార్యక్రమంలో పాల్గోని సమస్యలను తెలియచేయవలసిదిగా కోరడమైనది అని శంకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు...

# నగరి తుడా వెంచర్ ను పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి అర్బన్




తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నగరి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ ను అధికారులతో కలిసి తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. తుడా వెంచర్ లో చేయవలసిన సరి హద్దులను గుర్తించి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వెంచర్ ను వీలైనంత త్వరగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూసేకరణ అధికారి సుజన, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, డి.ఈ నరేష్ బాబు, ఎస్.ఈ కృష్ణారెడ్డి, తుడా అధికారులు పాల్గొన్నారు...

# మద్యం తాగి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశంలో మద్యం తాగితే కఠిన చర్యలు

## శ్రీసిటీ డీఎస్పీ బీవీ.శ్రీనివాసులు, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శ్రీసిటీ, డిఎస్పి, బీవీ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీసిటీ, ఇన్స్పెక్టర్, ఎం.శ్రీనివాసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా ఎస్సై పి.అరుణ్ కుమార్ రెడ్డి మరియు స్టాప్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా 3 డ్రంక్ అండ్ డ్రైవ్ విత్ ఎఫ్ఐఆర్, 8 డ్రంక్ అండ్ డ్రైవ్ వితౌట్ ఎఫ్ఐఆర్ మరియు 25 ఓపెన్ బూసింగ్ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించుట కేసుల్లో ముద్దాయిలను ఈ రోజు సత్యవేడు జడ్జి ముందు హాజరు పరిచినారు. ఈ కేసులో ముద్దాయిలకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టిబడిన వారికి 10,000/- రూపాయలు మరియు ఓపెన్ బూజింగ్ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం కేసుల్లో పట్టుబడిన వారికి 1000/- రూపాయలు జరిమానాగా సత్యవేడు జడ్జి విధించడం జరిగింది. మొత్తంగా 1,35,000/- జరిమానా విధించడం జరిగింది...



# ప్రజాభూమి





## సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టి

# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం..





### సానుకూల ప్రజా దృక్పథం మరింత మెరుగయ్యేలా అధికారుల పని తీరు ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమి,అనంతపురం ప్రతినిధి

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం వరి ధాన్యం సేకరణ, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, రియల్ టైమ్ గవర్నెన్స్, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తదితర అంశాలపై వీడియో సమావేశం ద్వారా సంబంధిత కార్యదర్శులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మహిళల పట్ల క్రైమ్ తగ్గించడంపై, పారిశుధ్యం, అన్న క్యాంటీన్ల నిర్వహణలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఆర్టీజీఎస్ లెన్స్ నుండి మాత్రమే సమీక్షలు జరగనున్న నేపథ్యంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పక్కాగా అప్లోడ్ ఉండాలని, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ నందు మరింత పురోగతి, డేటా వినియోగం ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో రక్షిత త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు, నిర్వహణతో పనిచేసేలా చూడాలని, టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా రన్నింగ్ ఉండాలని, వంటగదిలో శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పక్కాగా ఉండాలని, పిల్లల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేపట్టాలని, వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల పర్యవేక్షణ కొరకు అందుబాటులో పూర్తిగా ఏదైతే యాప్ రానున్నదో దాని ద్వారా మరింత పక్కాగా సంక్షేమ వసతి, గురుకుల పాఠశాలలను పర్యవేక్షణకు అవకాశం ఉంటుందన్నారు. మంజూరైన టాయిలెట్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని, ఎలాంటి ఫుడ్ పాయిజన్, డయేరియా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో డిఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ మహబూబ్ భాష, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకిర్, తదితరులు పాల్గొన్నారు.

## డి ఎమ్ డబ్ల్యూ ఓ ను కలిసిన జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్



ప్రజాభూమి,పులివెందుల

ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల అనుసారంగా పులివెందులలోని ప్రతి మసీదు ఆస్తులను వక్ఫ్ బోర్డ్‌లో భద్రపరుచుకొనే ప్రక్రియని డిఎండబ్ల్యూ హిదాయత్ తో నూరుల్లా, అబ్దుల్ మౌలానా, హఫీజ్ రజాక్ , లు ఆయనను గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల మసీద్ ధర్మకర్తలు , ధర్మ పండితులు గురువారం కలెక్టర్ ఆఫీసులో ఉన్న వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఎండబ్ల్యూఓ ని మర్యా ద పూర్వకంగా కలసి దుశాల్వాతోసత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని ఎన్ని మసీదులు వక్ఫ బోర్డ్ లో రిజిస్టర్ అయ్యాయో, ఇంకా ఎన్ని బ్యాలెన్స్ ఉన్నాయి, మసీదు స్థలాలు రిజిస్టర్ అయ్యాయా లేదా ఒకసారి వివరించాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయనసానుకూలంగా స్పందించిఅన్ని వివరాలు తెలియజేశారన్నారు. ప్రతి ముస్లిం సోద రుడు మాసీదు స్థలాలను వక్ఫ్ బోర్డులో రిజిస్టర్ చేయించి భద్రపరుచు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అనంతరంవక్ఫ బోర్డ్ ఇన్స్పెక్టర్ వసీం తో మాట్లాడుతూ ఇమామ్ మౌజన్ లకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కొత్తవి విడుదల చేసే ప్రక్రియను పై అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ ముస్లిం అధ్యక్షుడు షబ్బీర్ ఇలియాజ్, మహబాషా, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ ఆధారిత పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



### - సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్రా నాయక్

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలం లోని కత్తలూరు గ్రామ సచివాలయ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్రా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతాంగాన్ని లాభాల బాట నడిపించే దిశగా వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర జిఎస్డిపిలో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే దిశగా స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308 కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదాయం రూ. 55 లక్షలు గా చేయాలని ప్రభుత్వా లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం అను బంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 10 శాతం వృద్ధిరేటు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. అదేవిధంగా సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పంటల మార్పిడి పాటించాలి. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చింది. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి ప్రకృతిలో వచ్చే వాతావరణ పట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవ సాయ పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదేవిధంగా రైతాంగానికి ఉన్న సమస్యలను తెలుసుకొని అందుకు అనుగుణంగా పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రానున్న కాలంలో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పథకాలను రైతాంగానికి ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ మరియు ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర మరియు ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చే వివిధ రకాల పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరిచే దిశగా వ్యవసాయ విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపట్టనుందని తెలిపారు. ప్రతి రైతు ఏక పంట కాకుండా బహుళ పంటలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. బహుళ పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు అధిక లాభం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, పట్టు పరిశ్రమ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత

### మండల ప్రత్యేక అధికారి పి రమాదేవి

ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధా న్యత ఇస్తుందని మండల ప్రత్యేక అధికారి రమా దేవి అన్నారు.గురువారం పులివెందుల మండలం లోని రాగిమానుపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మండల ప్రత్యేక అధికారి పి రమాదేవి,మండల వ్యవసాయ చెన్నా రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగా నికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ పంచ సూత్రాలని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఎకరాకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు అధిక ప్రాధాన్యత, సాగుకు టెక్నాలజీ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత, రైతులు పండించే వివిధ రకాల పంటల ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం ప్రాధాన్యతగా తీసుకో వడం జరిగిందన్నారు. మండల వ్యవసాయ అధి కారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయా నికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాముఖ్యత కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామన్నా రు. అదేవిధంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల గడపగడపకు వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల పథకాలు గురించి క్లుప్తంగా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయఅసిస్టెంట్ శివ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మాబున్ని తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే పార్టీకి బలం

### -పోలింగ్ బూతులపై సమీక్షించిన పరిశీలకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని ఆ పార్టీ హిందూపురం పట్టణ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో పోలింగ్ బూతులపై టిడిపి పట్టణ అధ్యక్షుడు ఫ్రెస్ వెంకటేష్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలోని బూత్ నంబర్లు 30, 31, 32 , 37, 38, 41, 55, 56, 59, 60 లకు సంబంధించిన బూతుల గురించి ఓటర్లు, పార్టీ కార్యకర్తలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి రాఘవేంద్ర, అమర్నాథ్, వెంకటరమణ, ముక్తియార్ అహ్మద్, ఫక్రుద్దీన్, షేక్ అస్లాం, నాగరాజు, ఖాజా, బిలాల్ అమీన్, మహబూబ్ బాషా, బిలాల్, నవీన్దాదాపీర్, యూనిట్ ఇంచార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రత పై అవగాహన

### శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చు: సీఐ టి.నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె

మహిళల భద్రత పై సీఐ. టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో మహిళా భద్రత, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బధ్రత విషయాలు, వచ్చే ప్రమాదాలను గుర్తించడం, అనుమానస్పద లింక్ లు, అనుచితమైన సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అలాగే చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంతో అవసరమన్నారు. పోలీస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని, ఇది మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వ మెడలు వంచుతాం

### -కోటి సంతకాల సేకరణలో దీపికా వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించే వరకు వైకాపా పోరాటాలు సాగిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి పేర్కొన్నారు. గురువారం హిందూపురం పట్టణంలోని 17, 18వ వార్డుల పరిధిలో ఫణి నగర్ లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు దీపికాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమె మాట్లాడుతూ, 2029 లో వైసిపి కార్యకర్తల పాలన ప్రారంభమవుతుందన్నారు. జగన్ 2.0 కి రథసారథులు కార్యకర్తలేనన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతో కూటమి మెడలు వంచుతామని తెలిపారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కళాశాలలు ప్రారంభమ య్యాయ న్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు.





కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం వార్డులలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దీపికాను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మన్సూర్, 18 వ వార్డు ఇన్చార్జి మనోజ్, స్థానిక 17వ వార్డు నాయకులు రాష్ట్ర మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి అమానుల్లా, పెరుస్వామి షాజహాన్, సత్తి, శివ, సల్లు, సుహేల్, మారుతి ప్రసాద్, అభిషేక్, అమర్, లోకీ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి విశేష పూజలు

### ఆలయ అభివృద్ధికి సహకరించండి ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్టమొద టగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయం లో గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజ లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొక్కులు చెల్లించా రు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారు జామున నుండి షిరిడి సాయినాధునికి కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయి నాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయం కాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెన లు ఎందుకున్నారు. అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించండి ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భా గం గా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరై నా దాతలు ముందు కు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# ధాన్యం ఏ మిల్లుకు పంపాలన్న నిర్ణయాధికారం రైతుదే



- ధాన్యం సేకరణలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- చేబ్రోలులో ధాన్యం సేకరణను పరిశీలించి, కల్లాల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను తెలుసుకున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

రైతులు పండించిన ధాన్యం ను ఏ మిల్లుకు పంపించాలన్న ఎంపిక నిర్ణయాధికారం రైతు దేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులో బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, అధికారులతో కలిసి చేబ్రోలు రైతుఅంబటి బాలాజీ ధాన్యం సేకరణ ప్రక్రియను మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించి అంబటి బాలాజీ, అక్కడే ఉన్న పలువురు రైతులతో మంత్రి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ వరి వంగడం వేశారు, ఎంత పంట పండింది, తేమ శాతం ఎంత ఉంటుంది, ధాన్యాన్ని ఏ మిల్లులకు పంపారు, పంపిన ఎంత సమయంలో సొమ్ము జమ ఐంది అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే సొమ్ము తమ ఖాతాలకు జమ అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలనుముందుగానే తెలుసుకుని పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. రైతులు ధాన్యా న్ని ఆరబెట్టేందుకు సరైన ప్రదేశంలేక జాతీయ రహదారులపై ఆరబెట్టుకుంటున్నారని, వర్షం వస్తే ధాన్యం నష్టపోతున్నారన్నారు. ఈ సమ స్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామాలలో సామూహిక కల్లాల ఏర్పాటుపై త్వరలో నిర్ణ యం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు తమ దగ్గరలోని ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, లేఅవుట్ ప్రదేశాలలో తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోవచ్చన్నారు. రైతులు ధా న్యం అందించిన వెంటనే తేమ శాతం కొలిచి, ట్రక్ షీట్ తయారుచేసి, రైతు ఎంపిక చేసుకున్న మిల్లులకు ధాన్యాన్ని పంపించాల న్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుం డా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఈ విషయంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించి కాలయాపన చేస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు,ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, పౌరసరఫరాల సంస్థ డిఎమ్ శివరామమూర్తి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాష, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్,, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆకివీడులో వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - ఆకివీడు

ఆకివీడులోని ఆనాల చెరువు గట్టు వద్ద వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునుంచే స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. మధ్యాహ్నం స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తరించారు. ఆలయ అర్చకులు రామకృష్ణ లంక ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. షష్ఠి తీర్థంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల తండోపతండాలుగా షష్ఠి తీర్థంలో పాల్గొన్నారు. ఆకివీడు సీఐ జగదీశ్వరరావు, ఎస్సై హనుమంతు నాగరాజు పోలీస్ సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆలయ ఛైర్మన్ జె ఎస్ ఆర్, మోటుపల్లి రామకృష్ణ, కిమిడి నాగరాజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీరాంజనేయ యూత్ ఆధ్వర్యంలో షష్టికి హాజరైన భక్తులకు భారీ అన్న తమరాదన నిర్వహించారు.

## దివ్యాంగ బాల, బాలికులకు ఉచిత ఉపకరణాల పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి - దెందులూరు

మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ దెందులూరు నందు కొవ్వలి ప్రధా నోపాధ్యాయులు. వి,విజయ్ కుమార్ అధ్యక్ష తన నియోజకవర్గ స్థాయిలో ఉచిత ఉపకర ణాల పంపిణీ కొరకు ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ బాలబాలికలకు దివ్యాంగుల నిర్ధారణ వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమము సమగ్ర శిక్ష ఏలూరు జిల్లా వారి అధ్యక్షతన జిల్లా ఇంక్లూసివ్ కోఆర్డినేటర్ బి. భాస్కర రాజు మాట్లాడుతూ దివ్యాంగులు ఈ శిబిరం ఉపయోగించుకుని అభివృద్ధి పొం దవలసిందిగా సూచనలు ఇచ్చారు. ఉపకరణా లను ఈ కార్యక్రమమునకు దెందులూరు నియోజకవర్గ స్థాయిలో ఉన్న 60 మంది దివ్యాంగులు హాజరై వైద్య పరీక్షలు చేయించు కోవడం జరిగింది. దేశ స్థాయిలో ఉచిత ఉప కరణాలు అందించే ఆలింకో నుండి వచ్చిన వైద్యులు దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భవిత టీచర్స్ డి. హేమలత, శ్రీదేవి, స్కూల్అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు డి.సుధీర్‌కుమార్, దివ్యాంగు బాలబాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఉంగుటూరు మండలం పర్యటన దృష్ట్యా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్



ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

డిసెంబర్,1వ తేదీన ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారని, అందుకు సంబంధించి ఆయా ప్రదేశాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ, బంగారు కుటుంబాలను కలిసి, మార్గదర్శకులతో సమావేశమయ్యే అవకాశం ఉందని, . అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు. గొల్లగూడెం, గోపీనాథపట్నం లలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెలిపాడ్, సభాస్థలి ప్రాంతాలను అధికారులు పరిశీలించి, ఏర్పాట్లకు అనువైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని, వాటిని ఆమోదం కోసం ముఖ్యమంత్రివర్యుల కార్యాలయానికి పంపవలసి ఉంటుందని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఆర్డీఏ పీడీ విజయరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితుల నుండి వినతులు స్వీకరించిన పోలవరం శాసనసభ్యులు



ప్రజాభూమిప్రతినిధి - జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పలు గ్రామాల నుండి వచ్చిన బాధితుల వినతులను ఆయన స్వీకరించారు. తరువాత జీలుగుమిల్లి గ్రామంలో జరిగిన ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు సమస్యలను తెలిపి వినతులు సమర్పించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖాధికారులతో చర్చించి తక్షణమే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ – "ప్రజలకు ఇచ్చిన హామీల అమలే మా ప్రాధాన్యం. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకొని పరిష్కారం దిశగా చర్యలు కొనసాగిస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, తమ్మన సాంబశివరావు, పద్దం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంది వచ్చిన అవకాశాలతో అభివృద్ధి దిశగా దివ్యాంగులు



### కలెక్టర్ చడలవాడ నాగరాణి

ప్రజాభూమి ప్రతినిధి - భీమవరం

దివ్యాంగులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు రావాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి తెలిపారు. డిసెంబర్ 3న జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో డిఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం పారా క్రీడల పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ అవగాహన నడకను ప్రారంభించి, బధిర విద్యార్థులతో కలిసి ముందుకు సాగారు. అనంతరం క్రికెట్ ఆడుతూ విద్యార్థులను ప్రోత్సహించారు. బ్యాటింగ్, బౌలింగ్ చేసారు. నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులు ఏ రంగంలోనైనా తక్కువతనంగా భావించకూడదన్నారు. మీరు ఇతరుల కంటే ఎక్కువ సామర్థ్యం కలిగివుంటారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి సహాయం చేస్తున్నాయని తెలిపారు. పారా క్రీడల లక్ష్యం దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రచారం చేయడం, సమాజంలో సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం కాగా పోటీలలో బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, క్రికెట్, 100 మీటర్ల పరుగు, షాట్ పుట్ ఉన్నాయి. వివిధ బధిర పాఠశాలల నుండి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎం. మోహన్ దాస్, డిఎన్ఆర్ కళాశాల విసీ గోకరాజు పాండురంగరాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ, రామకృష్ణంరాజు, పిడి బి.వి నరసింహారాజు, పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన చోడెం, కురసం

ప్రజాభూమిప్రతినిధి - బుట్టాయగూడెం





ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య బుట్టాయిగూడెం మండల సమితి అధ్యక్ష, కార్యదర్శులుగా చోడెం వెంకటేశ్వరరావు, కురసం రవీంద్ర ఎన్నికైనట్టు బుట్టాయిగూడెం సిపిఐ పార్టీ మండల సమితి కార్యదర్శి చోడెం దుర్గ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేస్తూ గిరిజన సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన చరిత్ర ఎపిజిఎస్ గిరిజన సంఘానికి ఉందని అన్నారు. భవిష్యత్తులో గిరిజనుల పై జరుగుతున్న అన్యాయాలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని, నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు చెప్పారు. నూతన కమిటీకి ఎన్నికైన వారిలో మడకం గంగరాజు, పదం దుర్గారావు, దుర్వా దుర్గారావు, పూనం మల్లేశ్వరావు, తెల్లం మునీశ్వరరావు, మడకం గంగరాజు, సరియం దుర్గమ్మ, ఆకుల రమేష్, కురుసం రాజు, పూనం మంగారావు, వీరబాబులు ఉన్నట్లు ప్రకటించారు.

## దండమూడి రత్నమాణిక్యం మృతి పట్ల ప్రగాఢ సానుభూతి



ప్రజాభూమిప్రతినిధి - పెదపాడు

పెదపాడు మండల ఈనాడు పత్రిక రిపోర్టర్ శ్రీధర్ తల్లి గారైన దండమూడి రత్నమాణిక్యం గురువారం ఉదయం కాలం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర వారి మాణిక్యమ్మ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు... వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నను అని ప్రకటనలో తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ఎంపీ ఆకస్మిక తనిఖీ

- వట్లూరు బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- తరగతి గదుల పరిశీలన, విద్యాబోధన తీరుపై అధ్యాపకులతో చర్చ
- హాస్టల్ నిర్వహణ, ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించిన ఎంపీ
- విద్యార్థినులతో కలిసి పాఠశాల క్యాంటీన్లోనే భోజనం చేసిన ఎంపీ
- ఆధ్యాపకులకు, వార్డెన్, సిబ్బందికి సూచనలు




ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను గురువారం మధ్యాహ్నం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. భోజనశాలను తనిఖీ చేసిన ఎంపీ వసతి సౌకర్యాలు, ఆహార పదార్థాల మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎంపీ, కాసేపు విద్యార్థినులతో ముచ్చటించారు. గురుకుల పాఠశాలను పరిశుభ్రంగా, అన్ని సౌకర్యాలతో, ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న వార్డెన్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా, సత్ప్రవర్తనతో తీర్చి దిద్దాల్సిందిగా అధ్యాపకులకు సూచించిన ఎంపీ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని వార్డెన్ కు ఇతర సిబ్బందికి హామీ ఇచ్చారు.

## హోమియోపతి హాస్పటల్ త్వరలోనే నిర్మాణం చేస్తాం

### ఆర్డిడి కెవి కుమార్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

హోమియోపతి హాస్పటల్‌ను త్వరలోనే నిర్మాణం చేపడతామని ఆర్డిడి కేవీ కుమార్ బాబు అన్నారు. తడికలపూడిలో హోమియో ఆసుపత్రి తనికెచేసిన ఆయుష్ శాఖ ఆర్‌డిడి కె.వి కుమారబాబు.. ఆసుపత్రి భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు. స్వీపరు. కాంపౌండరు పోస్టులు భార్తీ చేస్తామన్నారు. డాక్టర్ రఫియా పర్వీన్ షేక్ పాల్గొన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి స్థలం.. గతంలో బందెలు దొడ్డి వుండే ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలోనే కార్యచరణ చేపడతామని చెప్పారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలన చేశారు.

## రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి పంచ సూత్రాలు

### ఏపీ ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నా.. మీకోసం... పంచ సూత్రాలు అనే కార్యక్రమం చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. బుట్టాయగూడెం మండలం కండ్రికగూడెంలో గురువారం జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నదాతకు వ్యవసాయం లాభసాటిగా మలచడం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు... అనే పంచ సూత్రాలపై అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు కూటమి సర్కార్ నిర్వహిస్తున్న 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం మంచి కార్యక్రమం అని తెలిపారు. రానున్న రోజులలో వ్యవసాయం ఆధునిక పద్ధతులతో, అత్యంత లాభదాయకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత సైతం వ్యవసాయం, వ్యవసాయదారిత పరిశ్రమలతో ఆదికాభివృద్ధి సాధిస్తారని చెప్పారు. మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యవసాయం లాభసాటిగా మారనుందని, వ్యవసాయం, పశుపోషణ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల రాంబాబు, సున్నం నాగేశ్వరావు, కోర్స వెంకటేశ్వరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎ మ్మెల్యే బొమ్మిడి

ప్రజాభూమి ప్రతినిధి - నరసాపురం



వేములదీవి గ్రామంలో నిర్వహించిన కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లను అందజేసి, స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా విస్తరించుకునే విధంగా సూచనలు చేశారు. మహిళలతో స్వయంగా మాట్లాడి, వారి అవసరాలు, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలను వివరించారు.గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడే దిశగా ఈ సాధన కిట్ల పంపిణీ మరో ముందడుగు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు సొంత కాళ్లపై నిలబడాలి! : ఛైర్ పర్సన్- పీతల సుజాత



ప్రజా భూమి ప్రతినిధి - కామవరపుకోట

శిక్ష పొందిన ప్రతి ఒక్కరు కూడా తమ కాళ్ళ పైన నిలబడుతూ కుటుంబాన్ని పోషిస్తూ, సమాజంలో ఆదర్శంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సంస్థ చైర్మన్ పీతల సుజాత అన్నారు. జిల్లా మేనేజర్ ఎన్టీఆర్ సి డి ఎస్ , ఈ ఎం (మహిళా ప్రాంగణం ) ఈ సంస్థ ఏలూరు మరియు వెస్ట్ గోదావరి జిల్లాలకు సేవలు నిర్వహిస్తుంది. గతంలో వివిధ కోర్సులలో అనగా ( బ్యూటీ షియన్ , టైలరింగ్, మరియు హ్యాండ్ ఎంబ్రాయిడరీ) ట్రైనింగ్ అయిన 93 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం బడ్జెట్ అంతా కూడా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సెన్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ మహిళా ఆర్థిక సహకార సంస్థ ఛైర్ పర్సన్ పి.సుజాత , మరియు ఏలూరు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. వారి చేతులు మీదుగా ఈ సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో 100 మంది శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు. మహిళా ప్రాంగణం సిబ్బంది డిస్ట్రిక్ట్ మేనేజర్ డా. జుబేదా పర్వీన్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు.

ప్రజాభూమి
జనరల్ 14
శుక్రవారం 28, నవంబర్ 2025

# వైభవంగా మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్






ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వహించే మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్ అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా స్థానిక రామచంద్రపురం నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ పి .సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో ప్రిన్సిపల్ బోస్ మాట్లాడుతూ మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్ వక్తృత్వ పోటీ లో విద్యార్థులు తమ వాక్చాతుర్యము, ప్రజెంటేషన్ నైపుణ్యాలను ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి రఘువీర్, డాక్టర్. జి. గిరి బాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సభను ఉద్దేశించి ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల కమ్యూనికేషన్, స్పీకింగ్ నైపుణ్యాలకు ఎంత గానో తోడ్పడుతుందని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శించడం తోపాటుగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ స్కూల్స్ ఏ.జీ.ఎం ఎన్ .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా నేటి సమాజంలో విద్యార్థుల్లో ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ డెవలప్మెంట్ కు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ ప్రిన్సిపల్స్, రీజనల్ ఇన్చార్జెస్, సాఫ్ట్ స్కిల్ హెచ్.ఓ.డి వేదావతి , జోనల్ కోఆర్డినేటర్స్, ప్రిన్సిపల్స్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోతీ జ్యువెలర్స్ అధినేత జ్ఞాపకార్థం ఆర్టీసీకి ఆర్వో ప్లాంట్ వితరణ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలోగల మోతీ జ్యువెలర్స్ అధినేత దివంగత మోతిలాల్ జైన్ స్మృతికి అంకితంగా రామచంద్రపురం ఆర్టీసీ డిపోలో ప్రయాణికుల దాహార్తి తీర్చాలనే సంకల్పంతో నిర్మించి వితరణ చేశారు . ఈ మేరకు గురువారం ఆయన సతీమణి కుసుమ జైన్ , కుమారులు సంజయ్ జైన్ , చంద్రిక జైన్ హితేష్ జైన్ వాణి జైన్ , మనవడు దర్శ జైన్ కుమార్తె షితల్ జైన్ విక్రమ్ జైన్ సౌజన్యంతో ఏపీఎస్ఆర్టీసీ రామచంద్రపురం డిపోలో ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించాలనే సదుద్దేశంతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నిర్మించి వినియోగంలోకి తేవడం ఎంతో హర్షణీయమైన విషయం మని ఆర్టీసీ డిపో మేనేజర్ వేపకాయలు భాస్కరరావు కొనియాడారు. ఈ సేవా కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డి పి టి ఓ రాఘవ కుమార్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు తో పాటు ఆర్టీసీ సిబ్బంది , పలువురు ప్రయాణికులు హాజరై మోతీ జ్యువెలర్స్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంస్థ పట్ల ఆకుటుంబానికి ఉన్న ప్రత్యేక అభిమానాన్ని ప్రశంసిస్తూ, ఈ దాతృత్వానికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సుమారు 5 లక్షలు విలువచేసే ఆర్వో వాటర్ సదుపాయాన్ని కలిగించి సంస్థ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చల్లని మనసుతో ప్రయాణికులకు చల్లని నీరు ఏర్పాటు చేశారు అన్నారు ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అందరూ పేర్కొంటూ, మోతీ జ్యువెలర్స్ కుటుంబానికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ బండారులంక గ్రామ దేవాంగ సంఘం అధ్యక్షుడు బళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ అమలాపురం మండలాధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జన్మదిన వేడుకలు బండారులంక లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చెల్లబోయిన శ్రీనివాసరావు, మట్టపర్తి నాగేంద్ర, గోవ్వాల రాజేష్, పిచ్చిక శ్యామ్, చింతపట్ల గంగా సత్యనారాయణ, కాలెపు శ్రీనివాసరావు, దంగేటి సత్తిబాబు, ఇనుమర్తి లింగమూర్తి, బాబూరావు, అంకం పెదరాజు,చింతపట్ల బాబు, జొన్నాడ బాబ్జీ,ఉక్కెం బాపూజీ, కార్టూనిస్ట్ మాడా రాము, బళ్ల శ్రీనివాస చక్రవర్తి,కొండా శ్రీను,వూటుకూరి బాబి తదితరులు పాల్గొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బండారులంక కు చెందిన సీనియర్, సహజ చిత్రకారుడు ఉక్కెం బాపూజీ చిత్రించిన నీటి రంగుల వూటుకూరి పోర్ట్రైట్ ను ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి బహుకరించి అందరి మన్ననలు అందుకున్నారు.

## రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు పరిశీలించిన తహసిల్దార్

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మేలు కలిగేలా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లు, మిల్లుల్లో దిగుమతులు, ముఖ్యంగా సంచులు కేటాయింపు వంటి విషయాలు ఎలా జరుగుతున్నాయన్న అంశాల పట్ల పరిశీలన నిమిత్తం తాళ్లపూడి మండల తహసీల్దార్ లక్ష్మీ లావణ్య రైస్ మిల్లులు ను ఆకస్మిక తనిఖీ చేశారు. పైడిమెట్టలో గల శ్రీ సాయి రైస్ మిల్ ను ఆమె వి.ఆర్.వోలు ఇతర సిబ్బంది తో కలిసి మిల్లు లో పరిశీలించారు. 15వేల క్వింటాల్స్ ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటికే 10వేల 586 క్వింటాల్స్ ధాన్యం సేకరణ జరిగిందని తహసీల్దార్ పేర్కొన్నారు.

### వన్నె చింతలపూడి (సమనస) హై స్కూల్ నందు

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు విద్యార్థులను అభినందించిన సర్పంచ్ శ్యామ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి (సమనస) జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమనస సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, వన్నె చింతలపూడి సర్పంచ్ నక్కా రాజారత్న నాగా వాణి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ రాజ్యాంగ పీఠికలను విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగగొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మధ్యప్రదేశ్ భూపాల్ లో రాష్ట్రీయ బాలల వైజ్ఞానికలో ప్రదర్శనలో విజయం సాధించిన ఉంద్రాజవరపు భవ్యశ్రీ జ్యోత్స్న, సోరపల్లి శశివర్ధనలనుఈ ప్రాజెక్ట్‌కు గైడ్ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణ ను శ్యామ్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో సమనస ఉప సర్పంచ్ మామిళ్ళపల్లిదొర బాబు, విద్య కమిటీ చైర్మన్ ముత్యాల బాబు, పరమట భీమ మహేష్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు అరికట్టేందుకు అందరూ సహకరించాలి




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సమాజం లో బాల్య వివాహాలు జరుగుతున్నప్పటికి అధికారులు గా అడ్డుకోలేక పోయిన పరిస్థితులు వున్నాయని, దీన్ని పూర్తిగా అరికట్టాలంటే కేవలం తల్లి వల్లే సాధ్యం అవుతుందని పలువురు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఐ.సి.డి.ఎస్ అద్వర్యం లో బాల్య వివాహ ముక్త భారత్ అనే కార్యక్రమాన్ని తాళ్లపూడి మండల పరిషత్ కార్యలయం లో తాళ్లపూడి సెక్టార్ కి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎం.ఈ.ఓ బాలామణి, సీడీపీవో నాగలక్ష్మి, ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే పిల్లల పట్ల తల్లి శ్రద్ధ వ్యవహరించాలని, అప్పుడే చదువు కానీ వివాహం కానీ ఇతర సమస్యలు అన్నింటిని అధిగమించటానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలు సమాచారం తెలిస్తే ఎవరిని ఉపేక్షించకుండా చట్ట రీత్యా చర్యలు కై భాద్యత తీసుకోవాలని హెచ్చరించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ చేపట్టాలని హెచ్చరించారు. కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ సూపరువైజర్ భాగ్య కుమారి టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్.టీ.సి హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 12వ బ్యాచ్ ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం ఏపీఎస్ఆర్టీసీ డిపోలో నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 12 వ బ్యాచ్ లో 16 మంది అభ్యర్థులతో శిక్షణ ప్రారంభ కార్యక్రమం గురువారం జరిగినది. ఈ సందర్భంగా అమలాపురం డిపో నందు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి . డి. శ్రీనివాస రావు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు కదిలే దేవుళ్ళని, వారి చేతిలో ఎంతో మంది ప్రాణాలు ఉంటాయని కాబట్టి వారు చాలా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి అని, అందుకు ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని, డ్రైవింగ్ కళాశాల యొక్క ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్ టి పి.రాఘవకుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ శిక్షణ కళాశాల నందు డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు బస్సు మెయింటినెన్స్ విషయము పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అమలాపురం డిపో మేనేజర్ డి ఎల్ ఎన్ శర్మ మరియు ఎస్సీ వెల్ఫేర్ కార్పొరేషన్ ఈ డి జే సత్యవతి వారి చేతుల మీదుగా అభ్యర్థులకు డ్రైవింగ్ శిక్షణా టెక్స్ట్ పుస్తకాలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జ్ జి ఆర్ ఎల్ దేవి , ట్రాఫిక్ ఇంచార్జి ప్రతిమా కుమారి , మరియు ఓ పి ఆర్ ఎస్ ఎల్ ఓ ఇంచార్జి ఎన్.వరహాల బాబు మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

అతి త్వరలో 13 వ బ్యాచ్ శిక్షణా తరగతుల ప్రారంభమవుతా యని ఆసక్తి గల అభ్యర్థులు డ్రైవింగ్ ఇన్స్ట్రక్ట ర్ ఎండి రజాక్‌ను 7382909588 సంప్రదించాలని తెలియజేశారు.

## రైతుకు న్యాయం జరగడం లేదు

### వైకాపా నాయకులు తోట రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఎన్డీయే ప్రభుత్వం లో నే రైతుకు మేలు జరుగుతుందన్న నాయకుల మాటలు ప్రచారానికే పరిమితమని, వాస్తవానికి రైతుకు కొత్తగా జరిగిందేమి లేదని పెద్దెవం గ్రామ ఉప సర్పంచ్, జిల్లా వైకాపా నాయకులు తోట రామకృష్ణ ఎన్డీయే కూటమి ప్రభుత్వ చర్యలను విమర్శింశారు. పెద్దెవం రైతు సేవ కేంద్రం వద్ద వరుసగా సుమారు 10 నుండి 15 రోజులుగా మిల్లుకు తొలిన ధాన్యానికి నేటికి డబ్బులు పడలేదని రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్న విషయాన్ని వెల్లడించారు. టార్గెట్లు లేదని, టార్గెట్ లేకుండా రైతుకు డబ్బులు పడవని చెప్పటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తోట రామకృష్ణ తెలిపారు.

## కార్యదర్శులకు పదోన్నతులు




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలో పని చేస్తున్న ఏడుగురు పంచాయతీ కార్యదర్శులు కు పదోన్నతి దక్కింది. తాళ్లపూడి సెక్రటరీ ఎస్.వీరన్న, అన్నదేవరపేట సెక్రటరీ డి.ఎస్.సి శ్రీనివాస్, పేద్దేవం కార్యదర్శి శాంభ మూర్తి లకు జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ గా పదోన్నతి రాగా, ప్రక్కిలంక సెక్రెటరీ నందిరాజు గ్రేడ్.3 నుండి గ్రేడ్.2కి, పోచవరం కార్యదర్శి రామలక్ష్మి, మలకపల్లి కార్యదర్శి కామేశ్వరి, టి.మెట్ట కార్యదర్శి సుభద్ర గ్రేడ్2 నుండి గ్రేడ్1 గా పదోన్నతి పొందారు. తాళ్లపూడి పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్న ఎస్.వీరన్న కు జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ (డిప్యూటీ ఎంపీడీఓ) గా పదోన్నతి లభించింది. కాగా ఆయన తిరిగి పదోన్నతి పై తాళ్లపూడి మండలానికె నియమించబడ్డారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

# రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

- సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.
- ఆలమూరు మండలం సంధిపూడిలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, అన్నదాతలు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు విడతల అన్నదాత సుఖీభవ నిధులు పీఎం కిసాన్ నిధులతో కలిపి కర్షకుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. గురువారం ఆలమూరు మండలం సంధిపూడిలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు రైతన్నా మీకోసం పేరుతో ప్రభుత్వం చైతన్యవంతమైన కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి మాట తప్పిందన్నారు. అందరూ వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. మహిళా రైతులకు 35శాతం సబ్సిడీతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కోసం రావులపాలెం లో ఒక ఆఫీసు తెరుస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతులకు అన్నివిధాలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. డ్రోన్లు తదితర ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహనతో ముందుకు వెళ్లాలని సూచించారు. పురుగుమందులు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. క్యాన్సర్, దీర్ఘకాలిక రోగాలు పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగమేనని తెలిపారు. రైతులంతా ప్రకృతి సేద్యంపై దృష్టి పెడితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.

### నేడే ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో

## ఎం.కొత్తూరులో ప్రజా దర్బార్

ప్రజా భూమి ప్రతినిధి-రౌతులపూడి




కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎం కొత్తూరులో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రజాదర్బార్ నిర్వహించి నున్నట్లు రౌతులపూడి మండల టిడిపి తమరాల సత్యనారాయణ,రాజా వత్సవాయ బుచ్చి సీతయ్యమ్మ దేవి రాణి బహద్దర్ (కత్తిపూడి) సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి యువ నాయకుడు లెక్కల రాము మీడియాకు గురువారం తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు వారు వివరించారు .అలాగే ఎం కొత్తూరు నుండి దారపల్లి వరకు కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో 2.5 కిలోమీటర్ల వరకు నిర్మిం చే నూతన రహదారికి ఎమ్మెల్యే సత్యప్రభ,ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఎమ్మెల్యే,ఎంపీలకు సమస్యలు తెలపాలన్నారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు వారుఆ ప్రకటన లో వెల్లడించారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం తాజాగా ఉండి వడ్డించాలి

**డి.ఆర్.ఓ కొత్త మాధవి**



అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ప్రభుత్వమే జోన్ వారీగా నిశ్చయించిన మెనులో గుడ్డు , రాగి జావ, చక్కీ పోషక ఆహారం తాజాగా వండి వడ్డించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి ఆదేశించారు. గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం ఏర్పాట్లలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గుర్తించిన లోపాలపై ఎన్జీవోల ప్రతినిధులు సంబంధిత పథక అమలు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం అమలులో కిచెన్ గార్డెన్స్ 858 పాఠశాలలో మాత్రమే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నీటి వనరులు, నిరంతర పర్యవేక్షణతో తాజా కూర గాయలను పండించి తాజాగా పిల్లలకు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని ఆ దిశగా చర్యలను బలోపేతం చేయాలన్నారు. మిగిలి న చోట్ల పాఠశాలల్లో స్థలాలు అందుబాటులో లేక కిచెన్ గార్డెన్స్ నిర్వహించడం లేదన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి పారిశుధ్య కార్మికులను ని యమించుకోవాలన్నారు. భావితరాల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాలికా సంరక్షణ కార్యక్రమం కింద బాలికలకు న్యాప్కి న్లు కేంద్రం అందిస్తోందని వీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయడం లేదని ఎన్జీవోల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి సరఫరాకు కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశా లలో ఏఎన్ఎం పిల్లల ఆరోగ్య భద్రత పరిర క్షణ చర్యలు చేపట్టి పూర్తిగా అనారోగ్య సమస్యలను చక్కటిద్దాలన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం ఆరోగ్య భద్రత అంశాలలో ఎన్జీవో నుండి వస్తున్న ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి ఆయా వసతులను సమగ్రంగా మెరుగుపరచాలన్నారు, కూరగాయలు ఆకుకూరలు పద్ధతి ప్రకారం సాగును సీజన్‌కి తగ్గట్టుగా నిర్వహిస్తూ పోషక విలువలు కలిగిన విత్తనాలు, ఆర్గానిక్ ఎరువుల వినియోగించి పండించాలని సూచించారు. బియ్యం, పప్పులు, నూనె, గుడ్లు వంటి సరుకుల నిల్వ గదులు గాలి సంచరించే విధంగా ఏర్పాటు చేసి పదార్థాలు చెడిపోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా, ఎలుకలు పురుగులు వ్యాప్తి చెందకుండా భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. వంటగదుల్లో తాగు నీటి, చేతులు కడుక్కోవడానికి వాష్ రూములు ఏర్పాటు చేయాలన్నారు ప్లేట్లు శుభ్రపరిచే విధానం సైంటి ఫిక్‌గా వేడి నీరు, డిటర్జెంట్, వేరుగా ఆరబెట్టడం వంటి విధానాల ఆచరించాలన్నారు పిల్లల్లో అలర్జీలు, ఫుడ్ పోయిజనింగ్ వంటి సంఘ టనలకు వంటి ఘటనలు ఉత్పన్నం కాకుండా జాగ్ర త్తలు పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నిత్యం ఆహార పదార్థాలు అందిం చాలన్నారు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ సూచించిన కేలరీ, ప్రోటీన్ నార్మ్స్‌కి తగ్గపరిమాణాలలో ఆహార పదార్థాలు అరకొర కాకుండా సమృద్ధిగా అందించాలన్నారు. స్థానికంగా లభించే తాజా కూరగా యలు, ఆకుకూరలు వాడాలని మార్గ దర్శకాలు ఉన్నా, కొన్ని చోట్లలోపాలు ఉన్నట్లుగా ఎన్జీవో ప్రతినిధుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిని సరిదిద్దుకోవలసిన అవసరం ఉందన్నారు. వంట పదార్థాల నాణ్యత, బరువు, సరఫరా సరైన సమయానికి వస్తుందా అనే సామాజిక ఆడిట్ పద్ధతులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పాఠశాల ఆడిటు తనిఖీ అంశాలలో మెలకువలు పాటించాలన్నారు. పాఠశాల నిర్వహణ కం పేరెంట్స్ కమిటీలు మధ్యాహ్న భోజనం అంశాన్ని తమ నెలసరి సమావేశాల్లో ప్రాధాన్యంగా చర్చించి తగు పటిష్ట చర్యలు, తీర్మానాలు ద్వారా సమర్థ నిర్వహణకు పూర్తి ఫాలో అప్ ఉండాలన్నారు కుక్స్‌కు ప్రత్యేక హైజీన్ ట్రైనింగ్ తో పాటుగా, ప్రధానోపాధ్యాయులతో ఫుడ్ సేఫ్టీ ఓరియెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ డి ఎం అండ హెచ్ ఓ దుర్గారావు దొర అదనపు డీఎం హెచ్వో సిహెచ్ భరత లక్ష్మి, స్నేహిత ఎన్జీవో ప్రతినిధి కే. స్వర్ణలత ఎంఆర్ ఫౌండర్ ప్రతినిధి పి. రజని తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయపాలెంలో కనుల పండుగగా స్వామివారి కళ్యాణం



ప్రజాభూమి ప్రతినిధి – ముదినేపల్లి

మండలంలోని సింగరాయపాలెం-చేవూరు పాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ స్వామి వారి పుట్టలో పాలు పోసి లాంచనంగా ప్రారంభించారు. భాజాభజంత్రీలు , మంగళ వాయిద్యాలు , హారతులతో స్వామివారి కల్యాణాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో వీక్షించారు. ఈ ఉత్సవాలు డిసెంబర్ 7 వరకు నిర్వహించనున్నారు. 29న స్వామి వారి కళ్యాణ రథోత్సవం , 30న స్వామివారి తెప్పోత్సవానికి కొలను వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఆర్ గంగా శ్రీదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు , పలువురు ప్రముఖులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం

పోలవరం మండలంలో స్థానిక రిపోర్టర్ అయినపర్తి బుజ్జి కి గత కొన్నిరోజులు క్రితం యాక్సిడెంట్‌అయిన కారణంగా హాస్పిటల్‌లో తలకు ఆపరేషన్ చేయించుకున్నారు. అయినపర్తి బుజ్జికి హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి బుధవారం 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. యాక్సిడెంట్కు గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని యోగక్షేమాలను శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందిం చిన కొవ్వా సు జగదీశ్వర్‌కి బుజ్జి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీలో భిక్షాటన నిషేధం.. జీవో జారీ చేసిన ప్రభుత్వం.. హర్షాతిరేఖాలు



ప్రజాభూమి ప్రతి నిధి – పాలకొల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025' అధికారికంగా ప్రచురితమైంది. ఈ చట్టం అమలుతో ఇకపై ఏపీలో ఎక్కడ భిక్షాటన చేసినా.. తీవ్రమైన నేరంగా పరిగణించనున్నారు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా.. 27న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురితమైంది. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి సంతకంతో జీవో ఎంఎస్ నం.58 విడుదల చేశారు. ఈ చట్టాన్ని సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న భిక్షాటన మాఫియా, వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించడం, నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చారు. కాగా ఈ జీవో పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హిజ్రాల బెడదా కూడా లేకుండా చేయాలి అని ప్రజలు కోరుతున్నారు. వీరికి కూడా పింఛన్లు, ఉపాధి కల్పుంచా లని కోరుతున్నారు.

## ఏపీ ఎన్జీవోల సభ్యత్వాల నమోదుకు కార్యక్రమం



ప్రజాభూమిప్రతిని – మండవల్లి

ఏపీఎన్జీవో ఎన్నికల ప్రక్రియకి మండవల్లి యూనిట్ సభ్యత్వాల నమోదుకు శ్రీకారం చుట్టినట్లు యూనిట్ అధ్యక్షుడు ఎంవి సుబ్బారావు ప్రకటనలో తెలిపారు. ముదినేపల్లి పీహెచ్సీ వద్ద సభ్యతాల నమోదు సూపర్వైజర్ శ్రీనివాసరావు సమీక్షించారు. తొలిరోజు వైద్య సిబ్బంది , జడ్పీ ఉన్నత పాఠశాల , సచివాలయ సిబ్బంది సభ్యత్వం తీసుకున్నారు.

## నేడే ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో ఎం. కొత్తూరులో ప్రజా దర్బార్




ప్రజాభూమి ప్రతినిధి – రౌతులపూడి

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎం కొత్తూరులో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రజాదర్బార్ నిర్వహించినున్నట్లు రౌతులపూడి మండల టిడిపి తమరాల సత్యనారాయణ,రాజా వత్సవాయ బుచ్చి సీతయ్యమ్మ దేవి రాణి బహద్దర్ (కత్తిపూడి) సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి యువ నాయకుడు లెక్కల రాము మీడియాకు గురువారం తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు వారు వివరించారు .అలాగే ఎం కొత్తూరు నుండి దారపల్లి వరకు కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో 2.5 కిలోమీటర్ల వరకు నిర్మించే నూతన రహదారికి ఎమ్మెల్యే సత్యప్రభ,ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఎమ్మెల్యే,ఎంపీలకు సమస్యలు తెలపాలన్నారు.ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు వారుఆ ప్రకటన లో వెల్లడించారు.

## తెలుగుదేశం పార్టీ పోలవరం మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణకు సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం

తెలుగుదేశం పార్టీ పోలవరం మండల అధ్యక్షులుగా నియమితులైన మంగిన వెంకటరమణ (కొండ)ను పోలవరం పంచాయతీ సర్పంచ్ పొడుం పుష్ప ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొడుం పుష్ప మాట్లాడుతూ మంగిన కొండ గతంలో పంచాయతీకి ఉప సర్పంచ్ గా ప్రస్తుతం పంచాయతీ పాలకవర్గం సభ్యుడిగా పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని అన్నారు. నూతనంగా టిడిపి మండల అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంగినకొండ మండల ప్రజలకు తమ సేవలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయంగా ఉన్నతమైన పదవి బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరసిక శ్రీనివాస్, సెక్రటరీ వై కొండలరావు, పట్నాల నారాయణరావు, పాలకవర్గం సభ్యులు ఉంగుటూరు మురళి, వెంకట్రావు, అక్క బత్తుల రాజు, నాని , శ్రీలక్ష్మి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని నూతన టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యా బాల మందిర్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట – డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలులో 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ నివాళులర్పించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు.

## డీఎస్సీ కోచింగ్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఫ్రీ మెటీరియల్ ఇచ్చిన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత



ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు ఉద్యోగాలకు నిలయంగా మారింది మా విద్య గ్రంథాలయం అని చెప్పవచ్చు ఇప్పటికీ కూడా ఐ ఈ టి. డీఎస్సీ. రైల్వే. గ్రూప్ వన్. గ్రూప్-2 .కి పరీక్షలకు అవసరమైన పుస్తకాలు చదువుకోవాలన్న ఉద్యోగం సంపాదించాల న్న కోచింగ్ కి వెళ్లకుండా గ్రూపుకు సంబంధించి మెటీరియల్ ఉండే నిలయంగా పేరుగాంచిన శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయం అని చెప్పొచ్చు ఎప్పుడునిత్యం ఈ గ్రంథాలయం చుట్టూ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న స్టూడెంట్స్ మాత్రమే కనిపిస్తారు. శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం పోటీ పరీక్షల విభాగంనకు డీఎస్సీ మరియు టి ఈ టి పరీక్షలకు అవసరం అయిన విలువైన పుస్తకాలు కాకినాడ" శ్యామ్ ఇన్స్టిట్యూట్" అధినేత శ్యామ్ అందించారు. గతంలో కూడా శ్యామ్ అందించిన స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకొని డీఎస్సీ మరియు పోలీస్ శాఖ నందు అనేక మంది ఉద్యోగాలు సాధించారు. శ్యామ్ కి గ్రంధాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు, ఉపాధ్యక్షులు పెమ్మరాజు సత్య రామచంద్రరావు, సభ్యులు మరియు పదో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ పోటీ పరీక్షల విభాగం విద్యార్థులు ధన్యవాదములు తెలియశేశారు.

## ప్రక్కిలంక అంజన్న ఆలయంలో హనుమాన్ దీక్షలు

ప్రజాభూమిప్రతినిధి – తాళ్లపూడి



తాళ్ళపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి వారి సన్నిధిలో నేటి నుంచి హనుమాన్ దీక్షలు ప్రారంభమవుతున్నాయని ఆలయ చైర్మన్ సోలస కాశీ విశ్వనాధ్ తెలిపారు. 28.11.2025 నుండి 07 12 2025 వరకు 11 రోజులు పాటు దీక్షలు కొనసాగుతాయని, ఈ దీక్షలో పాల్గొను స్వాములదరికి వడి, భిక్ష దేవాలయం కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి గిరిధర్ గాంధీ పేర్కొన్నారు.

## గల్ఫ్ బాధితురాలుని క్షేమంగా స్వదేశానికి రప్పించిన కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం



మస్కట్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెడ్లపు మల్లమ్మను సురక్షితంగా స్వదేశానికి తెప్పించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల తక్షణ చర్యలు తీసుకుని ఆమెను సురక్షి తంగా ఇండియా చేర్చడం జరిగింది. ముమ్మిడివరంనకు చెందిన మల్లమ్మ భర్త టి. తాతరావు వృత్తిరీత్యా టైలరింగ్ చేస్తూ జీవనం సాగించేవారు. కుటుంబ పరిస్థితులు బాగాలేకపోవడంతో పిల్లల భవిష్యత్తు కోసం తన భార్యను గల్ఫ్ దేశానికి పంపించాలని నిర్ణయించి, ఒక ఏజెంట్ ద్వారా ఫిబ్రవరి 2025లో మస్కట్‌కు పంపించారు. అక్కడ మూడు నెలలు పని చేసిన తర్వాత, ఆమెకు ఆ దేశ ఐడి కార్డు ఇవ్వకపోవడంతో, ఆమె పనిచేసే ఇంటి యజమాని మల్లమ్మను మస్కట్‌లోని హవాలా ఆఫీస్ వద్ద వదిలి వెళ్లిపోయాడు. అక్కడి ఆఫీస్ వారు "?2 లక్షలు చెల్లిస్తే గానీ పంపము " అని స్పష్టం చేయడంతో, కుటుంబం కొంత మొత్తం చెల్లించినప్పటికీ పూర్తి మొత్తం ఇవ్వాలని ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో పరిచయస్తుల సూచన మేరకు తాతరావు, అమలాపురం కలెక్టరేట్‌లో ఇటీవల స్థాపించిన 'కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ (కెసిఎం)' ను ఆశ్రయించారు. విదేశీ సమస్యలపై వెంటనే స్పందించే ప్రత్యేక కేంద్రంగా కలెక్టర్ ఈ కెసిఎం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదు అందుకున్న వెంటనే కెసిఎం బృందం ఈ విషయాన్ని కలెక్టర్‌కి తెలియ జేయగా, డా. మహేష్‌కుమార్ రావిరాల అత్యవసర చర్యలు తీసుకుని, సంబంధిత సంస్థలతో సమన్వయం చేసి, మల్లమ్మను సురక్షితంగా ఇండియాకు చేర్చాలని ఆదేశించారు. కలెక్టర్ మార్గదర్శకత్వంలో, కెసిఎం బృందం మస్కట్‌లో ఇంటి రాజ్య లక్ష్మి మస్కట్ తెలుగు అసోసియేషన్ మెంబెర్, ఏజెంట్‌లతో సంప్రదింపులు జరిపి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసి, మల్లమ్మను విజయవంతంగా స్వదేశానికి తీసుకురావడం. జరిగిందని కేంద్రం నోడల్ అధికారి కె. మాధవి, సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ వెల్లడించారు.

## కల్యాణ మండపానికి భూమి పూజ బండారు శ్రీనివాస్

ప్రజా భూమిప్రతినిధి – కొత్తపేట



ఆలమూరు – ఆలమూరు మండలంలోని సంధిపూడిలో నూతనంగా నిర్మించనున్న కల్యాణ మండపానికి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ గురువారం భూమి పూజ చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆకాక్షించారు. జనసేన మండల అధ్యక్షులు సురపరెడ్డి సత్య, చింతలూరు సొసైటీ అధ్యక్షులు నల్ల వెంకన్న, సర్పంచ్ లు తోట భవానీ వెంకటేశ్వర్లు, సంగిత సుభాష్, ఎంపీటీసీ తోలేటి సంతోషి, నల్లా వెంకన్న, సలాది రామకృష్ణ, తమ్మన భాస్కరరావు, గారపాటి త్రిమూర్తులు, చల్ల బాబి, దాసరి వీర పండు, కట్టా రాజు, మాకినేడి బాబి,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పై శిక్షణ

- ఇంగ్లీష్ చేతిరాతపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నవిశ్రాంత
- ఉపాధ్యాయుడు కె వి ఎస్ ఎస్. ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక ఆంధ్ర కేసరి ప్రకాశం పురపాలక ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి కె వి ఎస్ ఎస్ ప్రసాద్. విద్యను దాచుకోకు పదిమందికి పంచు అన్న గాంధీజీ సూక్తి అనుసరించి పదవి విరమణ పొందిన తర్వాత కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పై శిక్షణకల్పిస్తున్నారు. పిఠాపురం ఏకేపీఎం నందు చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశా లను సందర్శించి వారు ఏ విధంగా అభివృద్ధి చెందారో విద్యార్థులకు తెలియజేస్తూ వారిలో ప్రేరణ కలిగించారు. పోలీస్ డిపార్ట్మెంట్ నందు సర్కిల్ ఇన్స్పెక్టరీగా పనిచేసి రిటైర్ అయిన షేక్ గణేష్ వలీ అసిస్టెంట్ ఇంజనీర్ గా రిటైరైన అల్లిబోయిన సత్యనారాయణ. కాంట్రాక్టర్ మరియు సామాజిక వేత్త సోము సత్యనారాయణ అడ్వకేట్‌గా పనిచేస్తూన్న నోటరీ తట్టువర్తిసురేష్. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పదవి విరమణ పొందిన గుబ్బలరాజు పాల్గొని విద్యార్థులకు వారి స్వఅనుభవాల తో ప్రేరణ కలిగించారు. కృష్ణమూర్తి మెమోరి యల్ ట్రస్ట్ ద్వారా హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ పుస్తకాలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వాకపల్లి రాజు ద్వారా విద్యార్థులకు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు వాక పల్లి రాజు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు ఈ విధంగా సేవ చేయడం అభినందనీయ మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోవ వరాజు. కృష్ణార్జున సునీత తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ కార్యకలాపాలు

# సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాం

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్(ఎస్ఐఆర్ - సర్) ఇతర ఎన్నికల అంశాలపై గురువారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ వెలగపూడి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఎస్ఐఆర్ పై ఏఈఆర్ఓ, బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు, సర్ జాబితా మ్యాపింగ్, బీఎల్వోలకు ఐడీ కార్డు పంపిణీ, ఫారం పెండెన్సీ, ఎపిక్ కార్డులు పంపిణీ, పోలింగ్ కేంద్రాల రాసలైజేషన్ వంటి అంశాలపై చీఫ్ ఎలెక్టోరల్ అధికారి. అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్(ఎస్ఐఆర్ - సర్) కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టమన్నారు. ఇందుకు సంబంధించి ఈఆర్ఓ, బీఎల్వోలకు ఈనెల 25 నాటికి శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా బిఎల్వోలకు 2002, 2025 ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ 37.53 శాతం పూర్తయిందన్నారు.




ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 బూతు లెవల్ అధికారులకు 1624 మందికి బీఎల్వో ఐడీ కార్డులు పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరించారు. ఫారం పెండెన్సీకి సంబంధించి 147 క్లెయిమ్ లను సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1640 పోలింగ్ కేంద్రాలు ఉండగా



పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ లో భాగంగా 185 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఎన్ ఎస్ ఎస్ నాసా కాంటెస్ట్ కిట్స్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - ఆధునిక యుగంలో వైజ్ఞానిక ఆవశ్యకతకు అనుగుణంగా సరికొత్త ఆవిష్కరణలకు అడుగులు వేస్తూ, భవిష్యత్తు తరానికి మార్గ నిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రావులపాలెం మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాస రాజు ఎన్.ఎస్.ఎస్ నాసా కాంటెస్ట్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల్లో వైజ్ఞానిక వైఖరిని ఆసక్తిని పెంపొందించడంలో పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ముందు ఉంటాయని అన్నారు, విద్యార్థులకు చదువుతోపాటు వైజ్ఞానిక ఆవశ్యకతను పెంపొందించడం మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని ఆర్ ఐ నరేష్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆవశ్యకతను అందిపుచ్చుకుని కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాసా ఇంచార్జ్ ఎన్ .హారిక మేడం, అకాడమిక్ డీన్ నాగేంద్ర , సి బ్యాచ్ ఇంచార్జి వై ఎస్ ఎన్ మూర్తి, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన విద్యార్థి కుటుంబానికి చేయూత

### మా విద్యార్థులకు ఎప్పుడూ మేము సపోర్టుగా ఉంటాం అంటూ రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం - ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన ఒక పేద విద్యార్థి రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న ములగలేటి సూర్యచంద్ర శేఖర్ తండ్రి వెంకన్న విద్యార్థి ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో, కాలేజీ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పి.కనికిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.వి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల కమిటీ అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలిసి 17,000 వేలు రూపాయలు ధన రూపంలో. మొలకలేటి సూర్యచంద్ర శేఖర్ కు సహాయము చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మీకెంతో రుణపడి ఉంటామని, మీ సహాయము ఎప్పటికీ మేము మర్చిపోలేనిదని తెలిపారు. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, వారిని ఓదార్చరు. స్థానిక పెద్దలు కాలేజీ సిబ్బంది, తోటి విద్యార్థుల చేయూతను అభినందించారు.

## ముద్రగడ గిరిబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాడు మండల వైసీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడిలో ఆయన నివాసంలో ప్రత్తిపాడు మండల వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు.ముద్రగడ గిరిబాబుని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని,ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,జడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి,వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్,ఎంపీటీసీలు దాడిశెట్టి చక్రధర్,పిల్లా చిన్నా,తట్టవర్తి రామన్నదొర, ఉమ్మిడి తాతీలు,అమరాది కాశీ,మొల్లి వీరబాబు,సీంద్రిపు భాస్కరరావు,పినిశెట్టి ప్రకాష్,మేడసాని సింహాద్రి,జువ్వల సుజాత బాబులు,నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు,గొల్లపల్లి దొరబాబు, దాడిశెట్టి నూకాపతి,రామిశెట్టి దొరబాబు,సారిపల్లి గంగరాజు ఉన్నారు.ఈ సందర్భంగా వారు ముద్రగడ గిరిబాబుతో తాజా రాజకీయ పరిస్థితులపై పలు విషయాలు చర్చించారు.

## గండి బోయిన వారి శ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షనీయం

### అనాధ వ్యక్తికి అంత్యక్రియలు చేసిన తీరు హృదయాన్ని హత్తుకునేలా సాగింది

ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ లోని కండిబోయినవారి శ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సేవా కార్యక్రమం హృదయాన్ని చలించివేసింది . కాకినాడ ప్రతాప్ నగర్ అచ్చుతాపురం రైల్వే గేట్ సమీపంలో బిక్షాటన చేస్తూ జీవిస్తున్న అనాధగా ఉన్నా ఒక వ్యక్తి చంద్రభట్ల లక్ష్మణ్ మూర్తి (వయసు సుమారు 50 సంవత్సరాలు) మృత స్థితిలో ఉన్నాడు . ఈ సమాచారం అందుకున్న వెంటనే సంస్థ నిర్వహిస్తున్న శ్రీ మహాప్రస్థానం సేవా వాహనం అక్కడికి చేరుకుని స్థానిక ప్రజల సహకారంతో మృతదేహాన్ని తన బాధ్యతగా స్వీకరించింది. అనంతరం వాహన సిబ్బంది మృతదేహాన్ని తీసుకెళ్లి డ్రైవర్ కూపర్ భాను



అంబేద్కర్ ద్వారా తగిన విధంగా తలగోరు పెట్టించి అంత్యక్రియలను నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రతాప్ నగర్, అచ్చుతాపురం రైల్వే గేట్ పరిసరాల పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు. నరం మణికంఠ (మున్నా), కోక వెంకటగిరి, కోకా సత్తిబాబు, గాలి శివయ్య, నమ్మ రావు, నిమ్మకాయల శివ, నాగు తదితరులు సేవలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి ఆలీ ప్రత్యేక సహకారం అందించారు. శ్రీ మహాప్రస్థానం వాహనం డ్రైవర్ కేబీ అంబేద్కర్ ఈ సేవలో కీలకంగా వ్యవహరించారు.ఎవరిని అనాధలుగా వదిలేయకండి. మనవసేవే మాధవసేవ అనే మంత్రంతో ముందుకు సాగుతున్న ఈ సంస్థకు, అలాగే ఈ కార్యక్రమానికి తోడ్పడిన 43వ డివిజన్ ప్రజలకు సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## కేటిఆర్‌ను కలిసిన ఉచ్చిల ప్రశాంత్



ప్రజాభూమి ప్రతినిధి - కాత్రేనికోన

వైసీపీ యువనాయకుడు.ఉప్పూడి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు ఉచ్చిల రవి కుమార్ తనయుడు ఉచ్చిల ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కె.టీ.ఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిసారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కు కే టి ఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలుతెలిపారు.

## పంట సాగులో పంచ సూత్రాల అమలు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి

- ప్రధానంగా నీటి భద్రత గిరాకీ ఆధారంగా పంటలు పండించడం సాగులో టెక్నాలజీని అనుసంధానం చేయడం వంటి వాటిని లాభదాయకంగా ఉంటుంది
- రైతులకు సూచించిన వ్యవసాయ శాఖ
- జెడి విజయ్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లాలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ పిఠాపురం మండలం ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలో రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను తెలియజేస్తూ ముఖ్యమంత్రి లేఖను రైతులకు అందజేశారు. సాగులో పంచ సూత్రాలు అమలు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని జేడీ విజయ్ కుమార్ రైతులకు సూచించారు. ప్రధానంగా నీటి భద్రత, గిరాకీ ఆధారంగా పంటలు పండించడం, వ్యవసాయంలో టెక్నాలజీని



అనుసంధానం చేయడం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న మద్దతును రైతులకు విసిదీకరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఫక్రుద్దీన్ పాలెం గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ శేఖర్, వ్యవసాయ శాఖ పిఠాపురం ఏడీ స్వాతి, పిఠాపురం మండలం వ్యవసాయ అధికారి గంగాధర్, గ్రామ వ్యవసాయ సహాయకులు భాగ్యరేఖ రైతులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి - కాత్రేనికోన

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మార్కెట్ యార్డు ఆవరణంలో జరిగిన మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు.స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో నూతన చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఓగూరి భాగ్యశ్రీ గారికి మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి తగ్గట్టుగా నూతన పాలక వర్గం కూడా పని చేయాలని సూచించారు. రైతులకు అండగా ఉండి యార్డు ద్వారా వారికి అవసరమైన సహకారాన్ని అందించాలన్నారు. అలాగే మార్కెట్ యార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

## సఖినేటిపల్లి మండల సర్వసభ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు దేవ వరప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశంలో శాసన సభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ నిధుల ద్వారా గత ఏడాది కాలంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టిన మొత్తాన్ని రంగాల వారిగా అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా డిపార్ట్మెంట్ల వారీగా సంబంధిత అధికారులను చేపట్టిన పనులను అదే విధంగా చేపట్టవలసి ఉన్న పనులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రజా ప్రతినిధులను మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి పెండింగ్ పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా 108 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన: కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓటర్ల నమోదుకు సంబంధించి సమర్పించిన దరఖాస్తులు 6 7, 8 పెండెన్సీ ఏమీ లేదని జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఆదేశాల ప్రకారం 1200 ఓటర్లు దాటిన చోట కొత్తగా 108 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి ఓటర్ల జాబితా మ్యాపింగ్‌పై ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్



అధికారి సహాయ ఎలక్ట్రోల్ రిజిస్ట్రే షన్ అధికారులు బూత్ లెవెల్ అధికారులు సూపర్వైజర్లకు జిల్లాస్థాయిలో శిక్షణ నియోజక వర్గ స్థాయిలో బూత్ లెవెల్ అధికారులకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాలు బూత్ లెవెల్ అధికారులకు రెండు దశలలో గుర్తింపు కార్డుల పంపిణీ, వివిధ కారణాల మూలంగా ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారులు మార్పు అంశాలు సహాయ ఎలక్ట్రోల అధికారుల నియమాకం నూతనంగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ అధికారుల నియమాకం అంశాలపై జిల్లాల వారీగా పురోగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఓటర్ల నమోదుకు సంబంధించిన 6, 7 ,8 దరఖాస్తులు పెండెన్సీ లేదన్నారు. సహాయ ఎలక్ట్రోల్ అధికారులు నియమాకం పూర్తయిందన్నారు. సెక్షన్ సూపరింటెండెంట్ నాగ లక్ష్మమ్మ, ఉప తాసిల్దార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 76 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - గురువారం రావులపాలెం మండలం వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వి మురళీకృష్ణ మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరికీ అన్ని సౌకర్యాలను కల్పించారని, మనం అందరం అంబేద్కర్ ని అనుక్షణం గుర్తు చేసుకోవాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు సర్వా రాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగంలో హక్కులు కల్పించారని



ప్రపంచ మేధావి ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని మనకు ఇవ్వడం జరిగిందని దాని యొక్క విలువలను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉందన్నారు. స్కూల్ చైర్మన్ బడుగు సుబ్బాయమ్మ మాట్లాడుతూ మహిళల విద్యను ప్రోత్సహించి అనేక చట్టాలను తీసుకొచ్చారని ఆర్టికల్ 14 సమానత్వం, ఆర్టికల్ 15 వివక్షత, ఆర్టికల్ 16 అన్ని రంగాల్లోనూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, అంతే కాకుండా ఆర్టికల్ 42 ప్రకారం ప్రసూతి సమయంలో సెలవులు ఇవ్వాలని, ఆర్టికల్ 39 సి ప్రకారం మహిళా ఉద్యోగులు దోపిడీ, సమాన వేతనాల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు హృదయం ఆకారంలో కూర్చోవడం చాలా బాగుందని నేటి బాలికలు రేపటి మహిళలు అవుతారని మనకున్న అవకాశాలని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తదుపరి ఎస్ రాంప్రసాద్ రాజ్యాంగ పీఠిక చదివి విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కె ఈశ్వర్ రెడ్డి, పిఈటి వై ప్రసాద్, విశ్వనాథం, సాయి, సీతామహాలక్ష్మి సుజిత, ప్రసన్న కుమారి, సత్యవతి ,పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ




ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం స్థానిక ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ఐఐఎఫ్ఎల్ పిఠాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలోపిఠాపురం స్థానిక అగ్రహారం నందు గల సిబిఎం మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో గల 40 మంది విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ డిఎం రౌతు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఐఐఎఫ్ఎల్ సంస్థ ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా పిఠాపురం బ్రాంచ్ నుండి స్థానిక అగ్రహారం మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో గల 40 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమ సంస్థ వివిధ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎఫ్ఎల్ సంస్థ బీఎం నక్క నాగభూషణం, ఆశిష్, శంకర్, బాలరాజు, సామాజిక సేవా కార్యకర్త నల్లమిల్లి అర్పణ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పి.దుర్గాదేవి, ఎం. రమణ, సతీష్, అశ్విని దేవి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 17
శుక్రవారం, నవంబరు 28, 2025

# నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవం



**ఆధ్యాత్మికం, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా టీటీడీ**
**శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులకు అవకాశం**
**వైకుంఠ ఏకాదశి దర్శనాలకు పటిష్టంగా ఏర్పాట్లు**
**ప్రధాన దేవాలయాల్లో తిరుమల తరహా విధానాలు**
**బోర్డు సభ్యుల కమిటీల పర్యవేక్షణలో కొత్త దేవాలయాల నిర్మాణం**
**పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు టీటీడీ కార్యాచరణ**
**తిరుమల తిరుపతి దేవస్థానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ప్రపంచం నలుచెరగులా తిరుమల తిరుపతి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీని ఆదేశించారు. ఆధ్యాత్మికం, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా తిరుమల తిరుపతి దేవస్థానం మారాలని సూచించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో అనుసరించే అత్యుత్తమ విధా నాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో అమలు చేసేందుకు ఆలోచన చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రసాదం తయారీ, క్యూ మేనేజ్మెంట్ సిస్టం సహా వివిధ అంశాల్లో ఈ విధానాలను అనుసరించాలని దేవాదాయశాఖకు సూచనలు చేశారు. ప్రసాదాల తయారీ కోసం ఆర్గానిక్ ఉత్పత్తులను ఎంచుకోవాలని సీఎం స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల నిర్వహణకు సంబంధించి సాంకేతికతను వినియోగించాలని పేర్కొన్నారు. భక్తులకు దర్శన సౌలభ్యం కల్పించటమే ప్రధాన లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలని సూచనలు చేశారు. టీటీడీ భక్తుల పోర్టల్ ను ఆర్టీజీఎస్ తో అనుసంధానించాలని ఆదేశించారు. టీటీడీ ఆస్పత్రుల్లో అత్యుత్తమ వైద్య సేవలుతిరుపతిలో ఉన్న ఆస్పత్రులన్నీ ఓ మోడల్ గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానిస్తూ మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలోనే వీటి నిర్వహణ కూడా చేపట్టాలని సీఎం సూచించారు. అత్యుత్తమ వైద్య నిపుణులైన డాక్టర్లను కూడా శ్రీవారి సేవకులుగా ఆహ్వానించి ఈ ఆస్పత్రుల ద్వారా వైద్య సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి టీటీడీని ఆదేశించారు. అలాగే నేరుగా ఉత్పత్తిదారుల నుంచే ఔషధాలు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తిరుమల లో కాలుష్య నివారణకు ఈవీ వాహనాలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారీగా ఎలక్ట్రిక్ వాహనాలను నిర్వహించాలని అన్నారు. అలాగే అన్ని సేవల్నీ వాట్సప్ గవర్నెన్స్ లోకి తీసుకువచ్చి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. వైకుంఠ ఏకాదశికి పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని టీటీడీకి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వైకుంఠ ఏకాదశికి అన్ని భాషల్లోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచనలు చేశారు. వీలైనంత మంది ఎక్కువ భక్తులు దర్శనాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తిరుమల ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. తిరుమలలో దివ్య ఔషధవనం, బయోడైవర్సిటీ కాపాడేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుమల కొండలపై వివిధ రకాల పుష్పజాతుల మొక్కలు నాటాలన్నారు. కొత్తగా నిర్మించే 5 వేల దేవాలయాల రీడిజైన్రాష్ట్రంలో కొత్తగా నిర్మించనున్న 5 వేల దేవాలయాలను రీడిజైన్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఆ దేవాలయాల్లో ఆధ్యాత్మికత, ప్రశాంతత ఉట్టిపడేలా ప్రత్యేకంగా ప్రణాళిక చేయాలని సూచించారు. వీటి నిర్మాణాన్ని పాలకమండలి సభ్యుల కమిటీ పర్యవేక్షించేలా చూడాలన్నారు. కొత్త దేవాలయాల నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ పై కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో 8 దేవాలయాలతో పాటు నవీ ముంబై, తమిళనాడు లోని ఉలందూర్ పేటలో కొత్తగా టీటీడీ దేవాలయాలను నిర్మాణం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కోయంబత్తూర్ లోనూ ఆలయ నిర్మాణానికి ఓ భక్తుడు ముందుకు వచ్చారని తెలిపారు. అస్సాంలోనూ టీటీడీ ఆలయ నిర్మాణానికి 10 ఎకరాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేటాయించారని సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి మరింత స్థలాన్ని కేటాయించాలని కోరనున్నట్టు తెలిపారు. దేశంలోనూ విదేశాల్లోను నిర్మించే ప్రతీ ఆలయం టీటీడీ ప్రధాన ఆలయానికి అనుసంధానం కావాలని సీఎం పేర్కొన్నారు. శ్రీవారి ధనానికి, ఆస్తులకు జవాబుదారీగా ఉండాలని ఎక్కడా దుర్వినియోగానికి చోటు లేకుండా పారదర్శకంగా వాటిని నిర్వహించాలని సీఎం సూచనలు జారీచేశారు. అలాగే ఒంటిమిట్ట రామాలయంలో భక్తుల సంఖ్య పెరిగేలా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని దేవాదాయశాఖను సీఎం ఆదేశించారు. దేవాలయాల పవిత్రతను కాపాడుతూనే ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. వేగంగా భక్తుల దర్శనానికి చర్యలుతిరుమల ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు వేగంగా దర్శనాలు జరిగేలా వినూత్న కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం నిముషానికి 8 మంది భక్తుల చొప్పున దర్శనాలు చేసుకుంటున్నట్టు టీటీడీ అధికారులు వివరించారు. పండుగలు, ప్రత్యేక సమయాల్లో సాధారణ భక్తులకే పెద్దపీట వేస్తున్నట్టు సీఎంకు తెలిపారు. దర్శనంతో పాటు కాటేజీ బుకింగ్ ఒకే మారు జరిగేలా చూస్తున్నామని తద్వారా దుర్వినియోగం అరికట్టామని సీఎంకు తెలియచేశారు. లడ్డూ నాణ్యతను గణనీయంగా పెంచటంతో పాటు అన్న ప్రసాదంలో వడ కూడా అందిస్తున్నామని తెలిపారు. కిచెన్ ను కూడా ఆటోమేషన్ చేసి 2.75 లక్షల మందికి అన్న ప్రసాదం చేసేలా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణను అడ్డా తరహా యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు వివరించారు. తిరుమలలో కాటేజీలు, వీధుల పేర్లను కూడా పురాణాలు, క్షేత్ర పాశస్త్యం వచ్చేలా పెట్టనున్నట్టు అధికారులు వివరించారు. ఈ సమీక్షకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్,జేఈఓ వెంకయ్య చౌదరి, పాలక మండలి సభ్యులు హాజరయ్యారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

-ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం తూముకుంట చెక్ పోస్ట్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు తీవ్రగాయాలైన సంఘటన గురువారం చోటు చేసు కుంది. వివరాల మేరకు హిందూ పురం రూరల్ మండలం పూలకుంట నుండి బెంగళూరు వెళ్లాలని హను మంతు (19) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా. రూరల్ మండలం గోళ్లాపురంకు చెందిన రమేష్ తన భార్యను తీసుకొని ద్విచక్ర వాహనంలో హిందూపురంకు వస్తున్నారు. చెక్ పోస్టు సమీపంలో పొగ మంచు తీవ్రత ఒక్కసారి పెరగడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కున్నాయి. ఈ ప్రమాదంలో హనుమంతు (19) అక్కడిక్కడే మృతి చెందాడు. భార్య భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన భార్యా భర్తలను మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన అసుపత్రికి తరలించారు. మృతి చెందిన హనుమంతు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సంఘటనపై అప్ గ్రేడ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం రాత్రి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మైన్స్ క్వార్టర్ ప్రాంగణంలో కల కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో వేం చేసియున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. విజయవాడ ఆర్టీవో కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న త్రిమూర్తులు, అమలాదేవి దంపతులచే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారి కళ్యాణవాన్ని లకించారు. ఈ సందర్భంగా జేఎల్ఎం ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ పి ఉద్యోగులు, పూర్వ ఉద్యోగులు వి .ఆంజనేయులు, జి మోహన్ రావు, కృష్ణమూర్తి, రామకృష్ణ, వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూల అ లంకారాన్ని నిర్వహించారు.



# వస్తానంటూ... వెళ్లి పరలోకాలకు వెళ్లావా...

-ప్రమాదంలో కుమారుడు మృతి చెందడంతో తల్లి ఆర్తనాదాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన ఉప్పర అంజినేయులు స్థానికంగా ఉపాధి లేక పోవడంతో గత కొన్ని నెలల క్రితం బెంగళూరులోని యలహంకకు వలస వెళ్లాడు. అంజినేయులు సెక్యూరిటీ గార్డుగా, ఇతని భార్య లక్ష్మిదేవి ఇంట్లో పని మనిషిగా పని చేస్తూ జీవనం చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. ఇందులో హనుమంతు బెంగళూరులో ఓ ప్రవేటు కంపెనీలో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు 10వ తరగతి చదువుతున్నాడు. అందరూ కలిసి చిన్న కుమారుడికి మంచి చదువు చెప్పించి గొప్పవాణ్ణి చేయాలని కష్ట పడి పని చేస్తూ జీవనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం హనుమంతు యలహంక నుంచి సొంత గ్రామం పూలకుంటకు పని నిమిత్తం వచ్చాడు.

పని ముగించుకుని తిరిగి వెళ్లేందుకు గురువారం తెల్లవారుజామున బెంగళూరుకు బయలుదేరినాడు. తెల్లవారు జామున కావడంతో పొగ మంచు తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఎదురుగా వస్తున్న మరో ది ద్విచక్ర వాహనం కనబడక పోవడంతో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో హనుమంతు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హిందూపురం ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని చూసి చేసిన ఆర్తనాదాలు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి. తిరిగి వస్తానంటూ సొంత ఊరికి వచ్చి పరలోకాలకు వెళ్లావా అంటూ తల్లి లక్ష్మిదేవి రోదిం చింది. స్థానికంగా ఉపాధి లేకా బిడ్డల కోసం ఊరి వదలి పోయామని... అ బిడ్డే దూరం అయితే తాము ఎందుకు ఉండాలంటూ వారు రోదించారు.

ఇప్పటికైనా ప్రభుత్వాలు భూసేకరణ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి రైతుల నుంచి లాక్కోవడం మానుకొని, రైతులకు, కూలీలకు స్థానికంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరి, జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేటి వరకు 8,22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు




**నేటి వరకు రైతుల ఖాతాల్లో రూ. 1,713 కోట్లు జమ**
**ధాన్యం కొనుగోలు చేసిన 4-6 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ**
**రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

రైతులు దళారులను నమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రైతులు రూపాయి నష్టం పోకుండా ధాన్యం కల్లాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వారి ఖాతాల్లో 4-6 గంటల్లో నగదు జమ వేస్తున్నామన్నారు.. కొద్దిమంది నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని రైతులు అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు... గత ప్రభుత్వం రైతులకు రూ. 1,674 కోట్ల బకాయిలు పెడితే కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం నేడు ఒక రికార్డు అని అన్నారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని, ఫీల్డ్ లో అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని వారి మనోధైర్యం దెబ్బ తీసేలా కొద్దిమంది నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం 2022-23 లో 3,33,155 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 679.79 కోట్లు వారి ఖాతాల్లో వేస్తే కూటమి ప్రభుత్వం నేటి వరకు 8,22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ. 1,713 కోట్లు జమ చేశామన్నారు. గత ప్రభుత్వంలో 2022-2023 లో 394 లారీలను నమోదు చేసుకున్నారన్నారు. 2023-24 లో 455 లారీలు మాత్రమే నమోదు చేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో నేడు 2,715 లారీలను ట్రాన్స్ పోర్టు డిపార్ట్ మెంట్ శాఖ లో నమోదు చేసుకున్నారన్నారు . ఖరీఫ్, రబీ లో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలను నేడు రూ. 9 కోట్లు చెల్లించామన్నారూ. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో వీటికి అదనంగా లక్ష గోనె సంచులను రైతు సేవా కేంద్రాల్లో అదనంగా సిద్దం చేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ వాతవరణంలో వచ్చిన మార్పులతో రైతుల ఆందోళనను గుర్తించి ముందే ధాన్యం సేకరిస్తున్నామన్నారు.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటున్న విషయం రైతులు కూడా అర్దం చేసుకోవాలన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ. 1792 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో 30 వ తేదీ వరకు మనకు వర్షాలు లేవన్నారు.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయి కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, దళారులు చేసే మోసాలు నమ్మవద్దన్నారు.. 24 వేల లారీలు ధాన్యం తరలింపుకు జీపీయస్ తో సిద్దంగా ఉన్నాయన్నారు. వర్షాల నుంచి కౌలు రైతులను ఆదుకునేందుకు టార్పాలిన్ పట్టాలు పూర్తిగా సిద్దంగా ఉంచామన్నారు. దళారీల అబద్దాలు నమ్మి రైతులు తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సివిల్ సప్లయిస్ శాఖ రైతుల కోసం ఎంతో చిత్తశుద్దితో పని చేస్తుందన్నారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మరోసారి పర్యటించి రైతులకు భరోసా కల్పిస్తామన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ క్రాప్ నమోదు అయిన పొలంలో వచ్చే దిగుబడిని పూర్తిగా కొనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఫైన్ క్వాలిటీ రైస్ కు ప్రాధాన్యత ఇచ్చి.. మధ్యాహ్న భోజన పథకానికి వాడుతున్నామని, ఆ పంట ఎక్కడ ఉన్నా.. ప్రతి బస్తా కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే సమాధానం చెప్పాలన్నారు.

# ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సత్యనారాయణపేటకు చెందిన భానుతేజ అనే విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగిస్తూ ఉండడంతో తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురైన భాను తేజ వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భాను తేజ పట్టణంలోని కళాశాలలో డిగ్రీ చదువుతోంది. తల్లి సుబ్బలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాభూమి

జనరల్ 18

శుక్రవారం 28 ,నవంబర్ 2025

## వర్షాలతో ధాన్యం తడిసిందనే ఫిర్యాదులు వస్తే జెసిలు బాధ్యత వహించాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.సిఎస్ విజయానంద్**

**ప్రజాభూమి ప్రతినిది,అమరావతి**

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో దక్షిణ ఆంధ్రప్రదేశ్ జిల్లాలు సహా కోస్తా జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు.రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు,సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు,ఆర్టీజిఎస్,పాజిటివ్ పబ్లిక్ పెరస్పన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్ అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ముందుగా ఈసీజన్లో ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం సేకరణపై సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో దక్షిణ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నెల్లూరు, తిరుపతి,చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి,వైయస్సార్ కడప జిల్లాలు సహా మిగతా కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని కావున కలెక్టర్లు ఎక్కడా ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీనిపై రైతులను అప్రమత్తం చేసి ఎక్కడా ధాన్యం తడవకుండా చూడాలని చెప్పారు.ఆర్టీజిఎస్ ద్వారా నిరంతరం తుఫాను సమచారారాన్ని ఎస్ఎంఎస్ ల ద్వారా తెలియజేయాలని ఆర్టీజిఎస్ అధికారులను ఆదేశించారు.ధాన్యం తడిసి పోయి మాయిశ్చర్ శాతం పెరిగిందనే ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు.ఈకారణంతో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని బయట విక్రయించినట్టు ఫిర్యాదులు వస్తే సంబంధిత జాయింట్ కలెక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎస్ స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.గన్నీ బ్యాగులు,టార్పాలిన్లు కొరత లేకుండా చూసుకోవాలన్నారు.అనంతరం సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్సియల్ పాఠశాలపై సమీక్షిస్తూ తాగునీరు, మరుగుదొడ్లు,పారిశుధ్యం పరిస్థితులు పూర్తిగా మెరుగు పడాలని సంక్షేమ శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద చాలా పనులు మంజూరు అయ్యాయని ఆయా పనులు వేగవంతం చేయాలన్నారు.ఆర్టీజిఎస్ తో వసతి గృహాలను అనుసంధానించి ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని చెప్పారు.సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్సియల్ పాఠశాల నిర్వహణ మెరుగుపర్చేందుకు సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశానికి వర్చువల్ గా పాల్గొన్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ ఈసీజన్లో 17 లక్షల హెక్టార్లలో వరి సాగవగా 113 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా అని చెప్పారు.సియం కార్యదర్శి ఎవి రాజమౌళి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొన్ని అంశాలు ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి వచ్చాయని మిల్లర్లు సిండికేట్ కాకుండా చూడాలని చెప్పారు.వర్షం వస్తే ధాన్యం తడిసి పోతుందని నిర్దేశిత ధరకంటే తక్కువ ధరకు బయట అమ్ముతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని అలా జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు.ధాన్యం రవాణాకు తగిన విధంగా ట్రాన్సు పోర్టు టైఅప్ చేయాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.పౌరసరఫరాల సంస్థ విసి అండ్ ఎండి ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈసీజన్లో ఇప్పటి వరకు లక్షా 16వేల మంది రైతుల నుండి 1877 కోట్ల రూపాయల విలువైన 7లక్షల 92వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 1720 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వివరించారు.గోనె సంచులు,టార్పాలిన్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ఈసమావేశంలో సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖల కార్యదర్శి యం.యం.నాయక్, ఐఅండ్పిఆర్ డైరెక్టర్ కెఎస్ విశ్వనాధన్,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్,సివిల్ సప్లైస్ డైరెక్టర్ గోవింద రావు తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,సియం కార్యదర్శి ఎవి రాజమౌళి,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఢిల్లీ రావు,వివిధ జిల్లాల కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

**... టీటీడీ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అరెస్ట్**

**నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న అధికారులు**

**ప్రజాభూమి ప్రతినిది,అమరావతి**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని తేల్చింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారనే బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

## రాజధానిని గుర్తిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం

**క్యాపిటల్ గెయిన్స్ గడువు పొడిగింపుపై కేంద్రంతో చర్చిస్తాం**

**రాజధాని రైతులకు న్యాయం చేయడం నా బాధ్యత**

**రాజధాని ఫలాలు తొలిగా అమరావతి రైతులకే దక్కాలి**

**అమరావతి రైతులతో సమావేశంలో సీఎం చంద్రబాబు**

**రెండో విడత ల్యాండ్ పూలింగ్ కు అనుకూలమని రైతుల ప్రకటన**

**అమరావతి డెవలప్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు సీఎంకు చెప్పిన అమరావతి రైతులు**

**ప్రజాభూమి ప్రతినిది,అమరావతి**

అమరావతిని రాజధానిగా గుర్తించాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరామని... ఈ అంశంపై కేంద్రంతో మరోసారి చర్చిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ గడువును మరికొంత కాలం పాటు పొడిగించే అంశంపైనా కేంద్రంతో మాట్లాడతామని చెప్పారు. గురువారం రాజధాని రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలోని ఐదో బ్లాకులో సమావేశమయ్యారు. రైతులు తమకున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...“జరీబు, గ్రామ కంఠాలు, లంక భూములు, రిటర్నబుల్ ప్లాట్లల్లో మౌలిక సదుపాయాల కల్పనపై రైతుల అభిప్రాయాలు నా దృష్టికి వచ్చాయి. లంక భూములను పూలింగ్ తీసుకోవడానికి అనుమతి ఇచ్చాం. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ముందుగా త్రిసభ్య కమిటీతో చర్చించండి. అవసరమైతే నేనూ మీతో మాట్లాడతాను. ఇకపై రెగ్యులర్‌గా అమరావతి రైతుల సమస్యలపై సమీక్షిస్తాను” అని ముఖ్యమంత్రి వెల్లడించారు.“రైతులతో మనస్సు విప్పి మాట్లాడాలి... కాబట్టే అన్నీ చెబుతున్నాను. అమరావతే రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఉండాలి. రాజధాని అభివృద్ధి చెందాలి... ఇక్కడ జరిగిన అభివృద్ధి ఫలాలను రాజధాని రైతులే ముందు అందుకోవాలి. అమరావతి ప్రాంతానికి... రాజధాని రైతులకు న్యాయం చేయడం నా బాధ్యత. నా హయాంలో ఎప్పుడూ భూ సేకరణలో ఇబ్బందులు రాలేదు. భూముల ధరలు పెరగబోతున్నాయి..రిటర్నబుల్ ప్లాట్లను రైతులు అమ్ముకోవద్దు. తిరుమల తరహాలో అమరావతి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. బిట్స్ పిలానీ, క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతున్నాయి. అధ్భుతమైన అభివృద్ధి జరగబోతోంది. తిరుపతి సమీపంలో 5 వేల ఎకరాలు ప్రభుత్వానికి లభించింది. అక్కడ ఎరో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలో ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. రెండో విడతలోనూ ల్యాండ్ పూలింగులో భూములు తీసుకుని అభివృద్ధి చేద్దామని చూస్తున్నాం. అభివృద్ధి ఫలాలు ఎలా ఉంటాయో హైదరాబాద్‌ను చూస్తే అర్థమవుతుంది. గతంలో అక్కడ చాలా తక్కువ ధరలో ఉండే భూములు ఇప్పుడు ఎకరం రూ.170 కోట్లకు చేరింది. కొందరు రైతులు ఎఫ్ఎస్ఐ పెంచాలని కోరుతున్నారు...దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటాను. రైతులు చెప్పే ఏ సమస్యనైనా వీలైనంతవరకు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలాగే అందరూ కలిసి కట్టుగా ఉండాలి... ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం” అని సీఎం చెప్పారు.సీఎంతో సమావేశం సందర్భంగా రైతులు మాట్లాడుతూ...‘రాజధాని కోసం జేఏసీలు ఏర్పాటు చేసుకుని ఉద్యమించాం. ఇక అమరావతి డెవలెప్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుంటాం. రెండో విడత భూ సమీకరణకు పూర్తిగా సహకరిస్తాం. సీఎం రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే మాకూ మేలు జరుగుతుంది. ల్యాండ్ పూలింగ్ ఇవ్వని వారిని పిలిపించి మాట్లాడితే సమస్య త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఎఫ్ఎస్ఐ పెంపు వల్ల కలిగే లాభనష్టాలను వివరించే బాధ్యత సీఆర్డీఏ తీసుకోవాలి. రైతులకు కొన్ని అంశాల్లో సరైన అవగాహన లేదు. ఏదైనా ఇబ్బంది అయితే నష్టం రైతులకే కలుగుతుంది” అని రైతులు సీఎంతో చెప్పారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, మున్సిపల్, సీఆర్డీఏ శాఖల ఉన్నతాధికారులు, గుంటూరు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## - ఒకవైపు దోపిడీ, మరోవైపు కక్ష సాధింపు రాజకీయాలు

**అంబటి రాంబాబు**

**ప్రజాభూమి ప్రతినిది,తాడేపల్లి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ లు ఒకవైపు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తూనే మరోవైపు కక్ష సాధింపు రాజకీయాలు పాల్పడుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరికీ పల్లకీ మోస్తూ... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం తన వాటా అందుకుంటున్నారని మండిపడ్డారు. అందులో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిన ప్రతిసారీ.. వైయస్సార్సీపీని విమర్శించడం అలవాటుగా మారిందన్నారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...

మంత్రి నారాలోకేష్ రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించాడన్నారు. సంక్షేమ హాస్టళ్లు అత్యంత అధ్వాన్నంగా తయారైన... లోకేష్ తన శాఖ తప్ప అన్నింటిలోనూ జోక్యం చేసుకుంటూ సకలశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నాడని తేల్చి చెప్పారు. సోషల్ మీడియాలో టీడీపీ వ్యక్తులతోనే వైయస్.జగన్ పై ఏఐ వీడియోలు పోస్ట్ చేయించి పైశాచిక ఆనందం పొందుతూ, బయటకు మాత్రం లోకేష్ తీరిగ్గా ప్రవచనాలు చెబుతున్నాడని మండిపడ్డారు. టీడీపీని వ్యతిరేకించే పార్టీలు, వ్యక్తులే లక్ష్యంగా వ్యక్తిత్వ హననం చేసే పేక్ న్యూస్ ఫ్యాక్టరీలకు లోకేషే ఆద్యుడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కోనసీమలో కొబ్బరిచెట్లపై పవన్ కళ్యాణ్ పచ్చి అబద్దాలు చెబుతున్నాడని... 40 ఏళ్లుగా ఉప్పునీటి సమస్యతో చెట్లు నాశనమవుతుంటే.. ఆ నెపాన్ని వైయస్.జగన్ పై నెట్టే ప్రయత్నం చేయడాన్ని తప్పు పట్టారు. రైతులు వాస్తవాలు వెల్లిడిస్తూ. తనను తిరిగి ప్రశ్నిస్తే తట్టుకోలేని పిరికి వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తేల్చి చెప్పారు. పవన్ డిప్యూటీ సీఎంగానే కాదు.. రాజకీయాలకూ అనర్హుడని స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...తెలుగు సినిమాల్లో హీరో, విలన్ పాత్రలే కాకుండా యాంటీ హీరో పాత్ర కూడా ఉంటుంది. బయట చూడ్డానికి హీరోలా ఉంటాడు. కానీ, పనులన్నీ విలన్ వేషాలే. ఈ మధ్య కాలంలో కూడా మన రాష్ట్రంలో ముగ్గురు యాంటీ హీరోలు తయారయ్యారు. వాళ్లెవరో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వారే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్.. ప్రజావ్యతిరేక పాలనలో ఈ ముగ్గురూ భాగస్వాములే. ప్రతిరోజూ ప్రచవనాలు చెప్తూ, ఇంకోవైపు ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ, మరోవైపు కక్షరాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేష్లు రాష్ట్ర సంపదంతా దోచుకుంటుంటే, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ కూడా తనవంతు వాటా అందుకుంటున్నాడు. అనుక్షణం చంద్రబాబుని మోయడం, వైఫల్యాలను కప్పిపుచ్చడమే ఈ దత్తపుత్రుడి ఉద్యోగం. వైఫల్యాలు బయటపడినప్పుడు వైయస్సార్సీపీని విమర్శిస్తూ ఉంటాడు. చంద్రబాబు తనయుడు నారా లోకేష్ పేరుకే విద్య, ఐటీ శాఖ మంత్రి. కానీ సకల శాఖల మంత్రిలాగా తన శాఖలు తప్ప అన్నింట్లో వేలు పెడతాడు. ఆయన ఏలుబడిలో స్కూళ్లు ఎలా తయారయ్యాయో మనమంతా చూస్తున్నాం. ఇక హాస్టళ్ల సంగతి చెప్పనక్కర్లేదు. పాడైపోయిన ఆహారం, పురుగులన్నం, కామెర్లతో విద్యార్థుల మరణాలు.. ఇవన్నీ నిత్యకృత్యమైపోయాయి. ఇన్ని దారుణాలు జరుగుతుంటే వాటిని వదిలేసి భారీ ఆదాయాలు వచ్చే రెవెన్యూ, హెూంశాఖ, ఆర్థిక, పరిశ్రమల శాఖల్లో పప్పుగుత్తి పెట్టి తిప్పుతున్నాడు. ఆయన వ్యవహారం ట్రైనీ సీఎంలా ఉంది. ఇలాంటి పనులు చేస్తూనే ప్రజల ముందు ప్రవచనకర్తగా మారిపోయి నీతులు చెబుతుంటాడు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ నడిచి వస్తుంటే రోడ్డు పక్కన కూర్చుని మా పార్టీ అధ్యక్షుడు ప్రతిపక్ష హెూదా అడుక్కుంటున్నట్టుగా ఒక ఏఐ వీడియోని తయారు చేయించి టీడీపీ వ్యక్తితో పోస్ట్ చేయించారు. దానికి నారా లోకేష్ ఇంగ్లిష్ రిప్లై ఇస్తూ ఒక ప్రవచనం చెప్పాడు. “నా ప్రియమైన టీడీపీ కుటుంబ సభ్యులారా.. ఇలాంటి కంటెంట్ వెనుక ఉన్న భావోద్వేగాన్ని నేను అర్థం చేసుకుంటాను. అయితే వ్యక్తిగత దాడులు ఎప్పుడూ మంచివి కావు. మనం రాజకీయ ప్రత్యర్థులమై ఉండొచ్చు, కానీ ప్రజా వేదికల్లో గౌరవ, మర్యాదలు పాటించాలి. మన అనుచరులు సహా అందరికీ నేను ఒక స్పష్టమైన విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి కంటెంట్‌ను పంచుకోవడం, పెద్దది చేయడం మానండి. అభిప్రాయ భేదాలున్నా, మన సంభాషణల్లో శాంతి, సంయమనం, నాగరికత ఉండాలి. మన ఆంధ్రప్రదేశ్ బలపడేలా నిర్మాణాత్మక రాజకీయాలు, పాజిటివ్ చర్చలపై దృష్టి పెడదాం” అని రాసుకొచ్చాడు. సమాజంలో తానొక గొప్ప వ్యక్తిగా ప్రమోట్ కావడం కోసం చేసిన ప్రయత్నమే ఇదంతా. ఇది చదివిన వాళ్లంతా లోకేష్ మంచివాడు అనుకోవాలనేదే వారి ప్రయత్నం. కానీ వాస్తవానికి రాష్ట్రంలో టీడీపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీని, సంస్థలను, వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిత్వ హననం చేసే ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలకు ఆద్యుడు నారా లోకేషే. ప్రతిపక్ష పార్టీలనే కాదు.. టీడీపీలో తనను వ్యతిరేకించే వారిని కూడా వదలకుండా పెయిడ్ గ్యాంగ్‌తో టార్గెట్ చేయించడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. ఈ ఏఐ వీడియోను పోస్టు చేసిన వాసిరెడ్డి వెంకట్ మాత్రమే కాదు, సజ్జా అజయ్ చౌదరి, సీమరాజా, స్వాతిరెడ్డి అనే పేరు పెట్టుకున్న స్వాతి చౌదరి, బీవీర్ ఘర్షణ మీడియా, యాష్, పరచూరి రమ్య, కిరాక్ ఆర్పీ, టీవీ5 సాంబ.. వీరంతా లోకేష్ పోషించే పెయిడ్ బ్యాచ్‌లే. వీరందరికీ చంద్రబాబు, లోకేష్ లకు సంబంధాలున్నాయి.ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఆలోచించకుండా, బాధ్యతలను గాలికొదిలేసి వైయస్సార్సీపీ మీద అడుగడుగునా విష ప్రచారం చేయడమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఆఖరుకి మాక్ అసెంబ్లీ పేరుతో వీరి కుట్ర రాజకీయాల్లోకి అభంశుభం తెలియని చిన్నారులను కూడా తీసుకొచ్చి వారి మనసులను కలుషితం చేస్తున్నారు. 45 ఏళ్లకే ముఖ్యమంత్రిని అయ్యాయని పిల్లల ముందు గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు, ఎన్టీఆర్‌కి వెన్నుపోటు పొడిచిన విషయం, అందుకు వారి కుటుంబాన్ని వాడుకున్న విధానం గురించి చెప్పుంటే బాగుండేది. అయితే పిల్లల్ని ఎంత ఏమార్చాలని చూసినా గడిచిన ఐదేళ్లలో వారి భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ పడిన తపనను మాత్రం వారి హృదయాంతరాల నుంచి తొలగించలేకపోయారు. కాబట్టే నీ సూపర్ హీరో ఎవరని మాక్ అసెంబ్లీలో పాల్గొన్న ఒక విద్యార్థిని మీడియా ప్రశ్నించినప్పుడు ఏమాత్రం తడుముకోకుండా వైయస్ జగన్ అని గర్వంగా చెప్పాడు. నాడు నేడు తో స్కూళ్ల రూపురేఖలు మార్చడమే కాకుండా అమ్మ ఒడి అందించి, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం చదువులు చెప్పించిన వైయస్ జగన్ గారు ఎప్పుడో పిల్లల హృదయాలను గెలిచేశారు. వినూత్న ఆలోచనలతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి చెరగని ముద్ర వేశారు. అలాంటి వ్యక్తిని పిల్లల హృదయాలు, ఆలోచనల నుంచి తీసేయాలనుకోవడం అవివేకమే అవుతుందని చంద్రబాబు గుర్తుంచుకుంటే మంచిది. అంతేకాకుండా సోషల్ మీడియాలో వైయస్ జగన్, ఆయన కుటుంబం మీద తప్పుడు ప్రచారం చేసి వ్యక్తిత్వ హననం చేసేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేయడంలో చంద్రబాబుకి లోకేష్ నిజమైన వారసుడయ్యాడు. తండ్రీకొడుకులిద్దరూ మీడియాను నమ్ముకుని బ్రతికే వారే కానీ ప్రజలకు మంచి చేసి చరిత్రలో నిలిచిపోదామన్న ఆరాటం లేదు. ఎంతసేపటికీ డబ్బులు వెదజల్లి మీడియా పొగిడించుకోవడమే పనిగా పెట్టుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ సైతం అనుక్షణం వైయస్సార్సీపీని దూషిస్తూ చంద్రబాబుని పొగుడుతూ దత్తపుత్రుడనే పేరును సార్థకం చేసుకుంటున్నాడు. 40 ఏళ్లుగా ఉప్పు నీటి కారణంగా లక్షల ఎకరాల్లో కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయని రైతులు వాపోతుంటే, వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక 2019 నుంచే నాశనం అవుతున్నాయని మీడియా ముందు చిత్రీకరించబోయి ఖంగుతిన్నాడు. తను చంద్రబాబు దగ్గర గడ్డి కరిచినట్టు రైతులు కూడా ఉంటారనుకుని పొరబడిన పవన్ కళ్యాణ్‌కి రైతులు బాగా గడ్డి పెట్టారు. ప్రశ్నించడానికే పార్టీ పెట్టానని గప్పాలు కొట్టుకునే పవన్, రైతులు ప్రశ్నిస్తుంటే భయపడిపోతున్నాడు. ఆఖరుకి పార్టీ అభిమానులు ప్రశ్నిస్తుంటే మైకులు కట్ చేయించిన పవన్ కళ్యాణ్, సామాన్య ప్రజలు ప్రశ్నించడం మొదలుపెడితే ఇంకేం సమాధానం చెబుతాడో అర్థం చేసుకోవచ్చు. మీరు చెప్పారని టీడీపీకి మద్దతిచ్చాం.. అని చెప్పగానే మైక్ కట్ చేయించాడంటే ప్రజా వ్యతిరేకత ఆయనదాకా వచ్చిందనే అర్థం. 100 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చిన ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత పవన్ కళ్యాణ్ కి లేదా? ఇది పిరికితనం కాదా? అభిమానులు, రైతులు ప్రశ్నలడుగుతుంటే సమాధానం ఇచ్చుకునే సత్తా లేక ఆ ఏడుపు వైయస్సార్సీపీ మీద ప్రదర్శించడం హాస్యాస్పదంగా ఉంది. ఒక్క ప్రశ్నకే ఈయన సత్తా తెలిసిపోతే 2029లో వైయస్సార్సీపీ అధికారంలోకి రాదని చెప్పడానికి ఈయనెవరు? ఇంకో 15 ఏళ్లు మేమే అధికారంలో ఉంటామని చెప్పే పవన్ కళ్యాణ్.. మొదటి ప్రశ్నకే ఎందుకు మైకు కట్ చేయించాడు. కోనసీమ పచ్చగా ఉందని ఈర్ష్యతో తెలంగాణ కోరుకున్నారని చెప్పడం చూస్తుంటే మతి భ్రమించి ఉంటుందేమో అనిపిస్తుంది. వైయస్.జగన్ అధికారంలోకి రాడు అని పదిసార్లు అను.. 2019 కంటే గొప్ప విజయం సాధిస్తాడు. ఏడాదిన్నరలో రైతులకు ఏం చేశారని 15 ఏళ్లు కూటమికి అధికారం ఇవ్వాలి? కూటమి పరిపాలన బ్రహ్మాండంగా ఉంటే, వద్దు అన్నా ఓటేస్తారు. మీ పరిపాలన సక్రమంగా లేకపోతే మీరు కాళ్లు పట్టుకున్నా ఓటేయరు. మీరు 15 ఏళ్లు కలిసి ఉన్నా, లేకున్నా జరిగేది జరుగుతుంది. ప్రజలు వైయస్.జగన్ వైపు మొగ్గుతున్నారు. ఇది వాస్తవం. లేదంటే అంతమంది పోలీసు బందోబస్తు మధ్య నిన్ను ఆ ప్రశ్న అడిగే వాడు కాదు. మీ కూటమి వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారు. ప్రశ్నకు సమాధానం చెప్పలేని నువ్వు ఉప ముఖ్యమంత్రిగా కాదు కదా మంత్రిగా కూడా పనికిరావు పవన్ కళ్యాణ్. ప్రశ్నకు సమాధానం చెప్పలేని... ప్రశ్నించడానికి పుట్టిన నీకు ఏమిటీ ఖర్మ అని ప్రశ్నిస్తున్నాను. వైయస్.జగన్ పై బురద జల్లి ఆయన అధికారంలోకి రాడు అని ప్రజలను నమ్మించడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలు చూస్తే మీపై జాలి కలుగుతుంది. రాబోయేది వైయస్.జగన్ రాజ్యమే. జరగబోయేది వైయస్.జగనే. ప్రజలు అనవసరంగా కూటమి ప్రజలు ఓట్లేశామని అనుకుంటున్నారు. ప్రపంచంలో ఏ నగరంలోనూ నీళ్లు ఎత్తిపారబోసే పరిస్థితి అమరావతిలో తప్ప ఎక్కడా లేదు. ఇప్పటికే అమరావతి పేరుతో రూ.52 వేల కోట్లు అప్పుతెచ్చారు. ఇంకా తెస్తూనే ఉన్నారు. దోచుకుంటూనే ఉన్నారు. అందులో కొంత లోకేష్, పవన్ కళ్యాణ్ దాచుకుంటున్నారు. ఫేక్ అకౌంట్లతో సోషల్ మీడియాలో వైయస్.జగన్ మీద మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మీరు ఎన్ని అవమానాలు చేసినా, ప్రజల పక్షాన నిలబడి పోరాడే వ్యక్తి వైస్.జగన్ మాత్రమేనని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

## కరాటే బహుమతి ప్రధానోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**




ఈనెల 23 నుండి 26 వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె వాసుదేవరావు పర్యవేక్షణలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ తుమ్మలావలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఎపి కరాటే అంతర్ జిల్లాల అండర్ 14,17,19 బాలురు మరియు బాలికల ఛాంపియన్షిప్ 26వ తేదీన ముగిసినది బాలికల పోటీలు 25 నుండి ప్రారంభమై 26/11/ 2025 తేదీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జరుగుతున్న పోటీలు సాయంత్రం ముగిసినవి ఈ పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ చంద్రు గంగాధర చౌదరి మరియు తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మరియు సభ్యులు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎ . వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ విజేతలైన క్రీడాకారులు అండర్17,19 పూణే,అండర్ 14 ఇండోర్ లో జరిగే జాతీయ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు ఏకండేషను ఇచ్చిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు అధికారులు అందరికీ కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శి అడ్మిన్ భువనేశ్వరి వారాధి మాట్లాడుతూ ఈ పోటీలను విజయవంతం చేసినందుకు వ్యాయామ ఉపాధ్యాయులను, టెక్నికల్ అధికారులను ప్రసంసిం చారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ ఎస్ నాగరాజు, కార్యదర్శి వీరబాబు, ట్రెజరర్ జయ కుమార్, ప్రెసిడెంట్ చిక్కాల రాజశేఖర్, అబ్జర్వర్సగా వచ్చిన శ్రీనివాసు, రేణుక, మరియు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బిట్వా” తుఫాను కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**జిల్లా పౌర సరఫరాల అధికారి:**

**అడపా ఉదయభాస్కర్**

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం తుఫాన్ కు మారే అవకాశం ఉందని ఆ తుఫాన్ కి బిట్వా అని నామకరణం చేయటం జరిగిందని ప్రభావం ముఖ్యంగా దక్షిణ కోస్తా జిల్లాల్లోనే ఉంటుందని ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పెద్దగా ప్రభావం ఉండకపోయినప్పటికి, అయినప్పటికీ రైతులు అప్రమత్తంగా ఉండి తమ పంటను జాగ్రత్త చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ కోరారు. జిల్లాలో ఉన్న ధాన్యం సేకరణ కేంద్రాల్లో 90% తెరవడం జరిగిందని 204 కేంద్రాలకు గాను 194 కేంద్రములు తెరవబడ్డాయి. కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల్లో ఉన్నటువంటి దాన్యం సేకరణ కేంద్రాలకు తరలించాలని అభ్యర్థించారు. ధాన్యం సేకరణకు 2060 బిగించిన వాహనాలు నిరంతరం అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు ద్వారా సేకరించిన ధాన్యానికి తక్షణమే డబ్బులు చెల్లించటం జరుగుతుందని వారి అకౌంట్లో నగదు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు కావలసిన టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవలసిందని కోరారు.

## చేనిగుంటలో రైతన్న మీకోసం కార్యక్రమం

**ప్రజాభూమిప్రతినిధి - తడ**



తిరుపతి జిల్లా తడ మండలం, చెనిగుంట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది.

పై కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే విజయశ్రీ నేరుగా గ్రామస్థాయిలోని రైతులతో సమావేశమై, వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, వివిధ వ్యవసాయ సేవలను గురించి సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ, రైతు సంక్షేమం కొరకు రైతుబంధు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారని సాగునీరు, ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎటువంటి కొరత లేకుండా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాం అని తెలిపారు.

## కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయభాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల


**ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



కాకినాడ లో వారి స్వగృహంలో ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ని, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర స్థాయిలో సహకరించాలని ఎంపీ శ్రీనివాస్ ని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా కోరారు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని ఎంపీ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, పర్వత సురేష్, యాళ్ల జగదీష్ తదితరులు వారి వెంట ఉన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, నివాళులు అర్పిస్తున్న బహుజనులు

**ప్రజాభూమి ప్రతినిధి - కోట**



తిరుపతి జిల్లా కోటలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నందు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను బుధవారం బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవ రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభ, సక్సెస్ అయినందుకు బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజురు మాధవ్, బహుజన నాయకుడు, పాల.మల్లికార్జున్ మహర్, బహుజనలందరూ కలిసిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివార్పించారు. ఈ సందర్భంగా..రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశ ఆర్థిక రాజకీయ, స్వేచ్ఛ సమానత్వం, కోసం తమ జీవితాన్ని అంకితం చేసి ఈ దేశ ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కుల్ని కల్పించారు. మన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం మన ఐక్యతను చాటడం కోసం భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు...